ఆంధ్రపత్రిక

సచిత్ర వార పత్రిక

REGD No. M4479

4 అణాలు

19-12-51




ANDHRA PATRIKA ILLUSTRATED WEEKLY

నెహ్రూ ఎలెక్షన్ సంచారం



1 శ్రీ నెహ్రూగారికి భోపాల్ విమానాశ్రయం వద్ద భోపాల్ నగర కాంగ్రెస్ నాయకులు హార్దిక స్వాగతం తెలిపారు



2 ఇండోర్ వద్ద కస్తూరిబా సెంట్రల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్ భవనానికి శంకుస్థాపన చేశారు

రేపు డిశంబరు 20 వ తేదినుండి

వాహినీవారి

మల్లీశ్వరి



ఎప్పటికప్పుడు
క్రొత్త వెలుగులతో
చిత్ర జగతికి శోభనించు
మరొక రత్న సిరాజనం

భానుమతి · రామారావు
కమలాదేవి కుమారి రుష్యేంద్రమణి
వెంకుమాంబ వంగర దొరస్వామి
శ్రీవత్స నాగేశ్వరరావు నటించినది

నిర్మాత - దర్శకుడు
బి. యన్. రెడ్డి
స్టూడియో. వాహిని

రచన: దేవులపల్లి కృష్ణశాస్త్రి • సంగీతం: యస్. రాజేశ్వరరావు
ఫోటోగ్రఫీ: ఆది యం. ఇరానీ • కళ: ఎ.కె. శేఖర్ • నృత్యం: కె.(?) కృష్ణమూర్తి
ఆడియోగ్రఫీ: ఎ. కృష్ణన్......

విషయానుక్రమణిక

1951 డిసెంబరు 19

ఆంధ్రపత్రిక

సంవత్సర చందా రు 12-0-0 విడిపత్రిక 4 అణాలు	ప్రతి బుధవారము ప్రకటింపబడును	సంపుటము 44 సంచిక 16 19.12-51

Founder K NAGESWARA RAO

ఖర సంవత్సర మార్గశీర్ష బహుళ షష్ఠి బుధవారము

రాజకీయాలు

హైదరాబాద్ ఎన్నికలు

డిసెంబరు 21 వ తేదీన ఎన్నికలు ప్రారంభం కావడతో హైదరాబాద్ రాజ్యం చరిత్రలో నూతన శకం ప్రారంభమౌతున్నదని చెప్పవచ్చు. పండిట్ జవహర్లాల్ నెహ్రూ హైదరాబాద్ ప్రజానీకానికి స్వయంగా ప్రజాస్వామ్య సందేశం ఇవ్వడానికి వచ్చారు. అంతవరకూ అంతఃకలహాలతోనూ అనేక పార్టీల పుట్టుకతోనూ ఎన్నికల వాతావరణం ప్రజలకు అయోమయంగా ఉండిపోయింది. ఇప్పుడు పండిట్ నెహ్రూ రెండురోజుల పర్యటనతో హైదరాబాద్‌లో నూతనోత్సాహం నవచైతన్యం వ్యాపించాయి. భారత రిపబ్లిక్ ప్రధాన మంత్రిగా గాక, అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులుగా గాక కేవలం జవహర్లాల్‌గా మాత్రమే ప్రజల వద్దకు వచ్చినట్లు నెహ్రూ చెప్పారు. జవహర్లాల్ పట్ల ప్రజల ప్రేమాదరాలు అపారమని తిరిగి మరొకసారి వెల్లడయింది. కమ్యూనిస్టుల అరాచకచర్యల వల్లనూ దీర్ఘ నిరంకుశపరిపాలన ఫలితంగానూ నిస్పృహ చెంది కష్టాలే ఇంక తమ వంతనుకుని తలొగ్గుతున్న ప్రజలకు పండిట్ నెహ్రూ నూతన సందేశమిచ్చి వారిని మేలుకొలిపారు. ప్రజలకు తమ భవిష్యత్తుపట్ల విశ్వాసం పునరుద్ధరించగలిగారు. భారత సైన్యాలు వచ్చి దేశాన్ని గురత కులబారినుండి విముక్తి పొందించిన నాటి



పండిట్ నెహ్రూ

ఉత్సాహపూరితదృశ్యాలు తిరిగి నేడు హైదరాబాద్‌లో కనపడాయి.

మిగిలిన రాష్ట్రాలలో ఏదో ఒక రకం ఎన్నికలు తరగ ప్రజాప్రాతినిధ్య ఫల శా నిర్మాణకార్య ఉన్నరోజుల్లో కూడా ప్రజాస్వామ్య అంటే ఎటువంటిదో ఎరగక మహమ్మదీయ యుగాన్ని హైదరాబాద్ ప్రజలు దాటలేదు. ఈనాటికి రాజ్యంలో సర్వజనులూ నియోజకులుగా ప్రతినిధుల నెన్నుకోవడం జరుగుతోంది. దౌర్జన్యపరుల పరిపాలననుంచి విముక్తి పొందిన తరువాత ప్రతినిధుల పరిపాలన కోసం తహతహలాడుతున్న హైదరాబాద్ ప్రజలకు నేటికవకాశం లభించింది.

అయితే ఇటి అవకాశం లభించిన వెంటనే రాజకీయ వాతావరణం పూర్తిగా మారిపోయింది. నిన్న మొన్నటివరకు అన్నదమ్ములవలె మెలగి రజాకార్ల దౌర్జన్య పరిపాలనను నిరోధించడానికి ఐక్యమైన రాజకీయపక్షాల వారి మధ్య స్పర్థలు బయలుదేరాయి. కాంగ్రెస్ నాయకులలోనూ వారివల కాంగ్రెస్ వాదులలోనూ కక్షలు బయలుదేరాయి. ఈ కక్షలు ఇప్పటి ఎన్నికల సమయంలో మరింత తీవ్రమైనాయి. ఎన్నికలంటూ రాగానే అనేక క్రొత్త పార్టీలు పుట్టాయి. పదకొండు పార్టీలు ఈ ఎన్నికలలో పోటీ చేస్తున్నాయి.

ఈ ఎన్నికల సందర్భంలో హైదరాబాద్ ప్రజలు ఎన్నికల పార్థకమేదో తెలుసుకోవడం అవసరం. ప్రజల కోసం పరిపాలన సాగడానికి వీలైన పరిపాలనా యంత్రాంగాన్ని ఈ ఎన్నికల ద్వారా స్థాపిస్తున్నారు. ఆ పరిపాలనా యంత్రాంగ నిర్మాణంలో తమకు ప్రతినిధులుగా ఉండాలని ఎవరర్హులో వి

ర్టీకి పరిపాలనాధికారమిస్తే దేశంలో శాంతి సుస్థిరపడుతుందో, ప్రజలకు జీవన సదుపాయాలు సమకూడగలవో ప్రజలు నిర్ణయించుకోవాలి ఇందులో ఎవరి బెదిరింపులకూ భయపడ నవసరం లేదు ఎవరి కుతంత్రాలకూ లోను కాకూడదు

పండిట్ నెహ్రూ పర్యటనతో ప్రజల మనస్సెట్లు మొగ్గుతుందో ఊహించుకోడం కష్టం కాదు హైదరాబాద్ సమస్యల్ని నెహ్రూ సమగ్రంగా అర్థం చేసుకో గలిగినందువల్లనే వారి ఉపన్యాసాలు ఇతర పార్టీల వారికి రుచించక పోయినా ప్రజలను ఆకర్షించ గలుగుతాయి హైదరాబాద్‌లో ముఖ్యంగా తెలంగాణాలో ప్రజలకు తెలిసిన ముఖ్యసమస్య అరాచకం దీనికి కమ్యూనిస్టులు కారకులని వారే ఒప్పుకుంటున్నారు ఎన్నికల పద్ధతిలోనూ, ప్రజా స్వామ్యంలోనూ విశ్వసించక పోయినా, పార్టీపై నిషేధం ఉన్నా, కమ్యూనిస్టులు ఎన్నికలలో పాల్గొంటున్నారు ఎన్నికల నిమిత్తం హైదరాబాద్ ప్రభుత్వం తెలంగాణా కమ్యూనిస్టు నాయకుల్ని (రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మక్దుం మొహియుద్దీన్ గారలు) పెరోల్‌పైన విడుదలచేసింది డెమోక్రటిక్ ఫ్రంట్ అనే పేరుతో కమ్యూనిస్టులు కొన్ని స్థానాలలో పోటీచేస్తున్నారు

అయితే మిగిలిన పార్టీలవారి మాదిరిగానే కమ్యూనిస్టులుకూడా పోటీచేస్తే వారిని నిరోధించేవారెవరూ ఉండరు కాని ఎన్నికల నియమలను పాటించక అక్రమ మార్గాలను అవలంబించినట్లయితే ఏ ప్రభుత్వమూ సహించలేదని పండిట్ నెహ్రూ అన్నారు. అన్ని పార్టీలవారికీ సమానావకాశా లిచ్చినప్పటికీ, అందరినీ స్వేచ్ఛగా ఎన్నికలలో పాల్గొన నిచ్చినప్పటికి ప్రభుత్వాన్ని నిందించడం కమ్యూనిస్టులు మాన లేదు ఇది కేవలం వారి శుష్క నినాదమనే సంగతి అందరికీ తెలుసును కమ్యూనిస్టు రాజ్యాన్ని మొట్టమొదట స్థాపించిన నాయకుడే (లెనిన్) ఇచ్చిన ఉపదేశాలను కూడా కమ్యూనిస్టులు మరిచిపోతున్నారు ప్రజానీకం అనుభవానికీ సత్యానికీ దూరమైనట్టి నినాదాలను ప్రచారాన్ని చెయ్యరాదని లెనిన్ అన్నాడు అది కూడా మరచిపోయి, అందరికీ స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా కనబడుతున్న ఎన్నికల్ని కమ్యూనిస్టులు దుయ్యబట్టుతున్నారు అందువల్లనే, ఎన్నికలు సక్రమంగా జరగడంలేదని ఎవరికైనా ఆక్షేపణ ఉన్నట్లయితే, కమ్యూనిస్టులు మినహా మరెవ్వరికైనాసరే తృప్తిపరిచి, పొరపాటున సంభవించే దోషాలను సరిదిద్దగలరని పండిట్ నెహ్రూ అన్నారు

ప్రజాసామాన్యం అనుభవానికీ సత్యానికీ దూరమైన ప్రచారం ఒక్క విషయంలో స్పష్టంగా కనపడుతోంది భారతదేశానికి నిజంగా స్వాతంత్ర్యం లభించలేదనీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా బ్రిటిష్‌వారు, అమెరికన్ల చెప్పు చేతులలో ఉందనీ కమ్యూనిస్టులు ప్రచారం చేస్తున్నారు వీరి ప్రచారాన్ని ఎవరూ నమ్మడంలేదు సరికదా పరిహసిస్తున్నారు పండిట్ నెహ్రూ కమ్యూనిస్టుల ప్రచారంలోకల ఈ లోపాన్ని ఎత్తిచూపుతూ, "కమ్యూనిస్టులు పరిపాలించే దేశాలుతప్ప మిగతా వేవీ స్వాతంత్ర్యం అనుభవించడం లేదని వారి లెక్క" అన్నారు స్వాతంత్ర్యంఅన్నా, స్వేచ్ఛఅన్నా, సక్రమమైన ఎన్నికలన్నా కమ్యూనిస్టుల దృష్టిలో విపరీత అర్థాలు తెచ్చుకుంటాయి కమ్యూనిస్టుల దౌర్జన్యాలకు తావు లేకపోతే స్వేచ్ఛ లేదని వారి వాదం ఇటువంటి అసత్య ప్రచారంవల్లకాని, శుష్క నినాదాలవల్లకాని దేశాలు బాగుపడవని నెహ్రూ అన్నారు

"కమ్యూనిస్టులు అనుసరిస్తున్న దౌర్జన్య విధానాలకు తలొగ్గినట్లయితే దౌర్జన్యవాదమూ, అరాచకమూ తప్పవు" అన్నారు నెహ్రూ వీనికి తలొగ్గక నిరోధించవలసినది ప్రభుత్వమే కాదు, ప్రజలు కూడా

"కమ్యూనిజంలో కొన్ని ఉత్తమ విషయాలున్నాయని నేనొప్పుకుంటాను కాని హత్యలు, అసత్య ప్రచారమూ, శుష్క నినాదాలూ భరించరానివి సమాజవ్యవస్థను మార్పు చెయ్యాలని వారు కోరడంలో దోషం లేదు కాని హత్యలకు దిగి అట్టి మార్పు సాధించడం గర్హనీయం" అన్నారు నెహ్రూ

ఈ సందర్భంలో కమ్యూనిస్టు నాయకుల ప్రకటనల్ని గమనించడం అవసరం తెలంగాణా ఉద్యమాన్ని నిలుపు చెయ్యాలని కోరుతూ భువనగిరి ప్రాంత నాయకు డొకడు ఆంధ్రరాష్ట్ర కమ్యూనిసు పార్టీ కమిటీకి లేఖ వ్రాశాడు "ప్రజలు మనతో ఎందుకు సహకరించలేదు? కర్షకులు మన ఉద్యమంలో ఎందుకు పాల్గొనలేదు?" అని అతడు ప్రశ్నించాడు దానికి పరిస్థితులు పార్టీకి అనుకూలంగా లేవనీ, కాంగ్రెస్ పట్ల ప్రజల అభిమానం ఇంకా బలంగా ఉన్నదనీ అతని సమాధానం కాని నిజానికి పార్టీ అనుసరించిన హింసా ప్రవృత్తికి ప్రజలు రోత చెంది పార్టీని అణిచి వెయ్యడంలో ప్రభుత్వానికి తోడ్పడ్డారని ఆ నాయకుడు గాని పార్టీగాని గ్రహించలేదు ఈ అనుభవం అనంతరంకూడా "పరిస్థితులు అనుమానించినప్పుడు తిరిగి తెలంగాణా పోరాటాన్ని ప్రారంభించవచ్చును" అని భువనగిరి నాయకు డన్నాడు

ఈ విషయాల్ని గమనించి ప్రజలు జాగ్రత్తగా వోటింగ్ హక్కును సార్థక పరుచుకోవాలి హైదరాబాద్‌లో మొట్ట మొదటి సారిగా శాసన సభ స్థాపించబడుతున్నది సుస్థిరమైన ప్రభుత్వాన్ని స్థాపించి దేశ శాంతిని భద్రపరుచుకోవలసిన బాధ్యత ప్రజలపైన ఉంది ★

కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో

అలెగ్జాండర్ డ్యూమా

85

రుసాడుదయం వాలంటీన్ అంత్యక్రియలకు పెద్దపెట్టున ఏర్పాట్లు జరిగాయి నగరానికి దూరంగా భాగ్యవంతులు ప్రత్యేకం ఏర్పాటుచేసుకున్న శ్మశానానికి శవపేటికను తీసుకువెళ్లడానికి ఏర్పాటయింది సరిగ్గా ఈ ఊరేగింపు బయలుదేరుతున్న సమయంలో మాంట్ క్రిస్టో డాంగ్లర్ ఇంటిలో అడుగుపెట్టాడు డాంగ్లర్ చిరునవ్వుతో అతని నాహ్వానించాడు ఇద్దరూ కూర్చోగానే డాంగ్లర్ ఇలా అన్నాడు. "ఈ సంవత్సరం అదేం చిత్రమో కాని మన ఈడువాళ్లకి శాపం తగిలినట్లుంది చూడండి విల్ ఫర్ట్ కుటుంబాని కెంత ఆపద సంభవించిందో మార్సెర్ఫ్ అవమానంపాలై ఆత్మహత్య చేసుకున్నాడు బెనెడెట్టోవల్ల నేనూ అవమానంపాలైనాను నా కూతురు నన్ను విడిచిపెట్టి వెళ్ళిపోయింది"

"అదేమిటి? నిజంగానా?"

"నిజమే కౌంట్! అవమానం భరించలేక వెళ్ళిపోనిమ్మని నన్ను బ్రతిమాలుకుంది"

"కూతురే సర్వస్వమనుకునేవారికైతే కష్టం కావచ్చుగాని, లక్షలూ కోట్లూ గుణించుకొనే మీబోటివారికి ఇటువంటివి మరిచిపోడం కష్టంకాదు అంతా మరిచిపోవాలి ధనంవల్ల సాధ్యంకానిదేదీ ఉండదంటూరు ఆ మాట మీరు మరిచిపోకండి మీరు యూరప్‌లో వేళ్ళపైన లెక్కపెట్టవలసిన కొద్ది ధనవంతులలో ఒకరు యూరప్ ఆర్థిక బలమంతా మీవంటి వారిపైన ఆధారపడి ఉందన్నమాట మరిచిపోకూడదు"

"మీరలా అంటే జ్ఞాపకం వచ్చింది మీరూ వచ్చారు, నేనూ అయిదు పత్రాలపైన సంతకాలు పెడుతున్నాను మీరెంత భాగ్యవంతులైనా కావచ్చు కాని ఒక్కొక్కటి పదిలక్షల ఫ్రాంకులు విలువచేసే ఈ పత్రాలవంటివి ఎన్నడైనా చూశారా? చూడండి" అంటూ అయిదు పత్రాలూ మాంట్ క్రిస్టో చేతికిచ్చాడు మాంట్ క్రిస్టో ఒక పత్రం తీసి చదివాడు అది బాంక్ ఆఫ్ ఫ్రాన్స్ గవర్నర్‌కి వ్రాసినది ప్రభుత్వ ఖజానాలో తన మూలధనంగా ఉంచిన ద్రవ్యనిధిలోనుంచి పది లక్షలు చెల్లించాలని కోరుతూ డాంగ్లర్ సంతకం చేశాడు అయిదు పత్రాల విలువ మొత్తం ఏభై లక్షలు

"అబ్బా!" అన్నాడు మాంట్ క్రిస్టో "డబ్బు కళ్ళతో చూసేవరకూ ఇటువంటి చిన్న కాగితాల్ని నమ్మడం కష్టం"

"అంటే మీరు నమ్మడం లేదన్నమాట బాంక్‌కి ఈ పత్రాల్ని పంపి చూడండి మీకే తెలుస్తుంది"

"అదేదో నేనే చూస్తానుండండి" అంటూ మాంట్ క్రిస్టో అయిదు పత్రాలూ మడిచి జేబులో పెట్టుకున్నాడు "నేను మీవద్ద అరవై లక్షలవరకూ తీసుకోడానికి హుండీ ఉంది ఇంతవరకూ తొమ్మిదిలక్షలు మీవద్ద తీసుకున్నాను ఈ అయిదు పత్రాలూ తీసుకుంటాను తీసుకుని అరవై లక్షలూ బాకు ముట్టినట్లు మీకు రసీదిస్తాను ఇంతటితో మనిద్దరి మధ్యా వ్యాపారం ముగిసిపోయినట్లు ఎంచుకుందాం అంటే మీకు లక్ష లాభమన్నమాట ఇదిగో నా రసీదు నా కివాళ ఈ ధనం అత్యవసరం"

డాంగ్లర్‌కి తలపైన పిడుగు పడినట్లయింది

"ఏమిటి? నిజంగా మీ రవి తీసుకోదల్చుకున్నారా? నేనిప్పుడవి ఒక ఆస్పత్రి కివ్వాలని సిద్ధంచేశాను ఇప్పుడిస్తానని మాటఇచ్చాను"

"ఓ! అల్లాగా పోనీలెండి ఈ పత్రాలే తీసుకోవాలని లేదు ఇవిగో మీ పత్రాలు కాని ఇంకో రూపంలో ఇవ్వండి ఏభై లక్షలు" అంటూ మాంట్ క్రిస్టో పత్రాలు తీసి అందిస్తున్నట్లు చూపాడు డాంగ్లర్ ఒక్క ఉదుటున వాటి నందుకున్నాడు అందుకుని వానివంక చూస్తూ క్షణంసేపు ఆలోచించాడు కొత్త ఆలోచన తట్టినట్లు చిరునవ్వుతో ఇలా అన్నాడు "ఫరవాలేదు లెండి మీ రసీదే ధనంతో సమానం"

"అయితే ఈ పత్రాలు నేను తీసుకోవచ్చునా?" అన్నాడు మాంట్ క్రిస్టో

"తీసుకోవచ్చు—మీరే ఉంచుకోండి" అన్నాడు డాంగ్లర్ అతని ముఖమంతటా చెమటబిందువులు జారుతున్నాయి "మరి మిగతా లక్షా?"

"అదేముంది లెండి తురపులేని పాడి మీరే ఉంచుకోండి"

"హాస్య మాడుతున్నారా?"

"బాంకర్లతో ఎప్పుడూ హాస్యమాడను" అంటూ మాంట్ క్రిస్టో పత్రాలయిందిటినీ జేబులో పెట్టుకుని లేచి వెళ్లిపోయాడు గుమ్మందగ్గరే అతని కొక వ్యక్తి ఎదురైనాడు ఆ వ్యక్తిని చూసేసరికి డాంగ్లర్ ముఖం పాలిపోయింది ఆస్పత్రి తరఫు మేనేజరతను "అనాథులకోసం నిర్మించబడుతున్న మా ఆస్పత్రి తరఫున మీ ఏభై లక్షల విరాళం తీసుకోడానికి వచ్చారు" అన్నాడు

డాంగ్లర్ రానినవ్వు తెచ్చుకున్నాడు "ఇప్పుడే మాంట్ క్రిస్టో ఏభైలక్షలు తీసుకువెళ్లారు మళ్లీ ఇప్పుడే ప్రభుత్వ ఖజానానించి ఇంకో ఏభైలక్షలు తీసుకుంటే దేశాని కేదో మూడిందని ఎవరైనా అనుమానించవచ్చు మీకు రెండురోజుల్లో ఇస్తాను"

"రేపు రెండుగంటల్లోగా మా ఆస్పత్రి లెక్కలతనిఖీ జరుగుతుంది"

"అల్లాగా! అయితే రేపు పన్నెండుగంటలకు రండి లేదా, ఇదిగో మాంట్ క్రిస్టో ఇచ్చిన రసీదుంది తీసుకోండి లాఫిట్స్ బాంకుకి తీసుకెళ్లారంటే అయిదువేలో ఆరువేలో కమిషన్ మాత్రం తీసుకుని మిగతాది మీ కిచ్చేస్తారు"

"అదెందుకు లెండి రేపు వస్తాను కాని మాంట్ క్రిస్టో ఏభై లక్షలకి రసీదిచ్చేటంతటి భాగ్యవంతుడా?"

"భాగ్యవంతుడా! నెలకి అర్ధలక్షదానాలే చేస్తాడాయన!"

"అబ్బా! అయితే మా ఆస్పత్రి కేదైనా ఇవ్వమని ఆయన్ని అడగాలి మార్సెర్ఫ్ భార్య తన సర్వస్వం ఆస్పత్రి కిచ్చేసింది"

"నిజం? మరింక ఆమెకి భృతి?"

"ఆమె ఎక్కడో పల్లెటూర్లో నివసిస్తుందిట కొడుకు సైన్యంలో చేరతాడట"

"పాపం సరే రేపు రండి"

వచ్చిన వ్యక్తి వెళ్ళిపోయాడు. వెళ్లిపోవడం చూసి డాంగ్లర్ కలం పంటితో కొరికి "మూర్ఖుడా! రా పన్నెండు గంటలకి రా అప్పటికి నేను పారిస్‌కి చాలదూరంలో ఉంటాను" అని గొణిగాడు మాంట్‌క్రిస్టో రసీదు మడిచి భద్రంగా దాచి, డ్రాయర్లన్నీ వెతికాడు దాదాపు ఏభైవేల ఫ్రాంకులు రొక్కం దొరికింది అది తీసుకున్నాడు తరవాత ఒక లేఖ వ్రాసి మడిచి కవరులో పెట్టి పైన తన భార్య పేరు వ్రాశాడు "ఇది నేనే రాత్రి మేజాపైన ఆమెకి కనపడేలా పెడతాను" అనుకున్నాడు

86

మాంట్‌క్రిస్టో డాంగ్లర్ ఇంటినుంచి తన బగ్గీలో తిన్నగా ఊరేగింపుకి బయలుదేరాడు అతను అందుకునేసరికి ఊరేగింపు నగరందాటి పోయింది అందుకోగానే బగ్గీ ఆపి దిగి కాలినడకను వెడుతున్న యువకులను కలుసుకున్నాడు "మారెల్ ఎక్కడ?" అని ఒకరి నడిగాడు

"ఎవ్వరికీ కనపడలేదే అతను?" అన్నాడు చాతోరీనా మాంట్‌క్రిస్టో చుట్టూచూడ నారంభించాడు దూరాన చెట్లచాటు నుంచి ఎవరికీ కనపడకుండా నడిచి వెడుతున్న మారెల్ అతనికి కనపడ్డాడు మారెల్ అందరికంటె ముందే శ్మశానంచేరి ఒకచోట దాగాడు అంత్యక్రియలు పూర్తయేవరకూ మారెల్ అక్కడే ఉన్నాడు తరవాత అందరూ వెళ్లిపోగా చూసి ఒంటరిగా బయలుదేరాడు మాంట్‌క్రిస్టో అతని కంట పడకుండా వెనుక కొంత దూరంలో అనుసరించాడు

మారెల్ తన ఇంటికి వెళ్లి తన గదిలో తలుపులు వేసుకున్నాడు మాంట్‌క్రిస్టో జూలీని పిలిచాడు "మాక్సిమిలియన్ ఎక్కడ?" అన్నాడు

"అతని గదిలోనే ఉన్నాడనుకుంటాను"

"అతనితో వెంటనే మాట్లాడాలి"

"రండి"

మాంట్‌క్రిస్టో చకచక మెట్లెక్కాడు తలుపు కొంటాడు లోపల గడియ వేసి ఉంది పైనున్న గాజుతలుపు చేతితో బద్దలుకొట్టి చెయ్యి లోనికి దూనిపి గడియతీశాడు తలుపుతోసి లోనికి చూశాడు మారెల్ మేజావద్దకూర్చుని ఏదో వ్రాస్తున్నాడు మేలుపైన రెండు పిస్తోళ్లున్నాయి మారెల్ వెనక్కు తిరిగి చూశాడు.

"ఏం చేస్తున్నావు మారెల్?" అన్నాడు మాంట్‌క్రిస్టో

"వ్రాస్తున్నాన"

మాంట్‌క్రిస్టో గది ప్రవేశించాడు మేజాపక్కనుంచి కిటికీ వద్దకు వెళ్లాడు మారెల్ చూస్తూ ఊరుకున్నాడు

"మేజామీద పిస్తోళ్లున్నాయి" అన్నాడు మాంట్‌క్రిస్టో

"దేశాంతరం బయలుదేరుతున్నాను" అన్నాడు మారెల్.

"తొందరపడకు మారెల్! నామాట విను"

"తొందరపడుతున్నానా?" అన్నాడు మారెల్ వ్యంగ్య భావం అతని మాటల్లో వ్యక్తమౌతోంది

"మాక్సిమిలియన్! ఇంక ఈ నటన చాలిద్దాం విచారం లేనట్టు నువ్వెంత నటించినా నన్ను మోసగించలేవు నే చెప్తున్న దానికి నిదర్శనం ఇదిగో" అంటూ మాంట్‌క్రిస్టో తటాలున మేజా సమీపించి వ్రాసిన కాగితం అందుకున్నాడు మారెల్ అది లాక్కోడానికి ప్రయత్నించాడు కాని మాంట్‌క్రిస్టో బలిష్ఠమైన తన గుప్పిటతో మారెల్ చెయ్యిపట్టుకుని ఆపివేశాడు

"ఆత్మహత్య చేసుకోవా లనుకుంటున్నావు అలాగని ఇక్కడ వ్రాశావు కూడా" అన్నాడు మాంట్‌క్రిస్టో

"కావచ్చు ఆత్మహత్య చేసుకోవాలనుకుంటే ఎవ రాపగలరు? నా ఆశలన్నీ భగ్నమై హృదయం పగిలిపోయింది జీవితం భారమయింది ఇంక ఆత్మహత్య చేసుకోడంలో దోషముందని మీరనగలరా?"

"అంటాను మారెల్ నే ననగలను"

"మీ రనగలరు" అన్నాడు మారెల్ కోపంతో "లేని ఆశలు చూపిన మీ రన కేం చేస్తారు? నటన మానెయ్యమన్నారు మానేస్తాను మిమ్మల్ని చూస్తే నాకు రోతకలుగుతోంది నన్ను దేవతవలె కాపాడుతున్నట్లు నటించి హింసిస్తున్నారు హింసలో ఏం పని? నేను చనిపోతుంటే చూడవచ్చును చూడండి" అంటూ మారెల్ పిస్తోలు అందుకోబోయాడు

మాంటీ క్రిస్టో కఠినంగా శాసించే సర్వంతో "నువ్వు ఆత్మహత్య చేసుకోడానికి వీలేదు" అన్నాడు

"వీల్లేదని చెప్పడానికి మీ రెవరు? నా స్వేచ్ఛను అరికట్టే అధికారం మీ కెవ రిచ్చారు?"

"నే నెవరినా?" అన్నాడు మాంటీ క్రిస్టో దృఢస్వరంతో "విను మాక్సిమిలియన్! మారెల్ కొడుకువైన నిన్ను శాసించే అధికారం నాకుంది"

మాక్సిమిలియన్ ఉలిక్కిపడ్డాడు "నా తండ్రిగారి ప్రసక్తి ఇప్పు డెందు కవసరం?"

"ఎందుకా? ఎందుకంటే నీ తండ్రి ఆత్మహత్య చేసుకోడానికి ప్రయత్నించినప్పుడు ఆయన్ని నేనే కాపాడాను నీ చెల్లెలికి ధనమూ కట్నమూ నేనే పంపాను, నీ తండ్రికి ఫరావో నౌకను కాపాడి పంపినది నేనే నిన్ను చిన్నతనంలో ఎత్తుకుని ఆడించిన ఎడ్మండ్ డాంటీని నేనే అందువల్ల"

మారెల్ దిగ్భ్రాంతి చెంది వెనక్కి ఒక్క డుగు వేశాడు తరవాత అతనికి ఒక్కసారిగా సత్తువ ఉడిగిపోయిన ట్లయింది మాంటీ క్రిస్టో పాదాలముందు గుప్పున కూలబడ్డాడు సాష్టాంగ దండప్రణామం చేశాడు తరవాత ఒక్క ఉదుటున లేచి గది గుమ్మం దాటాడు "జూలీ, జూలీ ఇమాన్యూల్, ఇమాన్యూల్" అని బిగ్గరగా పిలిచాడు

జూలీ, ఇమాన్యూల్, పరిచారకులూ గబగబ పరుగెత్తి వచ్చారు మారెల్ చెల్లెలి రెండు చేతులూ పుచ్చుకుని తడబడుతున్న మాటలతో "మోకరించండి ఈయనకి ప్రణామం చెయ్యండి ఈయనే మనల్ని కాపాడిన పుణ్యపురుషుడు తండ్రిని కాపాడిన దాత ఈయనే"

ఎడ్మండ్ డాంటీ అని కూడా మాక్సిమిలియన్ చెప్పేవాడే కాని మాంటీ క్రిస్టో అతన్ని వారించాడు జూలీ మాంటీ క్రిస్టో చేతుల్లో వాలిపోయింది ఇమాన్యూల్ అతనిముందు మోకరించాడు మారెల్ తిరిగి మోకరిల్లాడు కొంతసేపు నిట్టూర్పులు తప్ప ఆ గదిలో మరోశ సవ్వడి వినరాలేదు తరవాత జూలీ పరిష్వంగం విడిపించుకుని సావడిలోకి పరుగెత్తి ఎర్రపూలుతో అల్లిన, పర్సు తీసుకువచ్చింది

ఇమాన్యూల్ కంపిత కంఠంతో ఇలా అన్నాడు "కౌంట్! ఇంతకాలం మా దగ్గిరీ విషయాన్ని దాచడం మీకు ధర్మమేనా?"

మాంటీ క్రిస్టో చలించిపోయాడు కన్నులలో నీరు తిరిగింది

"ఇటు వినండి" అన్నాడు గద్గదకంఠంతో "నే నీ విషయాన్ని ఎన్నడూ తెలియనివ్వకూడ దనుకున్నాను కాని మాక్సిమిలియన్ మొండిపట్టువల్ల ఇప్పుడు చెప్పవలసి వచ్చింది ఇందుకతను పశ్చాత్తాపం చెందుతున్నా డనుకుంటాను ఒకటిమాత్రం మీకు చెప్తున్నాను మాక్సిమిలియన్ని జాగ్రత్తగ కనిపెట్టండి ఎందుకో నేను చెప్పలేను కాని అతన్ని ఒక కంట కనిపెట్టండి"

ఇమాన్యూల్ గదిఅంత కలయచూశాడు పిస్తోళ్లు కనబడ్డాయి "అక్కడే ఉండనీ వాటిని" అన్నాడు మాంటీ క్రిస్టో తరవాత మారెల్ని సమీపించి అతన్ని లేవదీశాడు తెలిసిన ఉదంతంలో విచారం మరిచిపోయిన మారెల్ నిశ్చేష్టుడై చూస్తున్నాడు తరవాత జూలీవంక చూశాడు ఆమె చేతిలో పర్సు చూసి "జూలీ! అది నా కిస్తావా? మీ ప్రేమకు చిహ్నంగా దాన్ని భద్రపరుచుకుంటాను"

"కాదు కౌంట్!" అంది జూలీ "మీ రెప్పుడో మమ్మల్ని విడిచిపెట్టి వెళ్లిపోతారు మిమ్మల్ని జ్ఞప్తిలో ఉంచుకోడానికి మాకిది అవసరం"

"నేను వెళ్లిపోవడం నిజమే జూలీ వారం రోజుల్లో నే నీ దేశం విడిచి వెళ్లిపోతున్నాను"

ఈ మాట చెప్పి మారెల్ ముఖంలో ఎటువంటి మార్పు వస్తుందో నని మాంటీ క్రిస్టో గమనించాడు కాని అతని నిస్తబ్ధత సడలలేదు మరొక ప్రయత్నం చెయ్యాలనుకున్నాడు మాంటీ క్రిస్టో జూలీవంక తిరిగి "నేను మారెల్‌తో మాట్లాడాలి మీ రందరూ కొంతసేపు వెళ్లిపొండి" అన్నాడు

జూలీ పర్సు దాచుకుని వెళ్లిపోయింది అందరూ వెళ్లిపోయిన తరవాత మాంటీ క్రిస్టో ఇలా అన్నాడు "మాక్సిమిలియన్! ఇటు చూడు నువ్వింకా మేలుకోలేదా?"

"మేలుకున్నాను అందుకే మళ్లీ బాధ మరింత అధికమయింది"

"మాక్సిమిలియన్! నువ్వు సిపాయివి నీకీ దీనస్థితి తగదు"

"ఫరవాలేదు కౌంట్! నే నింక ఆత్మహత్య చేసుకోను నా దుఃఖమే నన్ను చంపుతుంది"

"మారెల్! ఇటు విను నీ మాదిరిగానే నేనూ ఒకనాడు నిస్పృహతో ఆత్మహత్యకి ఉద్యమించాను నీ తండ్రికూడా అదే విధంగా ఆత్మహత్యకు ప్రయత్నించాడు మా యిద్దరినీ ఎవరైనా వారించిఉంటే, 'ఆశ విడువవద్దనీ, సుఖపడే రోజు తప్పకుండా రాగలదనీ' బోధించిఉంటే, అప్పుడు ఆ మాటలు నమ్మలేకపోయే వాళ్ళమే కాని చూడు ఆత్మహత్యాయత్నం విరమించుకున్నాం తరవాత మే మెన్నిసార్లు "

"నాకూ మీకూ చాలా వ్యత్యాసం ఉంది" అన్నాడు మారెల్ "మీకు స్వేచ్ఛమాత్రమే అప్పుడు పోయింది నా తండ్రికి ధనం నష్టమయింది కాని నేను ప్రియురాలిని పోగొట్టుకున్నాను"

"నావంక చూడు మాక్సిమిలియన్ నా కుమారునివంటి నువ్వు ఇంత బాధపడుతోంటే నాకు కంట నీరైనా రావడంలేదు దుఃఖంలో వలెనే జీవితంలో కూడా ఏదో ఆశతో గడపదగినదుందని తెలియడంలేదా?"

"ఏమిటది మీరు చెప్తున్నది? బహుశా ప్రేమ అంటే మీకు తెలియదు కాబోలు వాలంటయిన్ నా ప్రాణమనుకున్నాను ఆమె లేని నా జీవితం ఎడారి"

"ఆశ విడవవద్దని చెప్తున్నాను మారెల్"

"మీరు నా వ్యథిత హృదయంతో చెలగాటలాడుతున్నారు నేనూ ఆత్మహత్య చేసుకోనని మీకు మాటిస్తున్నాను ఇంక నేను మీవద్ద సెలవుతీసుకుంటాను"

"అలాకాదు వారంరోజుల్లో నేను ఫ్రాన్సువిడిచి వెళ్లిపోతున్నాను నువ్వు నా వెంట రావాలి"

"అదేముంది? వస్తాను కాని దానివల్ల నాకు ప్రయోజనం మాత్రం ఉండదు"

"కాదు నా మాటలు శ్రద్ధగా విను నేను సాధించలేనిది లేదు సుమా! సరిగ్గా ఈ రోజుకి, నెల్లాళ్లలో, సరిగ్గా ఈ వేళలోగా నీ హృదయబాధను నేను నివారించలేకపోతే, నేనే నీ చేతికి పిస్తోలిస్తాను విషం ఇస్తాను అప్పుడు నీ ఆత్మహత్యాప్రయత్నానికి నే నడ్డురాను నా మాట నమ్ముతావా?"

"నమ్ముతాను"

"ఈలోగా ఏమీ చెయ్యబోననీ, నాతో వచ్చి నే చెప్పినట్లు నడుచుకుంటాననీ నాకు మాటియ్యి"

"మాట ఇవ్వడమే కాదు ప్రమాణం చేస్తున్నాను"

"ఇవాళ తేదీ నీకు జ్ఞాపకంలేదా మారెల్?"

ఈమారు మారెల్ ఉలిక్కిపడ్డాడు ఆ రోజు సెప్టెంబరు

(35-వ పేజీ చూడండి)

ఒకనాటి నేస్తం

"నేనూ వస్తాను నాన్నా! అక్కయ్యగారి వూరూ—"

అప్పటికి అలా ఎన్నిసార్లు ఏడ్చానో! కాని, నాన్న ఓమారూ తీసుకు వెళ్లాడు కాదు అలాంటి నాన్న - ఆసారి ఎందుకో—?

అమ్మ "వాడు ఒకేతీరున ఏడుస్తున్నాడు అక్కయ్యగారి యింటికని—తీసుకుపో గూడదూ?—" అనడంతోటే

"రేపువెళ్తానుగా ప్రయాణంకట్టి ఏడువకునూ!" అన్నాడు

ఇక ఆ రాత్రంతా నాకు నిద్రపట్టనే లేదు 'పోయి రైలెక్కుతాను అక్కడ అక్కాయిగారి శినాయీ, చీమిడిముక్కు సీతి వుంటారు బావయ్యతో సినిమాకి పోతాను డమడమాల బండీ కొంటాను శినాయిలాంటి గుండీలలాగూ కుట్టిస్తుంది అక్కాయి కారులు బుర్రుబుర్రుమని యీ వుళ్ళో కుక్కల్లాగా తిరుగుతుంటాయి' యిలా ఆలోచనల్తో చూడని ప్రపంచాన్ని చూచిన ప్రపంచంలోంచి ఊహించడంతో ఉక్కిరిబిక్కిరౌతోంది బుర్ర మర్నాడు మధ్యాహ్నందాకా సర్దిందే సర్దడంతో సరిపోయింది బులపాటంకొద్దీ, జారిపోయేలాగును పైకి లాక్కుంటూ నాన్నతోపాటు ఆరుమైళ్ళు నడిచి నడవడమేమిటి? ఒరకంగా పరుగెత్తి స్టేషన్‌కు వెళ్ళితే బండి కాస్తా అప్పుడే వెళ్ళిపోయిందట దానికంతా కారణం నేనేనంటూ నాలుగు తిట్టి, నాన్న అక్కడే ఓమూల నడుం వాల్చాడు సంచీ తలక్రింద పెట్టుకుని—

రైలుస్టేషనంటూ చూడ్డం నాకదే తొలిసారి ఆ దుకాణాలు, తిన్నగా రూళ్ళు వేసినట్టుండి ఎండలో తళతళలాడే ఆ రైలుబద్దీలు, అంతా అదో గమ్మత్తుగా వుంది

'వెనవది మావూరు ఏమీలేవు కోమటి సాంబయ్య జంతికలు బుట్టలో పడేసి అమ్ముతాడు ఇక్కడ ఎంచక్కా బీరువాల్లో పెట్టారు సాంబయ్య యిలాంటి బీరునా ఒక్కటి కొనుక్కోకూడదు? వాడేం కొంటాడు! వాళ్లబ్బాయికి యింత బెల్లం పిసరేనా పెట్టడు' యిలా అనుకుంటూ ఒక్కోదానిముందే నిలబడి చూస్తున్నాను

అంతకు ముందున్న జనం కూడా—నెమ్మది నెమ్మదిగా పల్చబడుతున్నారు అప్పటికప్పుడే నాన్న "ఒరేయ్! ఎక్కడున్నావ్? యిలా వచ్చి కూచో" అని రెండుమార్లు కేకలేశాడు నిద్రపోతూనే—

దాహం వేస్తోంది "దాహం వేస్తోంది నాన్నా!" అంటే—"ఊఁ—" అని మూలిగాడే గాని నాన్న ఏమీ చెప్పలేదు ఇంకెవరేనా పెద్దవాళ్ళ నడిగితే—' అడగడానికి భయం అడిగినా వాళ్లు 'వెధవా! పోయి కూచో' అంటారు నాన్నలాగే—పెద్దవాళ్ళంతా అంతే

ఎక్కడో ఆ చివరన చెట్టుకింద కూచుని గుప్పుగుప్పున పొగ వదుల్తున్నాడో గుంటడు వాణ్ణి అడిగితే ! వాడిదగ్గరికి వెళ్లాను ఎదురుగా నిలబడ్డాను ఏమని అడుగుదామా అని

"ఏమిటి" అన్నాడు అతను

"మంచినీళ్లు కావాలి"

"అదేం కొళాయి తాగు"

"నీళ్లు ఎలా వస్తాయి?"

"ఎందుకు రావు?" నవ్వాడు "హాఁ! నేను రప్పిస్తానురా" ముడ్డి క్రింది మురికి పంచ చేత్తో పుచ్చుకుని ముందు నడిచాడు కొళాయి సీల త్రిప్పాడు

"వచ్చాయి చూచావా?" విజయ గర్వంతో "ఊఁ-తాగు!" అన్నాడు ఎలా త్రాగాలో చారబట్టి చూపించాడు మధ్య మధ్య కొళాయి కట్టేస్తూ అందులో తనకున్న ప్రావీణ్యాన్నంతా ప్రదర్శించాడు

నాకదంతా చూస్తుంటే-నేను అతనికన్నా ఎంతో తక్కువ అనిపించింది ఒంటినిండా దుమ్ము ఎన్నాళ్ళనుంచో కత్తిరింపు లేకుండా దుబ్బులా పెరిగిపోయిన రాగి జుత్తూ, చినిగి జీరండలైన పెద్ద చొక్కా, మీద అసహ్యమైన మరకణ్ణోవున్న ఓ గుడ్డముక్క, ఎముకలు పొడుచుకొస్తూ పరమ అసహ్యంగా వున్నాడు కాని వాడికెన్నో విషయాలు తెలుసు వాడి చూపు-యీ ప్రపంచాన్నే లెక్క చెయ్యనంత ధీమాగా వుంది యీ రైలు స్టేషనంతా తనదే అయినట్టుంటాడు చాలా విచిత్ర వ్యక్తి-

"ఏ వూరు మీది?" అడిగాడు

చెప్పాను

"ఎక్కడి కెళ్తావు?" చెప్పాను

"ఐతే మీకు యిప్పుడెక్కడ బండి-ఎప్పుడో రాత్రికి వస్తుంది-"

"మరెలా—?"

"ఎలాగేమిటి? అంతే-"

స్టేషనంతా తిప్పాడు యిక్కడ టిక్కెట్లిస్తారన్నాడు యిది గంటకొట్టేదన్నాడు ఇక్కడ యిది వంచితే అక్కడ చెక్క వంగుతుందన్నాడు ఇది సామాన్లు తూచేదన్నాడు "దీనిమీద కూచుందామా?" అన్నాడు

"నాన్న కోప్పడతాడు నాన్న దగ్గరే కూచుంటాను"

"సరే పద"అంటూ నావెంబడేవచ్చాడు నాన్నకి చాలా ఎడంగా పైగుడ్డ తీసి ముడ్డి క్రింద వేసుకూచున్నాడు ఎవరో

శ్రీ కనకల లక్ష్మీనారాయణరావు

కాల్చి పారేసిన సిగిరెట్టుముక్క తీసుకుని గుప్పు గుప్పున పొగవదల్తూ "రైలు యింజను ఇలాగే పొగ వదుల్తుంది" అన్నాడు

"ఎంగిలి సిగరెట్టు తాగుతావేం?"

"మంచి సిగరెట్టు కొనడానికి డబ్బు లేవీ?" నిజమే సిగరెట్లు కొనడానికి నాన్నలు డబ్బు లియ్యరు పైగా కొడతారు

"ఆ సిగరెట్టు కాలవకపోతే యేం! సిగరెట్లు కాల్చిన వాళ్లని మా మేష్టారు కొడతాడు"

"కొడతాడూ ఆ పిలక పుచ్చురుని ఇలా యీడ్చుకురా నేను వాడి ఎదటే కాలుస్తాను నన్ను కొట్టమను-"

"కొడితే-?"

"పిలక ఎగరగొడ్తాను తాను కాలవదూ యింతింత చుట్టలూ-"

"ఆ-ఆ-కాలుస్తాడు"

"మరింకెందుకూ పిల్లల్ని కొట్టడం"

"మీ నాన్న నిన్ను కొట్టడూ?"

నవ్వాడు "కొడతాడు కొడతాడు"

"మరి మీ నాన్నని తిరిగి కొట్టావా?"

"యిప్పుడా? ఎప్పుడో కొట్టాడు అక్కణ్ణించీ నేను వాడిదగ్గరకే పోలేదు"

"మరి నీ వెక్కడుంటావు"

"యిక్కడే"

"అన్నం?"

"యిక్కడే"

"ఎవరు పెడతారు?"

"ఎవరో-"

నా కిదంతా గమ్మత్తుగా వుంది "అమ్మ లేదూ?"

"అమ్మా? చచ్చిపోయింది"

"ఎందుకు చచ్చిపోయింది?"

అతను మాట్లాడలేదు కోపం వచ్చినట్టుంది అతని ముఖం చూస్తుంటే ఏదో బాధ పడుతున్నట్టుంది

కొంత సేపటికి "మీ నాన్న మంచి వాడేనా?" అడిగాడు నాకేంచెప్పాలో తోచలేదు

"నీకు డబ్బులూ అవీ యిస్తుంటాడా?"

"నాన్న యియ్యడు మారాంచేస్తే అమ్మ యిస్తుంది"

"నాన్నలంతా అంతే దొంగ వెధవలు"

"అమ్మ పావలా యిచ్చింది" అన్నాను జేబు చూపిస్తూ-

"ఐస్ ఫ్రూట్ ఎప్పుడన్నా తిన్నావూ? చాలా బాగుంటుంది కానీ కొకటి కొందామా?" అన్నాడు

నేనేమీ చెప్పకముందే-"ఒకేయ్. ఐస్ ఫ్రూట్!" పిలిచాడు వాడు [illegible]కున్నాడు రెండు తాను తీసుకున్నాడు. ఒకటి నాకిస్తూ "డబ్బులియ్యి" అన్నాడు.

'ఏమిటీ చోరవ?' అని లోపలే అనుకుంటూ యిచ్చేశాను

అతను రెండూ ఒకేసారి చప్పరిం చేస్తున్నాడు నాకు మాత్రం పళ్లన్నీ జివ్వన లాగుతున్నాయి చేతుల వెంట నీరు కారి పోతోంది

"నాకిది బాగాలేదు పారేస్తాను"

"మొదట్లో అంతేలే యిలా తే-" నా చేతిలోది లాక్కున్నాడు


'ఇదేమిటి? ఎంగిలి తింటాడు ఛీ!' అనిపించింది

"చేతులు కడుక్కో-కొత్తచొక్కాలు పాడైపోతాయి" అంటూ కొళ్లాయి దగ్గరికి ప్రయాణం కట్టాడు

అతడు నీళ్లు వదుల్తుంటే-కాళ్లూ చేతులూ కడిగాను ఆ ఆటలో చొక్కా సగం తడిసిపోయింది పోయి బెంచీ మీద కూర్చున్నాం

నాన్న "ఒరేయ్! ఎక్కడా?" అని కేక పెట్టాడు

"మీ నాన్న నిద్రపోతూనైనా-నిన్ను ఎక్కడా? అని కేక పెడ్తాడు. మా నాన్న!



అసలు నా వూసే లేదు" అన్నాడు చేతులు చొక్కాకి తుడుచుకుంటూ-

"ఏం? ఎందుకని?"

"అంతే- ఎప్పుడూ ఆకల్లు అమ్మే గౌరాము యింట్లో పడి చస్తాడు గొంతు కోసా తాగడం, దాంతో సరసాలాడుతూ కూచోడం అమ్మ బ్రతిమలాడగా నూ అంతే-ఎప్పుడేనా అమ్మ కాళ్లా వేళ్లాబడి బ్రతిమాలాడితే తూలుతూ యింటికొచ్చేవాడు ఇక ఆ రోజల్లా అమ్మని బూతులు కుయ్యడం, తన్నడం, అమ్మ దాచుకున్న డబ్బులన్నీ ఎత్తుకు పోవడం"

"అలాంటివాణ్ణి మీ అమ్మ ఎందుకు పిలుచుకొస్తుంది?!"

"ఏమో! దాని మొఖం తగలెయ్యా- కొన్నాళ్లు పిలుచుకురమ్మని నన్ను పంపేది ఆ రాత్రిళ్లు చీకట్లో దిక్కు దిక్కు మంటూ యీ చివరినుంచి ఆ చివరకు పోతే వాడు వస్తేనా!-పైగా యింటికి పొమ్మని కసిరే వాడు 'భయం' అంటే "ఎందుకొచ్చావ"ని కొట్టేవాడు.

"పాపం!"

"అదంతా చిన్నప్పుడులే తర్వాత ఏమయిందనుకున్నావ్ అమ్మకి ఓ ఆడపిల్ల పుట్టింది ఎంతచక్కగా ఎర్రగావుండేదనీ! కాని అమ్మకి రోగం వచ్చింది చెల్లాయి పుట్టిందగ్గర్నుంచీ అమ్మ పనిలోకి పోవడం లేదు ఇంట్లో ఏమీ లేవు నాకు ఆకలి మరి అమ్మేమో-పండుకుని లేవ లేదు అయ్యవుంటే ఆడు సంపాదన అంతా గౌరమ్మయింటోనే ఖర్చుచేస్తూ-కూచునేవాడాయె-

"నాయనా! మీ అయ్య దగ్గరకు పో, తింటానికేమన్నా అడుగు" అని యీలిగేది అమ్మ రోగంలోనే నాకు పోవడానికిష్టం వుండేదికాదు వినా లోపల ఆకలి-అమ్మ కన్నీళ్లు చూడలేక పోయేవాడిని యింతా వెళ్తేవాడు పలకనేనా పలికేవాడుగాదు

చివరినాడు అమ్మ చచ్చిపోతానని గోల మొదలెట్టింది అయ్యని తీసుకొస్తే అది మొగం చూసి చచ్చిపోద్దట చెల్లిని నన్నూ ఆడికి వప్పగించి పోద్దట—"

"మరి తీసుకురాకపోయావూ?"

"పోయానుగా-పోతే, వాడు గౌరాము ప్రక్కన పండుకుని పొంగ నారుస్తూ ముద్దులు పెట్టుకుంటున్నాడు యిదంతా చెప్పి ఏడిస్తే 'పోపోవోయ్' దొంగటక్కులన్నాడు నే నింకా గట్టిగా ఏడిస్తే గౌరా మొచ్చి 'నాయింట్లో యేడవమాకమ'ని బైటికి గెట్టి తలుపేసింది"

" "

"ఆ మర్నాడు అమ్మ చచ్చిపోయాక వచ్చాడు అమ్మ మూల్గుతున్న కాడా, చేతుల్లో గోట్లా లాక్కుని కొట్లో దాచుకున్నాడు వాట్లా డీల్లా అడగకుంటే అది గాదు 'అవి నాకియ్యమ'ని అందుకు నన్ను దావ చితగ్గొట్టి పోయి గౌరామయింట్లో దూరాడు ఆ తర్వాత రెండురోజులకి చెల్లాయీ చచ్చిపోయింది మా అయ్యమాత్రం రానే లేదు

"పాపం మరి నీకు అన్నమో "

"అదే. ఆ తర్వాత 5, 6 రోజుల పాటు ఆ చుట్టుపక్క వాళ్లు యింత గంజి పోసేవాళ్ళు కాని వాళ్లుమాత్రం ఎన్నాళ్ళని పోస్తారు? అప్పట్లో అడుక్కోడం కూడా చాతయ్యేదికాదు అక్కడక్కడా తిరిగొచ్చి ఆ గుడిసెలోనే తొంగుంటూ వుండేవాణ్ణి

చివరకు ఓనాడు-మా అయ్య గుడిసె అమ్మేశాడని ఆ కొన్నవాళ్లు వచ్చి అందులోనించికూడా నన్ను తోలేశారు అప్పట్నుంచీ ఇక్కడే—"

అమాంతంగా చెప్పడం ఆపివేసి ఆకాశంవంక చూస్తూ కూచున్నాడు మళ్లీ నావంక చూడకుండానే చెప్పటం మొదలెట్టాడు

"యీ రైళ్లల్లో ఎక్కుతుంటాను అడుక్కుంటుంటాను ఎవరేనా కర్కోటకుడుంటే టిక్కెట్టు లేదని రెండు తన్నిదించేస్తాడు మళ్ళీ యింకో పెట్టెలో ఎక్కుతాను అలాగా—"

"అడుక్కుంటే నీకు తిండికి సరిపోద్దా?"

(38-వ పేజీ చూడండి)

పెద్దకథ

అపశ్రుతి

శ్రీ యన్ ఆర్ నంది

(గత సంచిక తరువాయి)

2

వాల్తేరు ప్లాట్ ఫారం మీద శేఖరం కనిపించాడు మొదట అవునా, కాదా అని అనుమానించాడు బుచ్చిబాబు చాల వొళ్లు చేసేశాడు ముఖం గూడ బండబారింది నడకని బట్టి ఆనవాలుకట్టి పలకరించబోయాడు

బుక్ స్టాల్ దగ్గర ఎవరో స్నేహితులు తారసిల్లితే వాళ్ళని పలకరించి మాటల్లో పడ్డాడు శేఖరం ఆ సమయంలో వాణ్ణి పిలవటం బాగోదని బుచ్చి అక్కడే నిలబడిపోయాడు కాని ఎంతకీ వాళ్ళ సంభాషణలు తెగకపోవడంతో తన్ని చూసైనా ఆగుతాడని దగ్గరగా వచ్చాడు

"శేఖరం"

శేఖరం తలతిప్పి బుచ్చికేసి చూశాడు బుచ్చి చిరునవ్వు నవ్వుతూ-ఇప్పుడే వచ్చావ్రా-అని చెప్పాలని నోరు తెరచాడు గాని, శేఖరం వెంటనే తల తిప్పించుకోవడంతో ఆగిపోయాడు ఈ ప్రవర్తనకి బుచ్చి సిగ్గుతో ఆపాదమస్తకం కంపించిపోయాడు అయినా రెండోసారి పిలచాడు ఈ సారి శేఖరం స్నేహితులకి గుడ్-బై చెప్పి బుచ్చికేసి చూశాడు

"మరచిపోయావురా నన్ను?" అన్నాడు బుచ్చి ఆ చిరునవ్వుతోనే

"అబ్బే నిన్ను మరచిపోతానా? అందులోనూ స్నేహితుడివల్లా, బావమరదివై కూచొన్నావ్!"

ఈ వెటకారాన్ని బుచ్చి సహించలేకపోయాడు శేఖరం కేసి ఒకసారి తీక్షణంగా చూశాడు అయినా కోపాన్నంతనీ దిగమింగుకొంటూ అన్నాడు "అందుకే వచ్చానురా. లేకపోతే నీ స్నేహాన్ని చూసి కాదు"

"సరే చూశావుగా తనివితీరా ఇక వెళ్లిపో"

ఇక యిక్కడ మాటాడేందుకు సమయం కాదని బుచ్చి తన్ని సంబాళించుకొని "సరేలే యింటికి రా" అన్నాడు

ఏమనుకొన్నాడో శేఖరం బుచ్చిని అనుసరించాడు దారి పొడుగునా వాళ్ళిద్దరూ ఎడం ఎడంగానే మూగజీవాల్లా నడిచారు చివరికి మొట్టమొదటసారిగా బుచ్చే పలకరించాడు

"ఆఫీసుకి సెలవా?"

"ఊఁ"

అంతే! తర్వాత యిద్దరూ ఏం మాటాడుకోలేదు నిశ్శబ్దంగా అడుగులేసుకొంటూ అరగంట నడిచారు

ఇల్లు చేరుకోగానే శేఖరం చరచర లోపలికి వెళ్ళిపోయాడు బుచ్చి రెండు మెట్లు ఎక్కి అలానే వుండిపోయాడు లోపలనించి ఎలాంటి ఆహ్వానంగాని, ఆదరణగాని వచ్చే ఆస్కారం కనిపించలేదు ఉద్రేకించిపోతున్న మనస్సుని అదుపులోకి పెట్టుకోడానికి చాల ప్రయత్నించాడు

ఇంతలో ఎక్కణ్ణించో కామాక్షమ్మ వచ్చింది మెట్లమీద నిలబడ్డ మనిషిని సమీపించి గడియసేపు అలానే చూస్తూ వుండిపోయింది తర్వాత ఒక ఛీత్కారం చేస్తూ, సెగలు కక్కుతూ లోపలికి పోయింది బుచ్చి ఈ పరాభవాన్ని సహించలేకపోయాడు. కాని తనెందుకొచ్చాడిక్కడికి? జానకి ఈ కోపాలతో, ఆగ్రహాలతో నిలుస్తుం సరికి సరిగా మాటాడితే సంధి ఎలా పొసగుతుంది? ఇవన్నీ జ్ఞాపకం వచ్చేసరికి చల్లబడిపోయాడు ఇంతలో మామగారు వచ్చారు. చుట్టాన్ని ఎగాదిగా చూశారు బుచ్చి వెనక్కి తిరిగి చిరునవ్వుతో ఆయనకి నమస్కారం చేశాడు

ఆయన నమస్కారం అందుకుంటూనే "మీ చెల్లెలు సుఖంగా చేరిందటోయ్ బుచ్చి?" అనడిగారు

ఈ ప్రశ్నలో ధ్వనించిన హేళన, హాస్యం, కరకుదనం బుచ్చి గుండెల్లో శూలంలా తగిలాయి గుడ్లప్పగించి ఆయనకేసి చూస్తూ వుండిపోయాడు

"అదేవిటోయ్, అలా చూస్తావ్? మీ చెల్లెలు మీ వూరు చేరలేదా?"

సమాధానం చెబితేనేగాని అతకనట్టుంది. బుచ్చి తల వూపాడు

అంతకాయన చిన్న మందహాసం చేసి "ఎందుకు చెరగు? ఏమన్నా చిన్నదా, చిటకదా? ఇలా వదిలేస్తే అలా మూగుమాటల్తో ప్రపంచాన్నంతనీ మభ్యపెట్టేస్తుంది" ఇంకా ఏవిటేవిటో అనేస్తున్నారాయన బుచ్చి ఆ వాక్ప్రవంతికి అడ్డుపడ్డాడు.

"పెద్దవాళ్ళు మీరు గూడ అలా అంటే-"

అతని మాటలు పూర్తి కాలేదు మామగారి నకిలీ నవ్వులో కలసిపోయాయి

"ఏవిటన్నావ్? పెద్దమనిషినా? హాహ్హా ఇంత కాలానికి నీ ఒక్కడి నోటినించి విన్నాను" అంటూ, పక్కింటి నారాయణమూర్తి ఈ నవ్వు చూసి దగ్గరకి

రాబోయేసరికి ఆయన్ని వుద్దేశించి అన్నారు "విన్నావటోయ్ నారాయణా! నేను పెద్ద మనిషినట - పెద్దమనిషి అయ్యుండి కూడ, ఆ 'చిన్నపిల్ల'ని దుయ్యబట్టడం నా పెద్దతనానికి మచ్చట"

"నే నెందు కలా అంటానండి? కలతలు కలహాలు మన ఒక్కరింట్లోనే కాదు, అందరిళ్లలోను వుంటవి వాటిని సర్దుకొని పోతూంటే "

"దానర్థం అది కాదు?" అని నారాయణగారికేసి తిరిగి బుచ్చిని ఆయనకి పరిచయం చేస్తున్నట్టు వెటకారంగా అన్నారు "నారాయణా, యితనెవరో తెలుసా? మా కోడలు - ఎవరు? మహోజ్జ్వల వంతురాలని, తోళ్లు చేసుకొని యిల్లంతా తిరిగే మోడరన్ గర్ల్ - ఆమె యొక్క సవతి అన్నగారు ఈయనది కొత్త కవిహృదయం లెండి మా వాడు కూడా కొత్త కవిత్వం వెలగపెడతాడుగదా - యిద్దరు కవులూ కలసుకొని, కలుసుకొని త్రాగుకొన్నారా బావ మరదులయ్యారు "

"అవ్వన్నీ ఎందుకండి యిప్పుడు?" అన్నాడు బుచ్చి

"అదేమిటోయ్ అలా అంటావ్! ఇంటికొచ్చిన బంధువుని పరిచయం చెయ్యొద్దంటావా?" అని నారాయణకేసి తిరిగి -

"బావమరదు లిద్దరూ కవులు గదా - వీళ్ళ అభిప్రాయాలన్నీ ఆధునికాలట! సమాజంలో రిఫారమ్, దేశం మొత్తంమీద రివల్యూషన్ రావాలంటారు - అందుకు వీళ్ళు ఏం చేస్తారు మొదట? ఇంటగెలచి రచ్చ గెలవమన్న సామెత ప్రకారం యింటి నుండు కాల్చేస్తున్నారు"

నారాయణమూర్తిగారు కళ్లజోళ్లు తీసుకొని చిరునవ్వుతో తుడుచుకొన్నారు బుచ్చి మాటాడలేదు మామగారు తిరిగి మొదలు పెట్టారు

"వీళ్ల అభిప్రాయాలన్నీ చాలా గమ్మత్తువి యూరోపియన్లు ఫోర్క్ స్పూన్‌లు వాడతారని, వాటిని మనమూ వుపయోగించాలంటారు మడి, తడి మూఢ నమ్మకాలని వూరంతా తిరిగి ఆ మైలబట్టలతోనే భోజనాలు స్త్రీ స్వాతంత్ర్యమంటె ఆడది సిగరెట్లు కూడా కాల్చడమట!"

బుచ్చి మౌనంగా యిక వుండలేక పోయాడు

"వయస్సు మళ్ళిన వాళ్ళకి, యువకులకి ఎప్పుడూ మాటల్లో పొందిక కుదరదు మీ కాలంలో, మీ అభిప్రాయాలు అప్పటి పెద్దవాళ్ళకి భిన్నాలు - అందువల్లనే మేం అన్న ప్రతీ మాట మీకు అపార్థాన్నే కలిగిస్తుంది"

ఇందు కాయన నొచ్చుకోలేదు తేలికగా నవ్వేసి నారాయణతో అన్నారు

"విన్నావటోయ్ నారాయణా మనస్తత్వ శాస్త్రవేత్తలు ఛప్పన గుండెనిపట్టి వూపేసే ఒక్క సుభాషితమే వాడతారు 'మీ కాలంలో, మీ అభిప్రాయాలు, ఆ ముసలి వాళ్ళకి రోత' అని కదూ అన్నాడు అవును నిజమే కాని అప్పుడు మేము పెద్దలంటె మన్నించే వాళ్ళం పెద్దలంటె మాకు ఎంతో భయభక్తులు మరి యిప్పటి వాళ్ళల్లోకి మహా పెడసరం, నిర్లక్ష్యం మాటపడితే 'ముసలి వెధవ' అని ముఖం మీదే వుమ్మేస్తారు"

నారాయణ నవ్వుకొన్నారు ఆయన న్యాచుర్ మాష్టరు గాబట్టి ఈ ముసలి సైజానికి, ఆ యువక సైజానికి అంతరాన్ని సునిశితంగా అర్థం చేసుకోగలరు ఇందులో ఎవరికి ఎవరూ తీసిపోరు దాని ఫలితరగ! ఈ భూమి పుట్టిందగ్గర్నుంచి చూస్తున్నాం గదా, మనిషి ఈ కోణం నించి అనుభవించి, ఆ కోణం నించి పూర్తిగా మరచిపోతాడు యువకుడు, వయసు మళ్లితే పిన్నల్ని అలాగే మందలిస్తాడు - నారాయణ అందుకే చిరునవ్వు నవ్వుకొన్నాడు

ఇంతలో కామాక్షమ్మ లోపలనించి వచ్చింది ఈ మనుష్యులందరు అక్కడ లేనట్టే భర్త నుద్దేశించి "మీరు లోపలికొచ్చి, మడి కట్టుకొని హోమం చెయ్యండి" అంది

మామగారు నవ్వి భార్యకేసి చూశారు "ఎవరొచ్చారో చూశావటే?"

కామాక్షమ్మ మాటాడలేదు.

"మీ కోడలు అన్నగారే, అన్నగారు" అన్నారు వెటకారంగా, బుచ్చిని చూపిస్తూ

కామాక్షమ్మ మాటకి మాట అందించింది "నా కేం కళ్లు లేవనుకొన్నారా?"

"మరి పలకరించవేం?"

"పలకరించారుగా - ముఖానికి సిగ్గు లేకండా"

"హరి! ఎంత బరువైన వదాన్ని వాడావ్! రాక రాక కోడలు అన్నగారొస్తే అదేనటే మర్యాద?"

"అయితే ఏం చెయ్యమంటారు? పేడ నీళ్లు తీసుకొని దిష్ఠి(?) పట్టమంటారా?"

కోపంతో వహించుకపోతున్న బుచ్చికి మాటలు అంకుశాల్లా తగిలాయి ప్రతీ రక్తకణం పౌరుషంతో, పరాభవంతో పొంగిపొరలి నరాలని బద్దలు గొట్టాయి అయినా ఉద్రేకాన్ని అణచుకొంటూ అన్నాడు!

"అవునండి, అదొక్కటే మిగిలిపోయిందని వచ్చాను"

కామాక్షమ్మకి కావలసిన పాయింటు దొరికింది ఒక్కసారిగా విరుచుకపడింది

"దాని కోసమే మేమూ చూస్తున్నాం పెద్ద మనిషిని గౌరవించే విధానం అదే అని మాకూ తెలీకపోదు - ఎంత మూర్ఖులమైనా"

"అన్నీ మీరే అనుకొంటూ నా మీద తప్పు పట్టడం దేనికి?"

మామగారు నవ్వుతూ అందుకున్నారు, "విన్నావటోయ్ నారాయణా, ఆ కవిత్వ ధోరణి"

"ఆవాళ పెళ్ళయి కోడలు గడపదాటి

పడికాలు పెట్టిందంటె లక్ష్మి వచ్చిందని మురిసిపోయాను అత్తగారూ—అని నోరార పిలచినపుడు లోలోనే ఎంతో ముచ్చట పడ్డాను ఇద్దరూ సినిమాకి వెడతామంటె ఎంతో సంబరపడేదాన్ని కాని ఆ కోడలే ఏకు మేకై నా గుండెల్లో గుద్దుతుందని వూహించలేకపోయాను"

అసలు విషయం ప్రస్తావనకు రావడంతో బుచ్చి సావధానమయ్యాడు కాని వాటిని అర్థం చేసుకొనే స్థితికి రాలేకపోయాడు

"ఈవాళ నా నోరు మూస్తారు, రేపు ఈ యింట్లో వాళ్ళందరి నాలికలు కోసేస్తారు, కాని ఎల్లుండి ఈ లోకం నోరు, కళ్లు ఎలా మూయగలరు? ఎవరైనా గొంతెత్తి అడగరా చిత్రాంగి చిన్నెవన్నెలు?" అని క్షణం ఆగి

"ఆ భామని రోజూ చూసే నారాయణమూర్తిగారు యిక్కడే వున్నారు, ఆ పిల్ల భాగోతాలు వినే మనుషులు ఈ వీధిలోనే వున్నారు అడగవయ్యా మీ చెల్లెలి వేలావనలు?"

"నేను వాటిగురించి రాలేదు"

"మరి నన్ను తన్నడానికి వచ్చుంటావ్ లే, తన్నగలవ్! ఎందుకు? పిల్లనిచ్చు కొన్నావుగాబట్టి విడాకు లిస్తాం అని మేమంటె నువ్వు మా నోటిమీద వాతలు పెట్టించగలవ్ నేనూ సమ్మతిస్తాను కాని, లోకంలో చచ్చినా బతికినా నిలచేది ఒక్కటే 'మాయమ్మ కామాక్షి కోడలికి గంజే పోసేదికాదు,' అనే 'మంచి పేరు'"

"లోకం కాదే, సమాజమను, సమాజం!" అని అందుకొన్నారు మామగారు "వీళ్లు కవులు సోషల్ రిఫారమ్ రావాలని గొంతెత్తి అరుస్తారు సిగ్గూ, ఒగ్గూ స్త్రీకి వద్దని జండా లెత్తుతారు"

"అవునటే కోడుకాళ్ళతో వంటింట్లో తిరగడాలు, మగాడు లేకండా అర్ధరాత్రి వరకూ షికార్లు, ఆ వెధవ పుస్తకాలు పట్టుకొని నువ్వెంతంటె, నువ్వెంత అని కట్టుకున్న మొగుణ్ణిగూడ చెంపపెట్టు పెట్టడం—అన్నీ ఆడదాని స్వతంత్రాలే—నేటికి ఈ రాణులు బయలుదేరి"

"అసెయ్యడానికేముంది, నాలికేగదా, దాన్ని ఏ విధంగా తిప్పితేమాత్రం వద్దంటుందా?" అన్నాడు బుచ్చి

కామాక్షమ్మ మరింత రెచ్చిపోయింది ఏవేవో శాపాలు పెడతూనే "అవును మచ్చనాలికల ముండని నేనే అది మొగుణ్ణిగూడ కొట్టలేదని బుజూ చేస్తే"

లోపల్నుంచి పెద్ద కేక "అమ్మా" అని వినిపించింది

కామాక్షమ్మ వెనక్కి తిరిగి రెట్టిస్తూ యింకా పిడుగులు రాల్చింది "లోపల కూచోబోతే బయటికొచ్చి బావమరదితో—నీ పెళ్ళాం ఘనకార్యాలు చెప్పకూడదూ?"

"సరి యిహ వూరుకోందూ తెగతెంపులు చేసుకొని విడాకుల దావాకి ఎలానూ వెళ్లిపోయిందిగా" అన్నాడు శేఖరం లోపల్నించే

"నువ్వు మగాడివి కాదూ? బయటికొచ్చి ఆ మాటల్ని పెద్దమనుషుల ముందు అనరాదూ? ఆనాడు మొగుణ్ణి కొట్టా కొట్టింది, మేం కసురుతే ఇల్లువిడిచి బయటికొచ్చి రౌడీలా, విడాకులంటూ"

"జుత్తు పట్టుకొని చావబాదితే, అది ఎదిరించదూ? అది మాత్రం మీలాంటి పౌరుషంగల మనిషి కాదూ?"

"ఎవరుమీదయ్యా పౌరుషం? నీ మీద నీతల్లిమీద, నీతండ్రిమీద, చూపించుకోవాలి గాని—ఎవరిమీద చూపిస్తే ఎవ రూరుకొంటారు?"

"అవును మీరు వూరుకోరు, అది సహించనూ లేదు అసలు మీరిలాంటి మూర్ఖులు, పశువులు అని తెలిసుంటె"

ఆవేశం పట్టలేక బుచ్చి అనేస్తున్నాడు వెంటనే చెంపమీద దెబ్బ తగిలింది

"ఏమిట్రా, ఫూల్ పేలుతున్నావ్?" అంటూ మీదకురికాడు శేఖరం

దగ్గరున్న నారాయణ, చుట్టూ మూగి తమాషా చూస్తున్న మనుషులు యిద్దర్నీ విడిపించారు

"మళ్ళీ నోరెత్తావా, పొలిమేర దాటకండా ముక్కలు ముక్కలు చేసేస్తాను రాస్కెల్, పశువులా? మళ్లా అను"

బుచ్చిబాబు పరాభవంతో భూమిలోకి కూరుకు పోయాడు చెంపపెట్టు కళ్ళని దిమ్మెక్కించింది చుట్టూవున్న మనుష్యులు మాయమై పోయారు నిజంగా శేఖరమేనా కొట్టింది?

కామాక్షమ్మ ఆడవాళ్ళ సుప్తం. యింకా అరుస్తూనే వుంది

"మీరే చెప్పండమ్మా! ఈయన వచ్చి, మా చెల్లెల్ని ఎందుకు గెంటేశారని అడుగుతున్నాడు ఆవిడగారు వచ్చిందగ్గర్నుంచి మీరే చూస్తున్నారు ఆ మగవేషాలు, షికార్లు, ఎదిరింపులు, బెదిరింపులు చివరికి వాడికి కోపమొచ్చి చెయ్యి చేసుకొంటె మొగుడనే యిది లేకండా తిరుగా కొట్టి—విడాకులంటూ పారిపోలేదూ? చెప్పండి వూరుకొంటారేం?"

కూడిన జనంలో గుసగుసలు బయలుదేరాయి బుచ్చిబాబు యిక వాళ్ళ మాటలు, సాక్ష్యాలు వినదలచుకోలేదు

జానకి జీవితం ఏమయినాసరే యిహ జానకిని ఈ రాక్షసులదగ్గరికి పంపగూడదని నిశ్చయించుకొన్నాడు వెనక్కి తిరిగాడు వెళ్ళేముందు శేఖరాన్ని ఉద్దేశించి

"శేఖరం! నన్ను నువ్వు బావమరదిగా కొట్టావ్—కాని స్నేహితుడుగా కొట్టలేవు మనం బావమరదులుగా విడిపోదాం, స్నేహితులుగా మాటాడుకొందాం అంగీకరిస్తే ఒక్క సలహా నీకథల్లో ఆడదాన్ని అప్సరసగా మాత్రం చిత్రించకు కథలో వాస్తవికత కుంటుపడుతుంది కలంలో కల్పిన్ని, మనస్సు ఒప్పుకొంటేనే అచ్చులోకి దించడానికి ప్రయత్నించు, లేకపోతే అది ఆత్మవంచనే" అని తిరిగిపోయాడు

జనం గుంపులుగా చేరి గుసగుసలు ప్రారంభించారు కామాక్షమ్మ తన గొడవ మాత్రం మానలేదు రకరకాలుగా తిట్టిపోస్తోంది తన వంశానికీ అది తీరని మచ్చ కలిగించిందని చివరికి ఏడ్చేసింది గూడ!

బుచ్చి ఏ ఆశతో చెల్లెలి మాటని తిరస్కరించి వచ్చాడో ఆ ఆశ నిరాశే కాదు, ఇంకిప్పటికీ అతకని తెగతెంపులుగా తయారయింది శేఖరం ఎంత మారిపోయాడు! అలా గురుసుగా ప్రవర్తిస్తాడని కలలో గూడ వూహించలేదు తనన్ని అంత మందిలో తిట్టి, కొట్టి పరాభవించినందుకు కాదు అంతగా వాపోవడం—మనషులు గూడ భేదాభిప్రాయాల్తో, ఆవేశాలతో, కోపాలతో పశువులకంటె హీనంగా ప్రవర్తిస్తారే అని!

స్టేషన్ చేరుకొన్నాడు పొద్దుట ఎక్కడో కాస్త కాఫీ తాగాడు ఇంతవరకూ ఏంలేదు. కళ్ళు తిరుగుతున్నాయి కడుపులో ఎలకలు కలవరపెట్టాయి మెల్లగా అడుగు లేసుకొంటూ హోటల్లోకి వెళ్లాడు టైం చూసుకొన్నాడు పదకొండయింది మరో గంటలో మెయిల్ వస్తుంది అంతలో కాస్త ఫలహారం తీసుకొంటె కడుపులో కలవరం తగ్గుతుందని వచ్చిన సెర్వరుకి దోశె తీసుకురమ్మని చెప్పాడు

చిరాకుగా నుదురు రాచుకొన్నాడు. జానకిని తలచుకొన్నప్పుడల్లా కళ్ళనీళ్లు తిరుగుతున్నాయి ఇరవై ఏళ్ళయినా పూర్తిగా నిండకుండా ఎన్నికష్టాల పాలయింది స్కూల్లో చదువుకునేప్పుడు, అంత చిన్నవయస్సులోనే ఆ వీధి ఆడవాళ్ళ మాటలు విని అసహ్యించుకొనేది వీళ్ళని సరైన తోవన నడిపించి, ఆ 'ఊసులు' మానేట్టు చేయలేమా అనేది తను ఏదో సమాధానం చెప్పేవాడు ఆమె ఆశేదికాదు దేశంలో సగానికి పైగా శక్తి ఎందుకూ పనికిరాకండా పోతోందే అని వాపోయేది కాని ఆమె జ్ఞానాన్ని ఆగింపనివ్వకండా పక్కకి తిప్పి నరకంలో తనే చేజేతులా తోసేశాగ

ఇంతలో భుజంమీద బరువుగా ఎవరిదో చెయ్యిపడింది తలెత్తి చూశాడు పరిచయమైన ముఖమే—చప్పున జ్ఞాపకం రాలేదు

"నేనేరా, అలా తేరిపార చూస్తావేం, జగన్నాథాన్ని"

"ఓహో ఆఁ ఆఁ ఆనవాలు పట్టలేకపోయానుసుమా రా కూచో ఇప్పుడేం చేస్తున్నట్టు?"

"ఇంతవరకు నిరుద్యోగినే రేపటినించి రాజమండ్రి వీరేశలింగం హైస్కూల్లో మాష్టర్నవుతాను"

"వెల్! చదువుకొన్న స్కూలులోనే మాష్టరు వవుతున్నావ్ భేష్"

"నువ్వేం చేస్తున్నావ్?—ఏమిటో, పెద్దవాళ్ళమైన తర్వాత చిన్నప్పుడున్నంత క్లోజ్ గా వుండలేంరా ఒకర్ని విడిచి మరొకరం నార్త్, సౌత్ పోల్సదగ్గర కాపురాలు పెట్టినా, ఒక్కసారీ జ్ఞాపకం తెచ్చుకోం"

"అప్పుడు మన సైకాలజలుగూడ మారుతయ్"

"అయితే నువ్వేమైనా పని చేస్తున్నావా లేక జర్నలిస్టుగానే"

"లేదురా, బ్యాంక్ లో వెలిగిస్తున్నాలే"

"జీతం?"

"ఏదో నూట ఏభై"

"పైన కథలు రాసుకొని మిగతా పూర్తి?"

ఇద్దరూ నవ్వుకొన్నారు మళ్లా జగన్నాథమే అడిగాడు "ఇక్కడి కెందుకు వచ్చావ్?"

బుచ్చి పెదవుల్లో చిరునవ్వు అలానే మాయమై పోయింది చూస్తుండగానే ముఖం వివర్ణమై పోయింది వెంటనే సమాధాన మివ్వలేదు గాని, తర్వాత మెల్లగా అన్నాడు

"మా శేఖరం యింటికి"

"ఓహో! వాడా? ఇప్పుడు బావమరది గూడ లాగుందే?"

ఇంతలో సెర్వరు ప్లేటు తీసుకొచ్చి బుచ్చి ముందు పెట్టాడు బుచ్చి స్నేహితుణ్ణి గూడ తీసుకోమన్నాడు జగన్నాథరావు ఒక 'మటన్ చాప్' ఆర్డరు చేసి యిటు బుచ్చికేసి చూశాడు అతని చూపు బుచ్చికి అర్థంకాలేదు జగన్ చిరునవ్వు నవ్వుతూ అడిగాడు

"అటంకమేమైనా వుందా?"

"ఏం?"

"నేను నాన్-బ్రాహ్మిన్ని కదా, అందువల మాంసం తీసుకరమ్మన్నానని"

బుచ్చి ఫక్కున నవ్వాడు "ఎందుకురా ఆటంకం? ఈమాంసం తినకపోవడం కేవలం తెలుగుబ్రాహ్మల్లోనే ఏడిసింది గాని, మన దేశంలో యితర జాతుల బ్రాహ్మలు తింటారు అయితే నన్నా తినమంటావేమో! అది నావల్ల కాదు"

"అయితే ఎంత చదివినా నీ పిచ్చి పోలేదన్నమాట!"

"పిచ్చి కాదురా, నాకు తెలీని ఒక శాసనం లోపలనించి గోలపెడుతుంది అసలు చాలవరకు యిప్పుడు యిలాంటి ఆచారాలనుగురించిమరచిపోయాం అందరం కలసి ఒక దానికోసమే గోల పెడుతున్నాం అదే కడుపుకోసం, పెదవు కోసం"

"ఆఁ, అలా అంటే జ్ఞాపక మొచ్చింది

మొన్న ఆ వారపత్రికలో 'వేదన' అలా రాశావేం? అసలు నీ అభిప్రాయం ఏమిటి ఆ కథ వ్రాయడంలో?"

బుచ్చి చిరునవ్వు నవ్వి "నువ్వెలా అర్థం చేసుకొన్నావ్?" ఎదురు ప్రశ్న వేశాడు

"నిన్నొక 'పెసిమిస్ట్'గా వూహించాను అసలు, కరెన్సీమీద నీ కెందుకా కోపం?"

ఈ ప్రశ్నకి బుచ్చి మందహాసం చేస్తూ అన్నాడు!

"నువ్విప్పుడు ప్రపంచంలో ఏ దేశాన్ని తీసుకొని చూసినా నీకు ప్రత్యక్షంగా కనిపించేవి రెండు తరగతులు: పేపర్లలో 'స్వర్గాల' ఎడ్వర్టైజ్‌మెంట్స్ చూస్తూ వాటిని అనుభవించే తరగతి, అసలా పేపర్లనే కొనుక్కునే తాహతులేని తరగతి వాళ్లూ మనుష్యులే, వీళ్ళూ మనుష్యులే కాని మానవత్వం ఆ కరెన్సీతో కృత్రిమంగా కొలవబడి—సెంటువాసనలు, కుళ్లు కంపులు అనే రెండు చిన్న తరగతులుగా విభజించబడి పోతున్నాయి తలెత్తి చుట్టూరా వున్న వస్తువులని పరీక్షించలేక పేద కుంగి కూలిపోతూంటె, కార్లమీద కాలొనుక్కొని ట్లు కాలాన్ని విలాసాలకి వృధా చేసేస్తున్నారు శ్రీమంతులు వీళ్ళకి డబ్బుంది గాబట్టి ఎలాంటి పనీ చేయనక్కరలేదు కాని కడుపుకోసం పేద ప్రతీక్షణం చమటోడ్చి పని చేయవలసిందే అయితే ఈ కష్టజీవి మరీ అజ్ఞాని అయిపోతున్నాడు తరతరానికి తనకీ ప్రభుత్వానికి గాఢమైన అంతరం వుందనిగాని, కనీసం ప్రభుత్వం 'వాడి' అనే ధ్యాసగాని తెలుసుకోవడం లేదు అందుకు ముఖ్య కారకులు ఈ 'సోకాల్డ్' ప్రజామంత్రులు" అని క్షణం ఆగి—

"ఈ శాసనాలతో, అధికారాలతో, స్వార్థాలతో కరెన్సీ కొందరి దగ్గర మూలుగుతుంటె, వస్తులతో పడి చస్తున్న పేదల దృష్టి 'నా క్షేమం' 'నా పిల్లలసుఖం' 'నా యింటిక్షేమం' అని పరిమిత పరిధిలో తిరుగుతూ అజ్ఞానం, అవివేకం, ఈర్ష్య, మొదలు రకరకాల మాఢ్యాలన్నీ ఈ రొంపల్లో వేళ్లు పాతుక పోతున్నాయి

"ఈ దారిద్ర్యమనేది మగాడిని అలా చేస్తుంది యిటు ఆడవాళ్లని—మూతిలో వేపల్లా ప్రపంచమంటె ఏమిటో తెలీక, ఆ 'పాడు మొగళ్ల' చౌకమాటలతో మూతులుమీద మూతులు పెట్టుకొని, ఎవరన్నా కొత్త రిఫారమ్ తీసుకరావాలని ప్రయత్నిస్తే—నిలువునా చంపేస్తారు ఇలాగ్గా మన సమాజం విధ్యేళ్ళు వైనించి పతనమై పతనమై, చివరికి స్వరాజ్యమొచ్చి నాలుగేళ్లు గడచినా యింకా పతనమై పోతోంది

"ఇవన్నీ దారిద్ర్యం తెచ్చే ఫలితాలేనా?" అని చిరునవ్వు నవ్వి—

"ఈ మాటలు ఒకటీ ఈకథలో వుపయోగించలేదు ఎందుకు? కథ ఉపన్యాసధోరణిలో పోతుందని కథ అనేది నీ, నా జీవితాలని చిత్రించాలేగాని ఉద్రేకాలతో వుపన్యాసాలిస్తే పాఠకుడు కథని చదివి, చదివినట్టే మరచిపోతాడు" అన్నాడు

బుచ్చిబాబు వుపన్యాసం జోలపాట కాబోలు లాగుంది, జగన్నాథం సావకాశంగా కుర్చీకి చేరబడి వింటున్నాడు ఇంతలో బుచ్చి ఆగడం, స్టేషన్లో గంటలు వాగడం రెండూ ఒకేసారి జరిగాయి జగన్నాథం తుళుక్కుపడి 'బాప్' అని కాఫీ నోట్లో పోసుకొన్నాడు

స్టేషనులోకి వచ్చేసరికి, మెయిలుగూడ వచ్చి ప్లాట్‌ఫారంమీద ఆగింది ముందు సీట్లు సంపాయించుకోవాలని యిరువురూ, యింటరు క్లాసు వెతుక్కుంటూ వచ్చారు చివర కంపార్ట్‌మెంట్‌లో ఖాళీ దొరికింది పోర్టరుచేత రెండు సూట్‌కేస్‌లూ లోపల పెట్టించి జగన్నాథం బయటికి వచ్చాడు ఇద్దరూ అటు బుక్‌స్టాల్‌కి వెళ్లి కావలసిన పత్రికలు కొనుక్కొన్నారు పత్రిక తిరగేస్తూనే జగన్నాథ్ అడిగాడు:

"నీకు విడోమారేజ్ మీద ఎలాంటి అభిప్రాయం వుంది?"

కాసేపటివరకు బుచ్చి సమాధాన మివ్వలేదు ఏదో ఆలోచిస్తున్నట్టున్నాడు చివరికి చిరునవ్వు నవ్వి:

"స్వాతంత్ర్యం వచ్చిందగ్గర్నుంచి మనదేశంలో స్త్రీ సాంద్రత మరీ హెచ్చిపోతోందిరా అలాంటప్పుడు నిమషానికో విలాసిని రూపొందుతూంటె యిహ ఈ విధవా వివాహా లేమిట్రా?"

జగన్నాథంగూడ నవ్వేశాడు "పాపం. మరి వాళ్ళగతో?"

"అప్పుడు మగాళ్లకోసం యుద్ధం జరుగుతుందిలే"

ఈహాస్య సంభాషణ కంపార్ట్‌మెంట్‌లోకి వచ్చింతర్వాత సీరియస్ మూడ్‌లోకి జంప్ చేసింది సమాజంలో స్త్రీని సంస్కరించాలంటే బాల్య వివాహాల బహిష్కరణ, వితంతు వివాహాల ప్రోత్సాహం అవసరమే కాని అంతకంటె మొట్టమొదట దేశం మొత్తంమీద రావలసిన సంస్కరణ ఆర్థిక అసమానత్వం సమసిపోవడం ఆర్థికంగా బీదవాడు కావడంవల్లే మన సమాజంలో నానాటికీ చూస్తుండగానే మాఢ్యం వేళ్లు పాతుకుపోతోంది వాళ్ళ లైఫ్‌ని డివైడ్ చేస్తే మనకి కనిపించేది అజ్ఞానం, అమాయకత్వం—అంతేగాని కొద్దిగానైనా రాజకీయ చైతన్యం లేదంటాడు బుచ్చి

(21-వ పేజీ చూడండి)

దంపతులు

ఆనందరావు రోడ్డులో నడుస్తున్నాడు నడకలో తీవ్రతలేదు ముఖం పాలిపోయివుంది ఏవేవో ఆలోచనలతో అతని మెదడు గిర్రున తిరిగిపోతున్నది

"ఆనందరావ్!" ఎవరో పిలిచారు అతడు వెనుతిరిగి చూచాడు పిలిచినవాడు రాధాపతి

"ఏరా? అలా ముఖం వేలవేసుకొని వున్నావు?" అన్నాడు రాధాపతి ఆనందరావు పక్కవాసంతో "దినదినానికి బ్రతుకు భారమై పోతూంరా" అన్నాడు రాధాపతి జాలిగా మిత్రునివైపు చూచాడు "ఎంత పిచ్చివాడవోయీ ఆనందరావూ!" అన్నట్లుంది ఆచూపు ఇద్దరూ కొంతదూరం మౌనంగా నడిచారు

"ఆనందం! ప్రపంచ జనాభాలో ముఖ్యమైనవి రెండే రెండు వర్గాలు" అంటూ ప్రారంభించాడు రాధాపతి కడపటి మాట సుమాత్రమే విన్న ఆనందరావు 'వర్గాలా?' అని విస్తుపోయాడు "అవును మొదటివర్గం ఆశావాదులు రెండవవర్గం నిరాశావాదులు ఆశావాది దుఃఖంలో సంతోషాన్ని, కష్టంలో సుఖాన్ని చూస్తాడు నిరాశావాది దీనికి వ్యతిరేకం నన్ను చూడు నాకు నిలువ నీడలేదు నాఅన్నవాళ్లు లేరు ఉద్యోగమూ లేదు ఏడుస్తూ కూచోవాలంటే నాకు బోలెడన్ని అవకాశాలున్నాయి కానీ ఈ లోకంలో బతికి వున్నది ఏడవడానికి కాదు నవ్వడానికి ఇక నీ విషయమా? నువ్వు పెట్టి పుట్టిన పుణ్యాత్ముడివి నట్టడవుల్లో వున్నా సరే నిన్ను నానార్థాలు వెదుక్కుంటూవస్తాయి కానీ అరి తీరని ఆవేదన నిన్ను దహించి వేస్తూ వుంటుంది ఆ ఆవేదన నువ్వు కావాలని కల్పించుకొన్నది సంతోషంలో దుఃఖాన్ని, సుఖంలో కష్టాన్ని చూస్తూ తమ బ్రతుకుల్ని పాడుచేసుకొంటారు నీవంటి నిరాశావాదులు"

"ఇల్లరికమున్న అల్లుడికి ఎటువంటి సన్మానాలు అభిప్రాయాలుంటాయో తెలిస్తే నువ్విలా మాట్లాడవురా" అన్నాడు ఆనందరావు

ఇంతలో ఆనందరావు యిల్లు వచ్చింది రాధాపతి మిత్రునికి 'గుడ్ ఈవెనింగ్' చెప్పి తను వాంఛించే ఆనందాన్ని వెదుక్కుంటూ ముందుకు సాగిపోయాడు ఆనందరావు తన వేదన అన్నిటికీ కూడలి యైన ఆ గృహాంతర్భాగంలోనికి అడుగుపై అడుగు వేసుకుంటూ వెళ్ళాడు

హాల్లో కమల చదువుకుంటున్నది ఆమె ఆనందరావుని చూడగానే లోపలికి కేక వేసింది "అక్కా! బావ వచ్చేశాడే!" "ఏం? పోయినవాణ్ణి రాకుండానే కాలం మారిపోతానను కున్నారా మీరు?" అన్నాడు ఆనందరావు ఇంతవరకూ వికసించిన తామరపువ్వులాగే వుండిన కమల ముఖం ముడుచుకొని పోయింది ఆనందరావెప్పుడూ ఈ విధంగానే మాట్లాడుతాడు ఎదుటి వాళ్ళు సంతోషంగావుంటే తప్పా తాము సంతోషంగా వుండలేరన్న విషయం అతనికి తెలియనే తెలియదు పాపం!

శారద కాఫీకప్పుతో ప్రవేశించింది

శ్రీ మధురాంతకం రాజారాం

కప్పును భర్త ముందు టేబిల్ పై పెట్టి 'ఏమండీ? అలా వున్నారు?' అని ప్రశ్నించింది ఆమె మాటల్లో ఆప్యాయత, చూపుల్లో అనురాగం, నిలుచున్న తీరులో వినయం ఎవరికైనా కనపడి తీరుతాయి ఒక్క ఆనందరావుకు తప్ప

దిగజారిపోయిన హృదయాన్ని మళ్ళీ స్వాధీనానికి తెచ్చుకుంటూ కమల "బావకు వట్టి కాఫీ మాత్రమిస్తున్నందుకు కోపమేమో నే" అన్నది

ఐతే శారదకు తెలుసు ఆనందరావు ఇంట్లో వాళ్ళందరిపైనా ఎందుకు మండిపడుతున్నాడోనని ఐనా భర్త యొక్క సానుభూతిని సంపాదిద్దామనుకొన్న ఆమె 'ఈ దినం బొత్తిగా ఓపిక లేకపోయిందండీ మధ్యాన్నమనగా వెళ్ళినవారు ఎక్కడైనా హోటల్లో టిఫిన్ చేసి వుంటారనుకున్నాను' అన్నది

"ఏం? హోటల్లో కాఫీ కూడా తాగి వుంటానని ఎందుకనుకోలేదు? ఎత్తు ఈ కాఫీ నాకు అక్కర్లేదు" అని ఆనందరావు కప్పును ఒక్క విసురుతో శారదవైపు తోశాడు కప్పు క్రిందబడి ముక్కముక్కలైంది శారద కట్టుకొన్న చీరపై కాఫీ ద్రవం రంగు కొట్టింది

అప్పుడు మేడమెట్లు దిగుతున్నారు ప్రసాదరావుగారు నిశ్చలమైన గొంతుకతో తన వాదానికి ఏవిధమైన ప్రతివాదమూ లేదన్న ధీమాతో ఆయన "ఆనందం! అనవసరంగా నీలో నువ్వు బాధపడడమే గాకుండా, మమ్మల్ని కూడా బాధ పెడుతున్నావయ్యా!" అన్నాడు

కొండంత అవమానం తలమీద పడిపోయినట్టు 'బాధ పెడుతున్నది నేను కాదు' అన్నాడు ఆనందరావు అనడమేమిటి, అరిచాడు

ప్రసాదరావు నవ్వాడు ఏదో ఒక తృణీకారాన్ని చూపిస్తూ నవ్వాడు అసమర్థుడైన గుమాస్తా చేసిన పనికి ఎంతో ఓర్పుగల ఆఫీసరు నవ్వినట్లు నవ్వాడు

తానన్న మాట ఏవిధంగా నవ్వు కలించిందో ఆనందరావుకు తెలియలేదు ఈ పెద్దమనిషి తన నొక పసిపిల్లవాణ్ణిక్రింద, కాదుకాదు, పిచ్చివాణ్ణిక్రింద జమకట్టుతున్నాడా?

నవ్వి ప్రసాదరావు "ఎవరు ఎవర్ని బాధపెడుతున్నారో ఆ పగిలిపోయిన కాఫీకప్పును అడుగు" అని వాకింగ్ స్టిక్కును గాలిలో త్రిప్పుకుంటూ బయటికి వెళ్ళిపోయాడు

ఎదుటవున్న భార్యని నమిలి మింగేద్దామన్నంత కోపంగా వుంది ఆనందరావుకు!

ఆఫీసులో తిన్న చీవాట్లకు బదులుగా మగాడు తన పౌరుషాన్ని వెల్లగక్కేది ఇంటిలో భార్యపైన! చేతిలో డబ్బులేకపోతే పురుషుడు హుంకరించేది అర్ధాంగిపైన! తన అసమర్థతకు సిగ్గు పడడానికి బదులు భర్త అధికారాన్ని, ఆగ్రహాన్ని చూపించేది సహధర్మిణి పైన

భారతదేశపు సతీత్వమంటే బాధల్ని భరించడం, కన్నీరు నించడం అని ఎంత సత్యం వక్కాణించావోయీ రవీంద్ర కవీంద్రా!

2

వంటలన్నీ పూర్తి అయింతర్వాత శారద కమలను అడిగింది 'మీ బావ ఎక్కడున్నారే?' అని 'గదిలో నిద్రపోతున్నారే' అన్న తర్వాత అక్క ఏమీ మాట్లాడకపోవడం చూచి కమల "నేను వెళ్లి బావను భోజనానికి పిలుస్తానక్కా" అన్నది

"నిద్రపోతున్నా రన్నావుగా"

"అది వట్టి దొంగనిద్రే" అని కమల పడక గదివైపు వెళ్ళింది అయిదు నిముషాలయిం తర్వాత తిరిగి వచ్చి 'పిలిస్తే మాట్లాడ్డంలేదే నువ్వు పిలిస్తే మాటాడుతాడేమో' అన్నది కమల

శారదకు ఆశ్చర్యం కల్గింది ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు ఆనందరావు తక్షణం యిల్లు వదలిపెట్టి వెళ్ళి నాలుగైదు రోజులయిం తర్వాత వచ్చేది వాడుక. నేడా అలవాటెందుకో తల్లక్రిందులైంది

"త్వరగా పోవే మళ్లీ ఎక్కడికైనా వెళ్ళిపోతాడు" అన్నది ఆతురతగా కమల. ప్రపంచంలో వున్న స్త్రీ పురుషులందరూ కమలవంటివాళ్లయితే! ఈ ఊహ కల్గగానే శారద కమలను దగ్గరగా తీసుకొని ముద్దాడింది ఆ నదనకౌశాన్ని వదలకుండా కమల 'బావకెందుకే నిన్నూ, నన్నూ, నాన్ననూ చూస్తే కోపం?' అని ప్రశ్నించింది కుటుంబంలో వున్న కలతలన్నిటినీ ఆమెకు చెప్పడమంటే శారదకు యిష్టం ఉండదు

కానీ ఎందుకో ఈసారిమాత్రం నిజం చెప్పింది

"బావ ఆగ్రాకు వెళ్ళాలని నాన్నని డబ్బు అడిగారు ఆయన 'యిప్పుడు వద్దు. తరువాత వెళ్దువుగానిలే' అన్నారు అందుకు బావకు అందరిపైనా కోపం వచ్చింది"

"ఆగ్రాకు పోవడమెందుకే?" అని ఆదుర్దాగా అడిగింది కమల

"యమునానదిని, తాజ్మహాలును చూడడానికి" తన మూడవతరగతి చరిత్రలో కమల తాజ్మహాలునుగురించి చదివింది పాలరాళ్ళతో కట్టించిన ఆ భవనం వెన్నెలరాత్రుల్లో ఎంతో అందంగా కనపడుతుందట ఐతే అటువంటి తాజ్మహాలును బావ తప్పకుండా చూడాల్సిందే కమల ఈ నిర్ధారణకు వచ్చి "నాన్నెప్పుడూ యింతే అసలు మనం సినిమాకు వెళ్ళాలంటేనే వద్దంటాడు" అన్నది

శారద పెదవులపైకి వచ్చిన మందహాసపు ఛాయల్ని లోపలనే అణచుకొని "నాకిప్పుడు వళ్లు సుస్తీగా వున్నదిగదే ఇటువంటప్పుడు బావ యింట్లో లేకపోతే ఏలా చెప్పు" అన్నది సానునయంగా కమలకు అప్పటికిగానీ ఈ విషయం తోచనే లేదు ఆమె శారదను ఒక్కసారి ఎగాదిగా చూచి ఏదో అడగబోయి మానేసింది ఆ ప్రశ్న అడగవచ్చునో కూడదో ఆమెకు తోచలేదు తరువాత ఎలాగో ఒకలాగు ధైర్యం తెచ్చుకొని "వదిన చెప్పిందే, మనింట్లో చిటి పాపాయి రాబోతాదని ఎప్పుడే?" అన్నది తలవంచుకునే

'ఎప్పుడో మీ బావ చెబుతాడు' అన్నది శారద వేళాకోళంగా.

ఇంతలో అడుగుల సవ్వడి వినిపించింది. "నాన్నగారొస్తున్నట్లున్నది, పీటవేసి విస్తరి ఎత్తుకురా" అని శారద లేచింది కానీ సరాసరి వంటింట్లోకి వచ్చింది ప్రసాదరావు కాదు, ఆనందరావు!

ఈ సంఘటన సూర్యుడు పడమట ఉదయించినంత విడ్డూరంగా గోచరించింది



శారదకు ఆకస్మికంగా భర్త ఈలా ఎందుకు మారిపోయాడు?

వచ్చిన ఆనందరావు పీటపై కూచొని అన్నం వడ్డించమన్నాడు కమల ఉత్సాహంతో గుమ్మం దగ్గర కూచొని బావ భోంచేయడం చూస్తున్నది

మజ్జిగఅన్నం కలుపుకుంటూ ఆనందరావు 'ఈ యింట్లో యిదే కడసారి భోజనం' అన్నాడు

శారద నివ్వెరపోయింది

"తెల్లవారి అయిదు గంటల బండికే ప్రయాణం, సిద్ధంగా వుండు"

శారద ఏమీ మాట్లాడలేదు కమల మాట్లాడకుండా వుండలేకపోయింది

"ఎక్కడికి బావా?" "ఎక్కడికో అదుపు అజ్ఞలు లేనిచోటికి" అంటూ ఆనందరావు లేచి చెయ్యి కడుక్కొని శారద అందిస్తున్న నీళ్ళైనా త్రాగకుండా వెళ్ళిపోయాడు

ప్రసాదరావూ, కమల భోంచేసిన తరువాత శారద కూడా తిన్న శాస్త్రం ముగించి పడక గదిలోకి వెళ్ళింది అక్కడ ఆనందరావు లేడు అతణ్ణి గూఢచారిణివలె గమనిస్తున్న కమల 'బావ డాబాపైన పండుకొన్నాడే' అన్నది శారద మిద్దె మెట్లెక్కబోతుండగా ప్రసాదరావు 'అక్కడ మంచు కురుస్తున్నది అసలే వళ్ళు బాగలేనిదానివి' అని వారించాడు

శారద లేచేసరికి ఆరుగంటలైంది అప్పటికే ఆనందరావు వెళ్ళిపోయాడు

3

ప్రసాదరావుకు ఆస్తికంటే ఊర్లో వున్న పేరు ప్రతిష్ఠలు గొప్పవి అతడు న్యాయాన్ని తూచి మాట్లాడతాడనే ప్రతీతి కూడా వున్నది కానీ ఏ గాలి కొచ్చాడ, ఏ ఎండ కాగొడుగు ఎత్తలేకపోవడంవల్ల ప్రసాదరావు జీవితంలో తానందుకోవలసిన ఉన్నతోన్నత శిఖరాల్ని అందుకోలేకపోయాడు

ప్రసాదరావుకు అల్లునిపైన ప్రేమ లేకపోలేదు కానీ ఆ ప్రేమ అంతర్గతమైనది భార్య నిండుగర్భంతో వుండగా భర్త దేశయాత్రలు వెళ్ళడం ఆ వృద్ధునికి నచ్చలేదు తనకు నచ్చని విషయాన్ని నిర్మొగమాటంగా అతడు ఆనందరావుతో చెప్పేవాడు

అసలు ఆనందరావు తాను యిల్లరికముండవలసి వస్తుందనుకోలేదు స్త్రీధనంపై ఆధారపడి బ్రతకడమంటే అతనికి మొదట్లో జుగుప్స కలిగింది కానీ విధి బలీయం శారద తన మేనత్త కూతురు మేనత్త చనిపోతూ శారదను ఆనందరావుకే యిచ్చి పెండ్లిచేసి అతణ్ణి తెచ్చి యింట్లో వుంచుకోవాలని తన ఆఖరు కోర్కెను వెలిబుచ్చింది

ఈ ఆఖరు కోర్కెలెంత బలవత్తరమైనవో మరి? ఇవి కుటుంబాల్ని నిలబెట్టాయి వివాహాలను చేస్తున్నాయి తాజ్మహళ్లను నిర్మిస్తున్నాయి

శారద భర్తను ప్రాణాధికంగా భావించింది కానీ భర్తపై తనకు గల అవ్యాజానురాగ సముద్రానికి చెలియలికట్ట ఎక్కడ వున్నదో ఆమె ఆలోచించలేదు ఆలోచించినా ఆనందరావుకు తెలియదు

'నాలుగు గంటల బండికే సిద్ధంగా వుండు' అని తానన్న మాటను నిర్లక్ష్యించి శారద ఏమీ ఎరుగనట్టు నిద్రపోతుంటే ఆనందరావు వెళ్ళిపోక మరేం చేస్తాడు? తెల్లవారిన తరువాత భార్యకెలా ముఖం చూపించగలుగుతాడు?

శారద లేచి నిలబడలేకపోయింది ఏదో ఒక మహత్తరమైన శక్తి ఆమెలో నుంచి తొలగిపోయింది ప్రసాదరావు డాక్టర్ని పిలిపించాడు బలహీనతఅన్నాడు డాక్టరు "నిన్నలేని బలహీనత నేడెట్లా వచ్చింది?" అని ప్రసాదరావు ఆశ్చర్యపడ్డాడు

ఇంట్లో ఆడదిక్కు లేకపోవడంవల్ల ప్రసాదరావు కుమార్తెని హాస్పిటల్లో చేర్చాడు శారద సుఖంగా ప్రసవించింది ఆనందబాష్పాల్ని అరికట్టుకోలేని దుర్బలుడైన ప్రసాదరావు "తల్లీ, బిడ్డ యిద్దరూ క్షేమంగా వున్నారు. అంతేచాలమ్మా నాకు" అన్నాడు గద్గదికమైన కంఠంతో,

"ఉండి ఏం ప్రయోజనం నాన్నా" అన్నది శారద ముఖాన్ని రెండు చేతులతో మూసుకుంటూ ప్రసాదరావు బయటికి వెళ్ళిపోయాడు

నాలుగైదు నెలల తరువాత ఒక నాడు ప్రసాదరావు హాల్లో కూచొని వుండగా రాధాపతి 'నమస్కారమండీ' అంటూ లోపలికి వచ్చాడు

ప్రసాదరావు "రారా! ఈ మధ్య నువ్వు కూడా ఎక్కడికో పరారై పోయినట్టు విన్నాను" అన్నాడు చిరునవ్వుతో

వంటింట్లో నుంచి వచ్చిన శారద 'కూర్చోండన్నయ్యా' అని రాధాపతికి మర్యాద చేసింది

"బ్రహ్మోత్సవానికి తిరుపతి వెళ్ళా నండీ" అన్నాడు రాధాపతి

"ఐతే వెంకటేశ్వరస్వామిని దర్శించు కొన్నానన్న మాట" అన్నాడు ప్రసాదరావు రాధాపతి "ఒక్క వెంకటేశ్వరుణ్ణే కాదండీ మన ఆనందరావుని కూడా దర్శించాను" అన్నాడు గంభీరంగా.

"ఎక్కడ?"

ఈ ప్రశ్నను ప్రసాదరావూ, శారదా యిద్దరూ అడిగారు కానీ ఎవరికంటే ఎవరు ముందుగా అడిగారో, ఎవరు ఎక్కువ ఉద్వేగంగా అడిగారో చెప్పలేం

విషయమంతా త్వరగా చెప్పేసి తన కా ఘట్టంలోగల ప్రాముఖ్యతని పోగొట్టుకో డానికి రాధాపతి కొంతమాత్రమూ యిష్టం లేదు బయల్దేరడంనుంచీ రైలు ప్రయాణాల్లోగల ఇబ్బందులు, హోటలుభోజనమంటే తనకు గల అసహ్యము, చిత్తూరు జిల్లాలో మాట్లాడే విలక్షణమైన భాష ఇవన్నీ అతని ప్రసంగవిషయాలై పోయాయి. రాధాపతిలక్షణమే యింతే అతనికి లేని ఆస్తిపాస్తులకంటే వున్న ఆత్మ విశ్వాసంమాత్రం కొండంత వేదిక లెక్కి తను ఉపన్యసిస్తుంటే శ్రోతలు శిలలై పోతారట! తన కవిత్వం యిదివరకూ మాన వులకు తెలియని సృష్టి రహస్యాలను వెద జల్లుతుందట!

కడపటికి ప్రసాదరావు కలుగజేసుకోక తప్పలేదు 'రాధాపతీ! నీ యాత్ర చరిత్రం మా కనవసరం ఆనందరావు ఎక్కడున్నాడు? ఏంచేస్తున్నాడు?"

"ఆనందరావును నేను కలుసుకొన్నది తిరుపతికి కాళహస్తికి మధ్య" అని రాధాపతి యిద్దరి ముఖమూ ఒకసారి చూశాడు ఈసారి ప్రసాదరావుకు కోపమే వచ్చింది.

"మధ్య అంటే ఎక్కడయ్యా?"

రాధాపతి ఇక లాభం లేదనుకొని అంతా

చెప్పేశాడు "తిరుపతినుంచీ తిరిగి వస్తున్నాను బస్సులో ఆ బస్సు కాళహస్తిలో నిలచిపోయింది అప్పటికింకా తెల్లవారలేదు నేను బాగా అలిసిపోయి వుండడం వల్ల సీటు కొనుక్కొని నిద్రపోతున్నాను అంతవరకూ ఏమూల వున్నాడో ఏమో? ఆనందరావు నన్ను గుర్తించి తట్టి లేపాడు

"ఎలా వున్నారన్నా?" అన్నది శారద

ఉచ్ఛ్వాస, నిశ్వాసాలేలాగయితే అప్రయత్నంగా జరుగుతాయో అదేవిధంగా వెలువడిందా ప్రశ్న

"పూర్తిగా చిక్కిపోలేదు కానీ ఆ స్థితికి వచ్చేందుకు ఇంకెంతో కాలమో పట్టదు

"ఇన్ని దినాలెక్కడున్నావ్? ఇప్పుడెక్కడికి పోతున్నావ్?" అని అడిగాను. కాళహస్తి డెప్యూటీ తాశీల్దారు ఆఫీసులో క్లర్కుగా వున్నాడట ఏదో పనిగా తిరుపతి వచ్చి వెళ్తున్నట్టు చెప్పాడు"

శారద పైట చెరగుతో కన్నీటిని ఒత్తుకుంటూ "ఎక్కడ భోంచేస్తున్నారట?" అని ప్రశ్నించింది

"హోటలుభోజనం సరిపడదుగా వాడికి స్వయంపాకమేనట"

శారద ముఖాన్ని వారగా త్రిప్పుకొని "వారు వంటచేసుకోడానికి నేనేం చచ్చిపోయానా?" అన్నది ఏడుస్తూ

ప్రసాదరావుకు కుమార్తె ఏడవడం ఏమాత్రమూ యిష్టంలేదు ఇంక కొన్నాళ్ళు అవపడితే ఆనందరావు తనంతట తనే బుద్ధి తెచ్చుకొంటాడని ఆయన విశ్వాసం "నువ్విలా ఏడవడానికి నేను చచ్చిపోయానా శారదా?" అంటూ ప్రసాదరావు చరచరా లేచి వెళ్ళిపోయాడు

కమలమాత్రం అక్కతో కలిసి తనూ ఏడవసాగింది ఐతే ఆమె ఏడ్చింది బావ కష్టపడుతున్నాడని కాదు, అక్క ఏడుస్తున్నదని!

రాధాపతి చాలాసేపు అలాగే కూర్చొని వుండి ఎంతసేపటికీ అక్కాచెల్లెళ్ళ ఏడుపు తెమలకపోవడంచూచి ఆనందరావు అడ్రసు వ్రాసి యిచ్చి వెళ్ళిపోయాడు

ఆకాశంలో గాలి పటాలెగిరినట్లు ఆనాటినుంచీ ఆనందరావుకు జాబులు గాలిలో రాసాగాయి

శారద తన భర్తకు జాబులు వ్రాయడం ప్రసాదరావుకు తెలియదనుకొన్నది ఆయనా తెలియనట్లు నటించాడు

మూడు దీర్ఘమైన నెలలు శారద నిరీక్షణలో గడిపింది తరువాత ఒకనాడు తన హృదయాన్నంతో చిక్కబట్టుకొని "నేనే అక్కడికి వెళ్తాను నాన్నా" అన్నది

ప్రసాదరావు తల ఎత్తి కుమార్తెని చూచాడు ఆమె తన నిక్షంగా ఏదో అడగబోతుందని ఆలోకజ్ఞుడు పదిదినాల నుంచీ అనుమానిస్తున్నాడు ఆమె తన దగ్గరికి వస్తుంది ఏదో మాట్లాడబోతుంది నోరు పెగలదు వెళ్ళిపోతుంది కడకు ధైర్యం చేసి ఈనాటికి, తానే భర్త దగ్గరికి ఎందుకు వెళ్ళకూడదని ప్రశ్నించింది

"అతడే వస్తాడు శారదా, తప్పక వస్తాడు" అని ప్రసాదరావు తన పనిలో లీనమైపోయాడు

పది రోజుల తరువాత ప్రసాదరావు ఏదో సభ జరుగుతుందని మదరాసు వెళ్ళి నాల్గు దినాలకు వచ్చాడు ఇంట్లో కమల కనపడలేదు "ఊరునుంచి రామనాథం వచ్చి వెళ్ళాడు నాన్నా కమల పిన్నిదగ్గరకు పోవాలని ఒకటే మంకు పట్టు పట్టింది వాడితో కూడా పంపించాను" అన్నది శారద

ప్రసాదరావు రెండు క్షణాల పాటు స్తంభితుడై నిలచిపోయాడు కానీ అతడాగే అప్రతిభుడై నిలచిపోవడం కమలను తనమాట లేందే వూరికి పంపించినందుకు కాదు ఆగా పంపించడానికి వెనుక ఏదో ఆంతర్యం వున్నదని!

ఆ క్షణం నుంచీ ప్రసాదరావు శారదని కాపలా కాయసాగాడు

4

రైలు కాళహస్తి స్టేషనులో ఆగింది ఆనందరావు ప్రతి క్యారేజీ వేయికండ్లతో గాలించేస్తూ ముందుకు పోతున్నాడు స్త్రీల కంపార్టుమెంటులోనుంచీ శారద దిగింది బిడ్డను పొత్తిలిలో వుంచుకొని

శారద ఆనందరావును చూచింది అతడూ ఆమెను చూచాడు జట్కాను పిలిచాడు బిడ్డను చేతికి తీసుకొన్నాడు శారద జట్కా ఎక్కింది అతడూ ఎక్కి కూచొన్నాడు ఆనందరావు హృదయంలో ఏదో ఒక అలజడి రైలు యింజన్‌లో వుండలేక పైకి వచ్చే ఆవిరివలే పైకి విజృంభిస్తున్నది ఆవుద్వేగానికి గుండె బ్రద్దలైపోతుందేమో ననుకొన్నాడు ఆనందరావు

శారద ముఖం శరచ్చంద్రబింబంవలే మనోహరంగా వున్నది ఆనందరావు మున్నెన్నడూ శారద అంతటి తేజోరాశి అని గుర్తించలేకపోయాడు ఐతే వియోగం సత్యాన్ని గుర్తించడానికి తోడ్పడుతుందా?

జట్కా యింటిముందు నిలిచింది దంపతులు లోపలికి వెళ్ళారు ఆనందరావు ఇక భరించలేకపోయాడు శారద ఇతఃపరం వెరుగనని తన్నే నమ్ముకొన్నది అడుగడుగునా ఇన్ఫీరియారిటీ కాంప్లెక్సుతో కుమిలిపోతూ తాను తనజీవితాన్నే గాకుండా శారద బ్రతుకును కూడా దుర్భరం చేశాడు నిష్కృతి వున్నదా తనకు?

శారద తానేమన్నా సహించింది బాధలన్నింటినీ కన్నీరు నించకుండా భరించింది వేయికొంగడాలతో వెదికినా ఆమెలో లోపం కనపడదు పరిస్థితులెంత వ్యతిరేకించినా సరే ఆమె తన కర్తవ్యాన్ని నెరవేర్చింది నేడు తన ఎదుట కించిత్ కళంకమైనా లేని దేవతాస్వరూపిణివలె నిలబడి వున్నది

అవును శారద దివ్యమూర్తి! తాను అల్పుడు! ఆనందరావు నేత్రయుగళంనుంచీ గంగా యమునలు ప్రవహించాయి అతడు మేను మరచి శారదను కౌగిలించుకొన్నాడు "శారదా! నేను నీచుణ్ణి నువ్వు దేవతవు నన్ను క్షమించు ఇక నేను నీ మాట జవదాటను"

శారద వెక్కి వెక్కి ఏడ్చింది నవ్వేప్పటికన్నా ఏడ్చేప్పుడు, సంతోషించేప్పటికన్నా దుఃఖించేప్పుడు మానవులు పవిత్రతకు దగ్గరగా వుంటారేమో?

వీధి గుమ్మంలో ఎవరో వస్తున్నట్లు అలికిడయ్యింది అవాక్కులైవున్న దంపతులు తల ఎత్తి చూచారు ప్రసాదరావు!

రాత్రి భోజనానంతరం ఆనందరావు శారదనడిగాడు "ఐతే మీ నాన్నగారు నీకు తెలియకుండానే నిన్ను వెంటాడారన్నమాట"

శారద దైన్యంగా అతణ్ణిచూస్తూ "ఆ ముసలాయనమీద మీకిసుమంతైనా సానుభూతి లేదేమండీ" అన్నది

ఆనందరావు తల దించుకొన్నాడు తరువాత కొంతసేపటికి "నువ్వు, మీ నాన్న, మీ చెల్లెలు మీరంతా ఏదో వేరే లోకానికి చెందినవాళ్ళుగా వున్నారు శారదా!" అన్నాడు ఆమె ముంగురుల్ని సరిచేస్తూ

'మరి మీ కుమారుడేలోకానికి చెందినవాడు?' అన్నది శారద నవ్వుతూ ఉయ్యాల్లోవున్న బిడ్డను చూపించి

ఆ మరునాడు తెల్లవారి తొమ్మిదిగంటలకు ప్రసాదరావు హాల్లో కూచొని కూతుర్ని, అల్లుణ్ణి పిలిచాడు రెండుమూడు నిమిషాలు మౌనంగా వుండి తరువాత

(34-వ పేజీ చూడండి)

నికోష్యం

శ్రీ రావూరి భరద్వాజ

సీతాపతి • ఎక్కడికెళ్ళావే తలుపు గొళ్ళెం బెట్టి ? కొంపలో ఎవడన్నా జొర బడితే ? అసలు కాలం ఎట్లావుంది? ఇన్నేళ్ళొచ్చినా ఇంటిమీద శ్రద్ధలేకపోతే ఎట్లా ? ఇదేమిటే మెడక్రింద తెల్లగా

చిట్టి నాన్నోవ్ మరే, వాళ్ళ అనసూయక్కాయ్ లేదూ ? వాళ్ళింటికి పేరంటాని కెళ్ళామ్ నాన్నా

సీతా ఇప్పుడు పేరంటమేమిటి ? ఏం వాళ్ళింట్లో దేముడికి పెట్టుకొన్నారా ఏమిటి ?

సూరమ్మ దేముడూ గాదు, నా శ్రాద్ధమూగాదు అనసూయ మొన్న ప్రసవించిందిగా ఇవ్వాళ బారసాల చేసుకొన్నారు అల్లుడేమో బస్తీనుంచి వొస్తూ వొస్తూ కాయలూ గట్రా పట్టుకొచ్చాడు గావును, వూళ్ళో అందర్నీ పేరంటానికి పిలిచారు

సీతా అనసూయంటే ఆగుంటూరిచ్చిన పిల్లగాదూ

సూర మరే

చిట్టి నాన్నోవ్ అరటికాయలూ నారింజకాయలూ మరీ అవేంకాయలమ్మా ఎర్రగా గుండ్రంగా ఏంటమ్మా అవీ ?

సూర. ఆపిలుపండ్లు .

సీతా • ఛ ఛ యాపిల్సు అవును తెస్తాడు ఎందుకు తీసుకురాడూ ? అతనికెక్కడో మంచి వుద్యోగమట కాదూ ? మొన్న కనకయ్యే కనిపించి ఏదో మాటవరసగా చెప్పాడు అల్లుడికి నూటపాతిక రూపాయల జీతమని

సూర ఇంకేం ? భార్యాభర్తా యిద్దరూ నూటపాతిక, ఇద్దరకూ చక్కగా సరిపోతాయి పైగా పొలమూ పాడునూ వుందల్లే వుంది ఆ యింటినీ పొలాన్నీ కనిపెట్టుకొని తల్లి వూళ్ళోనే వుంటుంది మహాచక్కగా వుండేది మొన్నపోయిన శివరాత్రికి రెండేళ్లు వెళ్ళి మూడో ఏడు జొరబడుతుంది, ఇందిర పెళ్ళయి దాని రాత సరిగ్గా వున్నట్లయితే, ఇప్పటికి దాని కడుపున కాయ కాయవలసింది గాదూ ?

చిట్టి అక్కయ్యకా ? అమ్మో అమ్మోవ్ ! అక్కయ్యగ్గూడా బుల్లి అబ్బాయి పుడతాడంటే ?

సూర ఆఁ ! పుట్టినట్టేవుంది దానిరాత చూస్తే .

చిట్టి అక్కయ్యగ్గూడా బుల్లిబ్బాయి పుడితే, ఎప్పుడూ నేనే ఎత్తుకొంటాను. నేనే కాళ్ళమీద పడుకోబెట్టి లాలపోస్తాను మా రీ మరమరాలు తిమ్మిరిబిళ్ళలూ కొనుక్కొని, నేనూ, బుల్లోడు ఇద్దరం తింటాం వాళ్ళ సీతాం ఏడిసిగింజుకుచచ్చినా చీమ తలకాయంతైనా పెట్టను మొన్న అది లక్కువెక్క కొనుక్కొని నాకు పెట్టిందెట్లా ?

సూర బుద్ధులు భూములేలుతుంటే రాతగాడిదలు కాస్తున్నదట సరేగానీ ఇదిగో మిమ్మల్నే ఆ యబ్బాయి సంగతేమయినా తెలిసిందటండీ ?

సీతాపతి ఏం తెలుస్తుంది ? ఎక్కడున్నాడని తెలుస్తుంది ?

సూర ఆ వూరివాళ్ళను కనుక్కోక పొయ్యారూ ఏమన్నా ఆచూకీ తెలిసేదేమో ?

సీతా ఊరివాళ్ళనేం కర్మం మొన్న వెళ్ళినప్పుడు అతని స్నేహితుల్నీ బంధువుల్నీ గూడా కనుక్కొన్నాను

సూర ఏమన్నారేమిటి ?

సీతా అసలు ఉనికి వుంటేనా ఏమన్నా అనటానికైనా చెయ్యటానికైనా ? నాలుగైదు నెలల క్రిందట వచ్చి పొయ్యాడుట ఎక్కడో ఉద్యోగంకోసం ప్రయత్నం చేస్తున్నాడుటా అదేమో దొరికేట్టుగానే వున్నదిటా. అట్లాగని తమతో అన్నాడని అన్నారు

(36-వ పేజీ చూడండి)

ఇతగాడు గుంటూర్లో వుంటున్నాడు గావును

చిట్టి అమ్మా ! నాగ్గూడా వొక తళుకు టోపీ కుట్టించవే ?

సీతా తళుకుటోపీ ఏమిటే ? టోపీ ఏమిటే చిట్టాం ?

చిట్టి అదిగాదు నాన్నా ! గుండ్రంగా నల్లగా వుంటుంది దాన్నిండా మెరుపు మెరుపులుగా పూలు

సూరమ్మ ఆఁ ఇదండీ ! ఆ యబ్బాయి వొస్తూ వొస్తూ కొడుక్కు చిన్న జరీటోపీ కుట్టించుకొచ్చాడు

సీతాపతి ఓహో అది నీ కెందుకే ? ఛీఛీ అది పెద్దవాళ్లు పెట్టుకోగూడదమ్మా నువ్వు పెట్టుకుంటే - నలుగురూ నవ్వరూ ?

చిట్టి మరి వాళ్ళ బుల్లోడు పెట్టుకోలా ?

సూరమ్మ చిన్నపిల్లలు పెట్టుకోవచ్చులేవమ్మా మహాతల్లీ, మరీ నీవన్నీ ఆడీలు నీ ప్లీడరు కోతలకు సమాధానాలు చెప్పలేక చస్తున్నానే ముందు

చిట్టి నాన్నా మనగ్గూడా వొక బుల్లోడుంటే, మనింట్లోగూడా అటువంటి టోపీ వుంటుందా నాన్నా

సీతా ఓసి నీ ఆలోచన అద్దాన్నంగానూ ఏం ? ఆ టోపీ అంతబాగుందా ఏమిటే చిట్టీ ?

సూరమ్మ ' ఎందుకుండేది గాదమ్మా

అపశ్రుతులు

(15-వ పేజీ తరువాయి)

"సరె, అవి అసలు కిటుకులే అనుకో, మనం భారీ ఎత్తున పీటిని సమర్థిస్తేనే గాని సమాజంలో స్త్రీకి గౌరవం దక్కదు" అన్నాడు జగన్నాథం

"ఒక మాట చెబుతాను విను జగన్నాథ్ మనం అంతఃకలహాలతో కొట్టుకచచ్చే ప్పుడు మహమ్మదీయులు దండెత్తి మన్ని పూర్తిగా నాశనం చేసేశారు తర్వాత మొగలాయిలని అంతంచేసి ఆంగ్లేయులు మన సైతికశక్తినే అణచేశారు వేదకాలం నించీ మనదేశంలో ఆచరణలో వున్న సమాజజీవితం, నీతి నియమాలూ మెల్ల మెల్లగా సడలిపోయాయి పూర్తిగా మతం మారిపోయాం ఆర్థికంగా బీదలమై, సైతికంగా మూర్ఖులమై, సమదృష్టి లేక సమాజం యొక్క అస లర్థాన్ని మరచిపోయాం అలాంటి సమాజాన్ని ఉద్ధరించడానికి మొదట మనం వేరుపురుగుల్ని అంతమొందిస్తేగాని, మన సమాజవృత్తం వర్తిల్లదు"

జగన్నాథం మాటాడలేదు కంపార్ట్‌మెంట్‌లో పెద్దమనుషులు పత్రికలు చదువుకొంటున్నారు చిన్నపిల్లలు కిటికీల్లోంచి తిరుగుతున్న భూమిని చూసి చప్పట్లు కొట్టుకొంటున్నారు ఆ చివర కూచున్న యిద్దరమ్మాయిలు పీళ్ళ దేశోద్ధారక వుపన్యాసాలు వింటూ, వీళ్ళకి వినిపించకండా వెటకారిస్తున్నారు

రైలు పొగలు కక్కుకొంటూ పోతోంది తుని వచ్చింది స్నేహితులిద్దరూ దిగి 'టీ' తీసుకొన్నారు రైలు కదలింది సామర్లకోటగూడ దాటింది రాజమండ్రి వస్తోంది బుచ్చిమనస్సు మళ్ళా కలతచెందింది ఇల్లు చేరుకోగానే సరికి ఎదురుగా జానకి వస్తుంది ఆ అమాయకదృష్టి, జాలిగొలిపే పెదవులు, రాళ్ళని సయితం కరిగించే మాటలు—తలపుకు వచ్చే సరికల్లా కళ్ళనీళ్లు తిరుగుతున్నాయి

కబోర్లాల్ కట్టుతున్నాడు జగన్నాథం గమ్యస్థానం సమీపించేకొద్దీ జగన్నాథం మనస్సులో ఆనందాలు రేకెత్తుతున్నాయి తిరిగిపోయిన స్మృతిపుటలో గోదావరి పికార్లు, బొమ్మూరుట్రిప్పులు, కాలేజీ స్పోర్ట్స్—అన్నీ జ్ఞాపకం వస్తున్నాయి

సగర్వంగా బండి రాజమండ్రి ప్లాటుఫారంమీద ఆగింది స్నేహితులిద్దరూ బండి దిగారు ఒకరు కొద్దిసేపట్లో రాగలిగే కల్లోలాన్ని తలచుకొని తల్లడిల్లిపోతూంటే, మరొకారు జరిగిన సంగతులని జ్ఞప్తికి తెచ్చుకొని పొంగిపోతున్నారు

స్టేషను అవతలకి వచ్చిం తర్వాత 'రేపు కలుసుకొంటా' నని స్నేహితుణ్ణి అటు పంపించి తన యింటికి బయలుదేరాడు బుచ్చి ఇంతవరకూ ఎవరి దృష్టిలో పడగూడదనుకొంటూ వచ్చాడో ఆ మనిషి కంట్లోనే ముందుగా పడ్డాడు

అరుగుమీద చిరునవ్వు నవ్వుతూ నిలబడ్డ జానకిని చూసి తనూ చిరునవ్వు నవ్వకండా వుండలేకపోయాడు నవ్విన తర్వాత బాగుండదనో ఏమో నోరు విప్పి ఏదో అనబోయాడు—కాని జానకి ప్రశ్న వేయడంతో ఆగిపోయాడు

"పర్యవసానం చెప్పు దెబ్బలేనా?"

ఫట్‌న వచ్చి ఆమాటలు బుచ్చిగుండెల్లో గుచ్చుకొన్నాయి ఊపిరి అందక తికమక పడ్డాడు మరి మాటాడలేదు, లోపలికి చరచర వెళ్లిపోయాడు కాని జానకి వదలేదు వెనకపడింది

"బుచ్చీ! ఈ విషయాల్లో నీ కవిత్వపు మాటలు చెల్లవు' అని నేను ముందే చెప్ప లేదూ? నామాట పెడచెవిని పెట్టి వెళ్లావ్! పర్యవసానం అదే—" అని నవ్వుతూ కొంటూ "పేడనీళ్లు ఎవరు చల్లారు?" అంది.

బుచ్చి నోట మాట లేదు చివరికి ప్రయత్నంమీద అన్నాడు

"జానకి, మనిషిమీద పరిసరాలకి ఎంతో అధికారం వుంది ఆ విషయాల్లో వాడు తాత్కాలికంగా గుడ్డివాడై పోతాడు కాని చివరికి ఎప్పుడో ఒకనాడు వాడికి కనువిప్పు కలుగుతుంది అంతవరకు మనకు కావలసింది ఓర్పు, ధైర్యం"

[ఇంకావుంది]



విశ్వాసము ★

మహీధర నళినీమోహనరావు

ఊరికి క్రోసెడుదూరములోన
ఉన్నది ఆకసమంటు కొండ—
కొండపక్కనే కోటయకాపు
గొడ్లు మేపుకుంటున్నాడు
ఆరోజున నీరెండలవేళ
దూరాన్నెదో కుక్కోనక్కో
కూసినట్లుగా శబ్దం ఒక్కటి
కోటయకాపుకి వినవచ్చింది
తలపైకెత్తి చుట్టుపక్కల
కలయగ జూచె డదియేమోనని-
కదిలించేదో పొదలో-గమ్మున
కఱికుక్కొక్కటి కనిపించింది.
కుక్కవాలకం చూచేసరికి
అక్కడ అదియేం చేస్తున్నాదో
చూడాలనుకొని చేతులుకఱ్ఱను
ఆడిస్తూ అటువైపు సాగెను.
మెడలో తెల్లని పటకాచూస్తే
పెంపుడు కుక్కని తేలింది

బక్కచిక్కిన డొక్కనుచూచి
పెంపుడు కుక్కనుకోడం ఎట్లా?
కాటుక కన్నుల నీరుగార్చుచు
కడు దైన్యము నెమ్మోమున
గూర్చుచు
మెడవాల్చిన కుక్కను గనుసరికి
కోటయకాపుకి జాలేసింది
కాపునుచూచీ చూడక కుక్క
ముఖముతిప్పి ముందడుగేసింది-
దానివెనుకనే రాయీరప్పా
దాటుచు కోటయ నడువజొచ్చెను
వచ్చి వచ్చి యొక కొండమలు
పులో,
బక్కకుక్క నిలబడి పోయింది-
కోటయకాపు ముందుకు చూచి
నిశ్చేష్టుండయి నిలిచిపోయెను
నింగినిడాకే బ్రహ్మాండంబగు
నిట్రంబగు చట్రాతి ప్రక్కగా

చెల్లాచెదరగు నల్లరాళ్ళలో
పడియున్నదొకని యస్థిపంజరము
మూడు మాసముల క్రితమీ
కుక్కను,
తోడుతీసుకొని యొకడీగిరిపై
కెక్కెను పాపము! కాలుజారగా
దిక్కుమాలిన చావుచచ్చెను
తనయజమానుని చావుకు పెంపుడు
శునకం గిలగిల లాడింది-
అప్పటినుండీ తిండీ తిప్పా
అంటక సామిని కొలిచింది
"అయ్యో! పాపం!" అని
యెడుమాటలు
అప్రయత్నముగ కోటయ
పలికెను-
తిన్నయింటి వాసమ్ముల లెక్కిడు
వారు కుక్క కొనగోటికి పోలరు

(ఇంగ్లీషు మాతృకననుసరించి)



(బొమ్మలు వాల్ట్ డిస్నీ ప్రొడక్షన్సు, ఆర్ కె ఓ రేడియోవారి సౌజన్యంతో)

జరిగినకథ :

మాకు బ్రిస్టల్ నగరసమీపంలో ఒక హోటల్ ఉంది ఒకరోజున మా హోటలుకు 'బిల్' అనే సముద్రపుదొంగ తనతోటి దొంగలనుండి తప్పించుకుని పారిపోయివచ్చాడు అతడు మా హోటల్లో ఉన్నాడని మిగతా దొంగలకు తెలిసి, అతన్ని చంపేస్తామని బెదిరించారు అతడు ఆ బెదిరింపుకే భయపడి చనిపోయాడు అతని పెట్టెలోనే మాకు కాంచనద్వీపపటం దొరికింది ఆపటాన్ని మా డాక్టరుగారికి, జమీందారుగారికి చూపాను వెంటనే అక్కడి ధననిక్షేపాలు సంపాదించే ఆశతో అక్కడికి ప్రయాణమయ్యాము జమీందారుగారొక ఓడను సిద్ధం చేశారు స్మాలెట్ అనే అతన్ని కెప్టెనుగాను, లాంగ్ జాన్ సిల్వర్ అనే వాణ్ణి వంటవాడుగాను కుదిర్చారు సిల్వర్ అసలు సముద్రపు దొంగల్లో వాడే అయినందున, మిగతా కళాసులందరితో కలిసి మమ్మల్ని చంపడానికి పెద్దకుట్ర పన్నాడు ఆకుట్ర నెదుర్కోటానికి మేము ఎదురు సన్నాహాలు చేసుకున్నాం ఇంతలో కాంచనద్వీపం చేరాము . ద్వీపంలో నేను ఒంటరిగా తిరుగుతుండగా బెన్ గన్ అనే అడవిమనిషి కనిపించాడు తన్ను తిరిగి ఇంగ్లండుకు ఓడలో తీసుకుపోయేట్లయితే గుప్తధనమంతా మాకిచ్చేస్తానన్నాడు నేను నామిత్రులతో ఈ విషయం మాట్లాడతానని వాగ్దానం చేశాను ఈలోగా నా మిత్రులు అవసరమైన సామగ్రి అంతటితోను ఓడను వదిలి ద్వీపంలోవున్న కుట్టికోటను ఆక్రమించుకున్నారు నేను అనేక సాహసకృత్యాల అనంతరం ఓడను తిరుగుబాటుదారులనుండి తప్పించి ఒక సురక్షిత స్థలంలో దాచాను చివరకు శత్రువులచేతిలో చిక్కాను

28 మళ్లీ నల్లచుక్క.

కుట్టికోట ఆవరణలో సముద్రపు దొంగలు సమావేశమై రహస్యచర్చలు చేస్తున్నారు. కొంతసేపటికి వాళ్లలో ఒకడు లోపలికి వచ్చి కాగడా కావాలన్నాడు. తీసుకుపొమ్మన్నాడు సిల్వర్. మేమిద్దరం చీకట్లో మిగిలాము

దొంగలు ఏం చేస్తున్నారో చూడాలని పించింది గోడవద్దకు వెళ్లి కన్నంగుండా తొంగిచూశాను. కంచెదగ్గిరగా అందరూ గుమిగూడి వున్నారు. మధ్యలో ఒకడు కూర్చుని చేతులో ఒక పుస్తకం పట్టుకున్నాడు వాడిపక్కన మరొకడు కాగడా పట్టుకుని వెలుగు చూపిస్తున్నాడు. మిగతావాళ్లు వంగుని చూస్తున్నారు. రెండు నిమిషాల తరవాత లేచి అంతా కుట్టికోటకేసి రాసాగారు నేను ఏమీ ఎరగనట్టు గది మధ్యలోవున్న కర్రల బల్లపక్కన కూర్చున్నాను

బిలబిల మంటూ కళాసీలు లోనికి వచ్చారు. సిల్వర్ను చూస్తూ నుంచున్నారు

"ఏం సందేహిస్తారేం? ఏ మాలోచించుకున్నారు? చెప్పేదేదో వెంటనే కక్కండి," అన్నాడు సిల్వర్ నిర్లక్ష్యంగా

కళాసీలు తమలో ఒకణ్ణి ముందుకు నెట్టారు. వాడు సిల్వర్కు గజందూరంలోనే జంకుతూ ఆగాడు

"మింగెయ్యనులే, ఏమిటీ సంగతి?"

కళాసీ సిల్వర్ను ఇంకా సమీపించి, తన కుడిచేతి గుప్పిలిని సిల్వర్ ఎడమచేతి గుప్పిలిలో ఉంచి, వెనక్కి వచ్చేశాడు సిల్వర్ తన గుప్పిలి తెరిచి చూసి, లేచాడు

"తస్సదియ్య, నల్లచుక్క! అవును, నేనూ అదే అనుకున్నాను మీ కీ కాగితం ఎక్కడ దొరికింది? అరె! బైబిల్లోనుంచి ఈ కాగితం చింపారా? ఓరి వెధవాయల్లారా, పవిత్ర గ్రంథాన్ని చింపవచ్చునట్రా?"

"నేను వద్దంటున్నా డిక్ చింపాడు," అని మోర్గన్ గొణిగాడు

"డిక్! క్షమించమని ప్రార్థన చేసుకో..."

అనువాదం: శ్రీ నండూరి రామమోహనరావు



'తప్పదియ్యి నల్లచుక్క! అవును నేనూ అదే అనుకున్నాను

"సిల్వర్! మేమంతా కలిసి చర్చించి నీకు నల్లచుక్క ఇచ్చాము అది తిప్పిచూడు, ఏమి రాసి వుందో, తరవాత మాట్లాడుదువు గాని," అన్నాడు పిల్లికళ్ల కళాసీ ఒకడు

"బాగా చెప్పావు జార్జ్! నువ్వు వ్యవహారాలు నడపటంలో దిట్టమైనవాడివి తప్పదియ్యి నల్లచుక్కను చూడమని నాకు ఆజ్ఞాపిస్తున్నావు కదూ? చూస్తాను 'నిన్ను తొలగించాము'—అంతేనా? సరే ఎవరిదో గాని ముత్యాలలాగావుంది దస్తూరి నీదేనా జార్జ్? సరే ఇంకేం తప్పదియ్యి గొప్పవాడివైపోతున్నావే? ఫరవాలేదు నువ్వే కెప్టెన్ వౌతావు నా తరవాత కాస్త ఆ కాగడా అందించరా, పైప్ ఆరిపోయింది"

"సిల్వర్!" అన్నాడు ఎర్రికళ్ల జార్జి "నువ్వు మమ్మల్ని బుట్టలో వేసుకుందామనుకుంటున్నావేమో యింకా? నువ్వు తమాషామనిషివే గాని, ఇప్పుడు నీ పప్పులేం ఉడకవు రా, వోటింగు ప్రారంభిద్దాం"

"వోటింగా? తొందరలేదులే దానికి ఇంకా నేను మీ కెప్టెన్ నే మీకు కళాసీల నియమాలు, హక్కులు తెలుసని ఇందాక అన్నారు తెలియవని ఇప్పుడు ఋజువవుతోంది ఎందుకంటే ముందు నన్ను ఎందుకు తొలగిస్తున్నారో చెప్పనిదే నేను తొలగి పోను అందాకా ఈ నల్లచుక్క గడ్డిముక్కతో సమానం," అని సిల్వర్ చెప్పాడు

"ఓ నీకు కారణాలు కావాలా సిల్వర్? అయితే విను," అన్నాడు జార్జి "మన సిబ్బందిలో ఇంతమంది చచ్చిపోయారంటే, మన కుట్రఅంతా నాశనమైంది అంటే దానికి నువ్వే కారణం రెండు శత్రువులు ఈ మట్టికోటనుండి దాటి పోతుంటే వాళ్ల నెదిరించనివ్వలేదు మూడు పోనీ తరవాత నైనా వాళ్ళని ముట్టడించుదామనుకుంటే అదీ వద్దన్నావు నువ్వు నాలుగు ఈ కుర్రాడు జిమ్ మనచేతిలో చిక్కాడు వాణ్ణికూడా చంపనివ్వలేదు నువ్వు ఈ నాలుగు కారణాలకీ ఏం జవాబు చెబుతావో చెప్పుకో"


"ఇంతేనా ఇంకేమైనా వున్నాయా?"

"ఇప్పటికి వీటికి సంజాయిషీ ఇద్దా తరవాత కావలిస్తే చెప్తానింకా"

"జార్జ్! వరసన అన్నిటికీ సమాధాన మిసాను విను ఒకటి ఇంతమందీ చచ్చారంటే నావల్లనే నన్నావు మొదట్లో నే చెప్పింది మీకు జ్ఞాపకముందిగా? నే చెప్పినట్టు చేస్తే ఇవ్వాళ రాత్రికల్లా బంగారమంతా తవ్వి తీసివుండేవాళ్లం ఒక్కమనిషి కూడా బీరు పోకుండా అందరం హిస్పానియోలాలో తెరచాపలెత్తి బయలుదేరివుండేవాళ్లం అయితే నేను చెప్పిన మాటకు వ్యతిరేకించిం దెవరు? జాబ్ ఆండర్సన్, ఇజ్రాయెల్ హాండ్స్, జార్జ్ వీళ్లూ నన్ను కాదని కివేసింది నేనేం చెయ్యగలను, ఇప్పుడు తప్పంతా నా మీదికి తోసివేస్తే"

సిల్వర్ ఆగి స్నేహితులవంక పరకాయించి చూశాడు అతడు చెప్పినదాంట్లో అసంబద్ధమేమీ లేదు వాళ్లు ఒప్పుకుంటున్నట్లే కనిపించారు

"మొదటిఫిర్యాదు అయింది నాలుగోఫిర్యాదు ఏమిటి? ఈ కుర్రాణ్ణి ఎందుకు చంపలేదని ఈ కుర్రాణ్ణి చంపుకుంటే మనకు వచ్చే లాభమేమిటి? ఇతడు మనదగ్గిర ఉన్నాడని తెలిస్తే, మనం ఏమాట చెబితే ఆమాట చచ్చినట్టు వింటారు వాళ్లు ఈ కుర్రాడివల్ల మన కెంత లాభం కలగబోతుందో మీరే చూస్తారు ఇక మూడో ఫిర్యాదు వాళ్ల మీద ఎందుకు ముట్టడి చెయ్యలేదని అరుగంటుకింద మీ రే స్థితిలోవున్నారో మర్చిపోయినట్లున్నారు జార్జ్! నీ మొహం పచ్చబడింది, తస్సదియ్య, కాళ్లు చేతులు గిజగిజ బల్లిలాగ కొట్టుకున్నావు నీగుడ్లు తేలిపోతున్నాయి మీలో ప్రతిఒక్కడూ అదే మాదిరిగా ఉన్నాడు డాక్టరు లివ్‌సే వచ్చి మీకు రోజూ వైద్యం చేస్తానని ఒప్పుకున్నాడు ఆయన నిన్న వైద్యం చెయ్యకపోతే అంతా ఈపాటికే గుటుక్కుమని ఉండేవాళ్లు ఆయన ఇంకాస్సేపటిలో వచ్చి మళ్లీ వైద్యంచేస్తాడు అంత మంచిడాక్టరును చంపుకునేటంత తెలివితక్కువ వాళ్లన్నమాట మీరు కూడా



"ఇదిగో ఇందుకు—" అని అరిచాడు సిల్వర్ అతికోపంగా

ఫిర్యాదులకు జవాబులిచ్చాను రెండో ఫిర్యాదు. మట్టికోటలోనుండి వాళ్ళనెందుకు దాటిపోనిచ్చామని దానికికూడా సమాధానం కావాలా జార్జ్?"

"చెప్పు," అన్నాడు జార్జి వంచినతల ఎత్తకుండా.

"ఇదిగో ఇందుకు—" అని అరిచాడు సిల్వర్ అతికోపంగా. జేబులోనుండి ఒక పచ్చకాగితం తీసి నేలకు విసిరికొట్టాడు అది కాంచనద్వీపపటమని వెంటనే గుర్తుపట్టాను.

జార్జి ఆకాగితం తీసుకుని మడతవిప్పి ముందు తెల్లబోయాడు పక్కవాడి కందించాడు వాడి ఆనందం వర్ణించ తరంకాదు. వాడిచేతిలోనుంచి ఇంకోడు, వాడిచేతులోంచి ఇంకోడు లాక్కుని ఆత్రంగా ఆ కాగితాన్ని చూపుల్తో మింగేస్తున్నట్లు చూశారు. "పటంరోయ్ పటం" అని ఒకడు గంతులువేశాడు. సిల్వర్ చేతులోకి పటం ఎలావచ్చిందో నాకర్థంకాలేదు. కాని ఆ కళాసీల ముఖాలు చూడా లిప్పుడు వాళ్లు తమ కళ్ళను తామే నమ్మలేకపోయారు ఎర్ర గుర్తులతోసహా అసలైన కాంచన ద్వీపపటమే అది

జార్జికి సిల్వర్‌మీద ఇంకా విధేయత, విశ్వాసం కుదరలేదు. ఇలా అన్నాడు: "పటం దొరికిందని చంకలు కొట్టుకోనక్కర్లేదు. ఓడ ఏమైందో తెలియదు. ఇక్కడనుంచి బయటపడట మెల్లా?"

సిల్వర్ మొహం కోపంతో జేవురించింది పిడికిలి బిగించి ఊపుతూ అరిచాడు "జార్జ్! నా కనవసరంగా కోపం తెప్పించకు నీతో ద్వంద్వయుద్ధం చెయ్యగలను ఎల్లా బయటపడటమని నన్నడుగుతావేం? నాకేం తెలుసు? నాపథకానికి అడ్డంవచ్చిన నీకూ నీ స్నేహితులకే తెలియాలి ఉహు మీవి మట్టిబుర్రలు. మీకు తెలియదు. దానికీ నేనే ఉపాయం కనిపెట్టాలి "

ఎవ్వడూ నోరెత్తలేదు. సిల్వర్‌ముఖంలోకి చూడలేక అందరూ తికమకపడుతూ మొహాలు వేలాడేసి నుంచున్నారు. సిల్వర్ ప్రారంభించాడు

"తన్నదియ్యి, ఒక్కడికీ నోరెత్తే దమ్ముల్లేవు. ఎల్లా వుంటాయ్? మీరు ఓడను పోగొట్టుకున్నారు. నేను బంగారం సంపాదించిపెట్టాను ఇక మీరేమన్నా ఏడ్చుకోండి నేను రాజీనామా యిచ్చేస్తున్నాను నాదోవన నే పోతాను మీ రింకోణ్ణి ఎన్నుకోండి "

"సిల్వర్! సిల్వర్! నువ్వే కెప్టెన్‌వి. నువ్వే వుండాలి శాశ్వతంగా నువ్వే మాకు కెప్టెన్‌వి" అని అందరూ అరిచారు

"సరే మీరు కోరితే నేను కాదనను. జార్జ్! నువ్వు ఇంకా కొంతకాలం ఆగాలి కెప్టెన్ కావటానికి. అంతేకాదు, నేను పగతీర్చుకునేరకం మనిషిని కాదు గనుక అదృష్టవంతుడివి, బతికిపోయావు అయితే ఈ నల్లచుక్క పారెయ్యవచ్చునా? డిక్! అనవసరంగా నీ బైబిల్ పాడు చేసుకున్నావు "

సిల్వర్ నల్లచుక్కను నాకిచ్చాడు

"జిమ్! ఇదిగో నల్లచుక్క తీసుకో," అన్నాడు. నల్లచుక్కను తీసుకుని చూశాను గుండ్రంగా వున్నది ఒకవైపున బొగ్గుమసి పులమబడింది అయినా బైబిల్‌లోని అచ్చుఅక్షరాలు కనిపిస్తూనే వున్నాయి రెండోపక్కన సిల్వర్‌ను కెప్టెన్‌పదవి నుండి తొలగిస్తున్నట్లు రాయబడి వుంది (ఈ కాగితం ముక్క నాదగ్గిర ఇప్పటికీ వుంది కాని చేత్తో రాసిన అక్షరాలు చెరిగిపోయినాయి)

ఆరాత్రికి ఆ వ్యవహారం అయిపోయింది తరవాత తలొక గ్లాసూ రమ్ దాహంపుచ్చుకున్నారు. తరవాత ఎవళ్లచోటులో వాళ్లు చేరి నిద్రపోయారు సిల్వర్‌కు జార్జిమీద ఇంకా కోపంగానే ఉన్నట్లుంది వాడికి శిక్షగా ఆరాత్రంతా కాపలాకాయవలసిందని ఆజ్ఞాపించాడు ఈమాటు తన నెదిరిస్తే పొడిచి పారేస్తానని బెదిరించాడు.

నన్ను ప్రాణాపాయం నుండి రక్షించినందుకు సిల్వర్‌కు లోలోపలే ధన్యవాదా లర్పిస్తూ పడుకున్నాను. కాని ఎంతసేపటికీ నిద్రపట్టలేదు. సిల్వర్ ఎంత చాకచక్యంగా తన అనుచరుల తిరుగుబాటును అణిచివేశాడో తలుచుకుంటే ఇప్పటికీ నా కాశ్చర్యం కలుగుతుంది. ఆరాత్రి మాత్రం నాకు ఎంతసేపటికీ నమ్మకం కలగలేదు, నేను పూర్తిగా సురక్షితుణ్ణి అయ్యానని. ఏ నిమిషంలో ఎటుపోయి ఎటువస్తుందోనని ఆందోళన చెందుతూ ఎప్పుడో నిద్రలోకి జారాను.

29 డాక్టర్ లివ్సే

తెల్లవార వస్తుండగా నన్నెవరో లేపారు నన్నే కాదు ద్వారంవద్ద కాపలావున్న జార్జితోసహా అందర్నీ లేపారు కంచెకవతల నుంచున్న డాక్టర్ లివ్‌సేగారి కేకలే మమ్మల్ని లేపాయనుకుంటాను డాక్టర్‌గారి కంఠం వినగానే నాకు ప్రాణం లేచి వచ్చింది కాని కొంత భయంకూడా కలగక పోలేదు నేను మిత్రులతో చెప్పకుండా పారిపోయినందుకు మనస్సు ఇంకా కలత పడుతూనేవుంది అందులో శత్రువుల ముఠాలో చేరినట్లు ప్రత్యక్షంగా కనిపిస్తూ ఆయన నే ముఖం పెట్టుకుని చూడగలను?

"డాక్టర్! మీరా? రండి, రండిసార్!" అంటూ సిల్వర్ శత్రుత్వమనేది కలలోగూడ ఎరగనంత ఆప్యాయంగా ఆహ్వానించాడు "చాలా చీకటితో లేచివచ్చారే? జార్జ్! లేచి నుంచుని డాక్టర్‌గారికి సెల్యూట్ చెయ్యి మీ రోగులందరూ కులాసాగానే వున్నారండి సార్! అంతే కాదు మీకో తమాషా చూపిస్తాను రండి త్వరగా

డాక్టరుగారు కంచెదాటి ఆవరణలోకి వచ్చారు సిల్వరు చూపిస్తానన్న తమాషా ఏమిటో నాకు తెలుసు. డాక్టరుగారు లోనికి రాగానే సిల్వర్ నన్ను రెక్క పట్టుకుని ముందుకు తీసికొచ్చాడు

"జిమ్ హాకిన్స్! ఇక్కడా?" అని ఆశ్చర్య పోయారు డాక్టరుగారు

"అవును జిమ్‌హాకిన్సే మీ జిమ్ హాకిన్సే," అన్నాడు సిల్వర్

"సరే, ఆసంగతి తరవాత చూద్దాం ముందు

రోగులను పరీక్ష చెయ్యాలయ్యే," అన్నారు డాక్టరుగారు ఆయన శత్రుమధ్యంలోవున్న సంగతి మరిచిపోయి నట్లే, తనప్రాణం వీరి చేతుల్లో వున్నసంగతి ఎరగనట్లే ప్రవర్తిస్తున్నారు

తలకుకట్టు కట్టుకున్న ఒక కళాసీని పరీక్షించి "నువ్వు బాగానేవున్నావు నీకు నయమయి పోయింది జార్జ్! నీ కెల్లా వుంది? అరె, నీ లివర్ తల్లక్రిందులై నట్టుందే! ఆ మందు పుచ్చుకున్నావా? జార్జి నేనిచ్చిన మందు తాగావా?" అన్నారు లివ్‌సే

"తాగానండి సార్!" అన్నాడు మోర్గన్

"సరి, మంచిది నేను సముద్రపు దొంగల డాక్టర్ని ఊహు, కాదు; ఖైదీల డాక్టర్ని ఎందుకంటే మీలైనంత ఎక్కువమందిని కోర్టులో హాజరుపరిచి ఉరి కొయ్య ఎక్కించాలని నా ఆశయం అందుచేత మీలో ఒకడుకూడా చావకుండా నేను జాగ్రత్త పడాలి" అన్నారు డాక్టరు కొంటెగా నవ్వుతూ

కళాసీలు తెల్ల మొహాలేసి డాక్టరుగారి ఛలోక్తిని చేదుమాత్ర మింగినట్టు మింగారు

"డిక్‌కి జబ్బు ఎక్కువైందండి," అన్నాడొకడు

"అల్లాగా? డిక్! ఏదీ ఇట్రా నోరు తెరు నాలిక చాచు అబ్బ. నీ నాలికచూస్తే ఫ్రెంచివాళ్లుకూడా హడిలిపోతారు వణుకుతున్నా వేం? చలి వుందా?"

"వద్దురా అంటుంటే బైబిల్ కాగితం చింపాడు మరి జ్వరంరాక ఏం చేస్తుంది?" అని గొణుక్కున్నాడు మోర్గన్

"బైబిల్ చింపినందుకు కాదు నేస్తం! గాడిదల్లాగా ప్రవర్తించినందుకు, నమ్మినవాళ్లపై కత్తికట్టి నందుకు ఈ మలేరియా వదలటానికి మీరు ముందు మృత్యువుతో పోరాలాడాలి సరే డిక్! ఇదిగో యీ మందు తాగు," అని డాక్టరుగారు ఒక్కొక్కరికీ మందులు తీసియిచ్చి తాగించారు వీళ్లే నా హత్యలు, లూటీలుచేసే సముద్రపు దొంగలు, అనిపించింది. డాక్టరుగారి ముందు స్కూలుకుర్రాళ్ల లాగ అయి పోయారు హంతకులు అంతా అయిపోయిన తర్వాత లివ్‌సేగారు నావంక చూసి "సిల్వర్! జిమ్‌ని కాస్త బయటికి పంపించు అతనితో మాట్లాడాలి," అన్నారు నిర్లక్ష్యంగా

జార్జి ద్వారంవద్ద నుంచుని మందు చేదుగా వుంది కాబోలు ఖాండ్రించి ఉమ్మేస్తున్నాడు డాక్టరు గారిమాట వినగానే, "వీల్లేదు," అని అరిచాడు

"నోర్ముయ్!" అని గర్జించాడు సిల్వర్ తర వాత డాక్టరుగారితో "సార్ అలాగే నండి జిమ్‌ని అవతలికి తీసుకువెళ్లి మాట్లాడండి మీరు మామీద చూపించిన దయకి కృతజ్ఞులం మీరు మంచివారని తెలుసు కాబట్టే మీరు విషమే యిస్తున్నారో, మందే యిస్తున్నారోకూడా ఆలోచించకుండా యీ సన్నాసి గాళ్లంతా తాగారు హాకిన్స్! నువ్వు ఒట్టేసుకో, డాక్టరుగారితో మాట్లాడి వెనక్కి వస్తానని, పారిపోనని"

నేను తిరిగి వస్తానని ఒట్టేసుకున్నాను

"అయితే సార్, మీరు కంచె అవతల నుంచోండి. జిమ్‌ని నేను తీసుకొస్తాను అతడు కంచె ఇవతలనుండి మీతో మాట్లాడతాడు జమీందారుగారికీ, కెప్టెన్ స్మాలెట్‌గారికీ మా నమస్కారాలు చెప్పండి"

డాక్టరుగారు అవతలకు వెళ్లారు వెంటనే సిల్వరు అనుచరులు అతన్ని నిందించ నారంభించారు. జమీందారుగారి పక్షాన చేరాలని చూస్తున్నాడని, తమ్ము మోసగించాలని ఎత్తు వేస్తున్నాడని దూషించారు. సిల్వర్ అరణ్యమంతా మారుమ్రోగేట్లు హుంకరిస్తూ, "మీరంతా చవటలు వెధవలు, మూర్ఖులు," అని తిట్టాడు ఆ తిట్లవరదకు అనుచరులంతా భయపడి కిమ్మనకుండా నోరు మూసుకున్నారు సిల్వర్ విజయగర్వంతో నా భుజంమీద చెయ్యివేసి బయటికి వచ్చాడు.

డాక్టరుగారు మందులపెట్టె పట్టుకుని కంచె ఆవల నాకోసం నిరీక్షిస్తున్నారు ఆయన్ని సమీపించ గానే సిల్వర్ మెల్లిగా అన్నాడు:

"డాక్టరుగారూ!

జిమ్ హాకిన్స్ చెబుతాడు మీకు నా సంగతి. నా అనుచరుల నందరినీ ఎదిరించి అతని ప్రాణాలు ఎలా రక్షించానో చెబుతాడు మీరు నన్నోకంటితో కనికరించి చూడాలి నేనేమన్నా అపరాధంచేస్తే క్షమించాలి," అన్నాడు సిల్వర్

"ఏం భయపడుతున్నావా కెప్టెన్ సిల్వర్?"

"భయం కాదండి సార్. ఈ పిరికిపందలు నన్నేం చెయ్యలేరు. అది కాదు, నాకు జైళ్లు, విచారణలు, ఉరికొయ్యలు ఇవన్నీ అంటే అసహ్యమండి.

అంచేత నన్ను దయచూడాలని కోరుతున్నాను. సరే, నేను దూరంగా అక్కడ కూర్చుంటా నండి మీరు జిమ్ మాట్లాడవలసింది మాట్లాడండి," అంటూ సిల్వర్ మామాటలు వినబడనంత దూరానికిపోయి ఒక కొయ్య దుంగపై కూర్చుని పైప్ కాలుస్తున్నాడు అప్పుడప్పుడు మాకేసి, ఒక్కోసారి మట్టికోటలో గుసగుస లాడు తున్న తన అనుచరులకేసి దృష్టి సారిస్తున్నాడు.

"జిమ్! చివరి కిదా నువ్వు చేసింది? వచ్చివచ్చి శత్రువుల చేతిలో చిక్కావా? పైగా కెప్టెన్ స్మాలెట్ గాయం తిని బాధ పడుతుండగా ఇల్లా పారిపోవటానికి నీకు మనసెల్లా వొప్పింది?" అని డాక్టరుగారు ప్రారంభించారు.

నేను ఏడవటం మొదలెట్టాను. "డాక్టరు గారూ! నేను చేసింది ముమ్మాటికీ తప్పే క్షమించండి నన్నెల్లాగూ వాళ్లు చంపేస్తారు. ఈపాటికే చంపేసే వాళ్లు, సిల్వర్ అడ్డం రాకపోతే నేను చావుకు భయ పడటంలేదు. సముద్రపు దొంగల సంగతి మీకు తెలుసుగా. చేతిలోచిక్కిన ఖైదీని చిత్రహింస పెట్టి గాని చంపరు అదే నాకూ జరుగుతుందేమోనని భయపడు తున్నాను"

"జిమ్! అలా ఎన్నటికీ జరగనివ్వను చెయ్యి ఇటు అందియ్యి ఒక్కక్షణంలో వీళ్ల కళ్ళలో కారం కొట్టి పారిపోదాం"

"డాక్టరుగారూ! నేను సిల్వర్ కి వాగ్దానం చేశానండి"

"నాకు తెలుసు కాని నీ ప్రాణం రక్షించుకోడానికి పారిపోవటం కూడా తప్పేనా? ఒకవేళ తప్పైతే ఆపాపం, అవమానం నేను భరిస్తానులే -గా, పారిపోదాం నిన్నిక్కడ వదిలిపెట్టి పోలేను," అని డాక్టర్ లివ్ సే నన్ను బలవంతం చేయసాగారు.

"వద్దండి డాక్టరుగారూ! మీమాట కాదంటున్నందుకు క్షమించండి మీరే అయితే ఇలా వాగ్దానం భంగంచేసి పారిపోయేవారా? మీరే కాదు, జమీం

(34-వ పేజీ చూడండి)

సమయస్ఫూర్తి

శ్రీ నరజర్ల వెంకటేశ్వర్లు

ఎంత తెలివి కలవాడైనా సరే చిన్న పొరపాటువల్ల ఉన్నత స్థానాన్నుండి కూడా అధోగతిలో పడిపోతాడు అలాగే, ఒక్కొక సారి సమయస్ఫూర్తివల్ల ప్రాణా పాయాన్నుండి తప్పించుకోవడమే గాక గౌరవప్రదమైన స్థానాన్ని అందుకుంటుంటాడు

పూర్వం ఓ నవాబు ఉండే వాడు ఆ నవాబు ఎల్లప్పుడూ యుద్ధాల్లో మునిగి తేలుతూండడం వల్లా, శక్తికిమించిన సైన్యాన్ని మేపుతూండడం వల్లా, ఖజానాలో చిల్లి గవ్వకూడా లేకుండ ఖర్చై పోయింది ఇలా ఉండగా ఒకసారి ధనానికి చాలా నిక్కచ్చి యేర్ప డింది. ఇంతపెద్ద మొత్తాన్ని ఎలా సమకూర్చాలో బోధపడక ఎన్నో విధాలా ఆలోచించాడు ఎలాగైనా ఒకధనికుని ఆస్తిని స్వాధీనం చేసు కుంటే తప్ప గత్యంతరం తోచలా అంతటి ధనికుడు ఎవడున్నాడు ఆస్తిని పోగొట్టకుంటానికి సిద్ధంగా?

ఆ పట్టణంలో శెట్టి ఒకడుండే వాడు ఆయన వడ్డీ వ్యాపారంలో బాగా పుంజుకుని కోటికి పడ గెత్తాడు. ఆ ఆస్థంతా లాక్కుంటేనే గాని నవాబుగారి కక్కుర్తి గడ వదు. కాని ఎలాగు? శెట్టిఆస్తిని బలవంతంగా లాక్కోవడానికి ఉపాయం యేమిటి? ఆలోచించాడు కోరికే అంటూ ఉండాలిగాని మార్గం అంటూ ఒకటి దొరక్క పోతుందా?

ఆ మరునాడే నవాబు శెట్టిని పిలి పించి, ఆదరించి, ఆసీనుణ్ణిచేసి అడి గాడు —

"శెట్టిగారూ, మీ నిరుపమాన మేధాసంపత్తిని గురించి చాలా మంది మావద్ద చెబుతూంటే విన్నాం మీకు మతవిషయాల్లో కూడా మంచి ప్రజ్ఞ ఉందట మమ్మల్ని చాలా రోజుల్నించి ఓచిన్న సందేహం పీడిస్తోంది మతా లన్నింటిలోకీ ఏది నిజమైనమతం?— హిందూమతమా? ఇస్లాం మతమా? కాస్త విడమర్చి చెబుతారేమోనని"

శెట్టి చాలా తెలివైనవాడవడం వల్ల నవాబు తంత్రాన్ని ఇట్టే గ్రహించేశాడు రెండింటిలో ఏ మతం గొప్పదని చెప్పినా తనకు చిక్కు తప్పదు ఇలాంటి పరిస్థితిలో ఎలాగో ఉపాయంగా తప్పించు కోవడంకన్నా మరో వీలు లేదు. అంచేత ఆలోచించుకుని శెట్టి ఇలా అన్నాడు.

"మహాప్రభూ, మీప్రశ్న చాలా గొప్పది దానికి మహా ఋషులవంటివారుకూడా సరిగా సమాధానం చెప్పలేకపోయారంటే ఇక నా వల్లేమవుతుంది? అయినా ఏదో నాకు తోచినదీ చెప్ప డానికి ప్రయత్నిస్తా నా అభి ప్రాయం తేటగా ఉండడానికి ప్రభు వులు సెలవిస్తే ఓ చిన్న కథ రూపంలో మనవి చేసుకుంటాను

"ఒకప్పుడు ఒక పెద్ద ధనికు డుండేవాడు అతని ఆస్తి కంతటికీ అందాలు చిందుతూ విలువైన రత్నపు టుంగరం ఒకటుంది అత నికి దాన్ని చూచుకుని మురిసి పోతూ, ఆ ఉంగరం తనవంశంలోనే శాశ్వతంగా ఉండిపోతే బాగుం టుందనుకున్నాడు అంచేత తన కుమాళ్ళలో ఆ ఉంగరం యెవరికి సంక్రమిస్తుందో వాడే తన ఆస్తికంత టికీ సర్వాధికారి కావలెననీ, వాణ్ణే తతిమ్మావాళ్ళందరూ కుటుంబ యజమానిగా గౌరవించితీరాలనీ వీలునామా వ్రాశాడు తన మరణ కాలంలో అతని కుమారుడు తన కొడుకులకు కూడా అట్టి కట్టడినే

ఏర్పరచి పోయాడు. ఈవిధంగా పారం పర్యంగా తండ్రినుంచి కొడుకుకు ఆ ఉంగరం సంక్రమిస్తూ వచ్చింది.

ఆ వంశంలో చివరికి ఇద్దరు కుమాళ్ళు ఇద్దరూ సమాన గుణవంతులే, ఇద్దరూ పితృవాక్య పరిపాలకులే, ఇద్దర్నీ తండ్రి సమానంగానే ప్రేమించాడు. ఆ ఉంగరాని కున్నవిలువ, దాన్ని పొందినందువల్ల కలిగే ఆధిక్యత తెలుసుకుని, ఎలాగైనా దాన్ని పొందాలనే అహమహమికతో ముదుసలి తండ్రిని పూలలోపెట్టి పూజింపసాగారు ఇద్దరూ. ఉంగరం తనకు వస్తుందంటే తనకే వస్తుందని ఉవ్విళ్లూరుతోన్నారు ఇద్దరూ

ఇద్దరిమీదా సమానమైన ప్రేమ గలవాడవడంవల్ల ఆ ముసలివాడు తన కొడుకు లిద్దరిలోనూ ఆ వుంగరాన్ని ఎవరికి వ్వాలో నిర్ణయించుకోలేక పోయాడు ఇద్దర్నీ తృప్తి పరచాలనే ఉద్దేశంతో ఒక కమసాలిని చాటుగా పిలిచి అలాంటిదే మరో ఉంగరం తయారు చేయించాడు. ఆ రెండింటిలో అసలు దేదో నకలుదేదో తనకే తెలీనంతగా సరిపోలి ఉన్నాయి రెండూ ఆ ముసలాడు తన మరణకాలంలో కుమాళ్ళ నిద్దర్నీ ఎవరికి వారికే చాటుగా పిలిచి చెరో ఉంగరం ఇచ్చాడు.

"తండ్రి చనిపోయినతర్వాత ఆ అన్నదమ్ము లిద్దరూ ఆస్తి కంతటికీ యజమాని నే నంటే నే నని తగాదాకు దిగారు. ఇద్దరూ ఉంగరాలు చూపారు రెండుంగరాలూ ఒక్కలాగే ఉండడంవల్ల ఏది సరైనదో ఎవరికీ అంతుపట్టలా చివరికి ఇద్దరూ రాజసభలో ఫిర్యాదు చేసుకున్నారు ఎవరిపక్షం సరైనదీ ఇంతవరకూ పరిష్కారం కాలేదు"

"అంచేత, మహారాజా, మీరు ప్రశ్నించినట్టు మానవ సృష్టికర్త అయిన దేవుడు మానవులకు ప్రసాదించిన యీ రెండు మతాల విషయంలోకూడా, ప్రతివాడూ తానే దేవుడికి నిజమైన వారసుడిననీ, తానే దేవుని ఆజ్ఞను వహించిననీ దైవసిద్ధాంతాలను తానే సరిగా ప్రచారం చేస్తున్నాననీ భావిస్తున్నాడు అంతేకాని, ఆఉంగరాల కథలాగే, ఏది సరైన మతమో ఇంతవరకూ పరిష్కారం కాలేదు."

శెట్టి ఉపాయంగా తప్పించుకున్నాడని గ్రహించాడు నవాబు అంచేత ఇకడొంకతిరుగుడు పద్ధతి మాని, తన అవసరాన్ని చెప్పి, అప్పుగా ధన మేమన్నా యిస్తాడేమో అడగడంకన్నా గత్యంతరంలేక, ఉన్న సంగతి వంతా శెట్టికి చెప్పాడు నవాబు తన సమస్యకు సరిగా సమాధానం చెప్పకపోతే తాను ఏమి చేయదలుచుకున్నదీకూడా చెప్పాడు ఆతర్వాత శెట్టి నవాబుకు కావలసిన ధనం సమకూర్చియిచ్చాడు ఉదార స్వభావంతో నవాబుకూడా తన అవసరాన్ని గడుపుకుని, కొద్ది రోజుల్లోనే శెట్టి ధనాన్ని తిరిగి యివ్వడమే గాక, శెట్టిని విశేషంగా గౌరవిస్తూ, జీవిత పర్యంతం ఇద్దరూ అన్యోన్యంగా ఉండేవారు.

చూచారా, తన వాద మేదైనా, కాలానుగుణ్యంగా, ఎదటివాడికి నొప్పి కలగకుండా, తన ఆత్మగౌరవానికి లోపంరాకుండా శెట్టి ఎలా తప్పించుకున్నాడో! ★

లేడి పిల్ల

శ్రీ డి. వెంకటరావు

ఒకనాడు లేడిపిల్ల దేశంలోని వింతలు, విశేషాలు చూడ్దానికని బయలుదేరింది. చలాకీగా గంతులేసుకుంటూ వెడుతూంటే దారిలో ఒక ఏరు అడ్డంవచ్చింది. ఏటిఒడ్డున ఒక మొసలిపడుకునుంది. మొసలినిచూసి లేడిపిల్ల చాలా భయపడింది. ఏరుదాటడం ఎలాగా అని చాలాసేపు ఆలోచించింది

మొసలి ఆ లేడిపిల్లని ఎలాగన్నా భోజనం చేద్దామనుకుంది. కాని నేలమీద తొందరగా నడవలేదు. అందుకని లేడిపిల్లనిచూసి నవ్వుతూ,

“ఏం లేడిపిల్లా! నన్ను చూసి భయపడుతున్నావా? నాదగ్గిరకిరా మంచి కబుర్లుచెబుతా నన్నుచూసి భయపడక్ఖర్లేదులే. నేను సామాన్యపు మొసల్ని కాను ఈ ఏట్లోని మొసళ్ళన్నిటికి రాజును నారాజ్యంలో ఉన్నన్ని ప్రజలుమరే రాజ్యంలోను లేరు. అలాంటినేను చిన్నపిల్లవయిన నిన్ను చంపినీచకార్యం చెయ్యను కనక దగ్గిరకిరా” అంది

లేడిపిల్లమాత్రం తక్కువతిందా! ఏరుదాటడానికి మంచి అవకాశం దొరికిందనుకుని ఇలా అంది:

“మహాప్రభూ! మీరన్న సంగతి నిజంకాదు. మా లేడిరాజ్యంలో ఉన్నన్ని ప్రజలు మరే రాజ్యంలోనూ లేరు. మీరు చెప్పింది పొరపాటు అని చెప్పడానికి సాహసిస్తున్నందుకు క్షమించండి” అంది. అంతటితో ఇలానంభాషణజరిగింది.

“ఏవిటీ! గుడ్డొచ్చి పిల్లని వెక్కిరించిందట కావాలంటే నా ప్రజలని తలకాయలు నీటిపయికెత్తమంటాను, లెక్కపెట్టుకో” అని, గట్టిగా మొసళ్ళన్నిటిని తలకాయల్ని నీటిపయికెత్తమంది

మొసళ్ళన్ని తమ తలకాయల్ని నీటిపయికెత్తాయి. లేడిపిల్ల “మహారాజా! మొసళ్ళన్నీ తలకాయల్ని పయికెత్తాయి కాని నాకు అన్ని తలకాయలు కనపట్టంలేదు అందుకని వానిని ఒకదాని వెనకాల మరొకదాన్ని నీటిమీద తేలమనండి నేను ఒకదానిమీంచి మరోదాని మీద నడుస్తూ లెక్కపెడుతాను అప్పుడు సరిగ్గా లెక్క తేల్తుంది” అంది

మొసలిరాజు ‘అలాగే’ అని మొసళ్ళన్నింటిని నీటిమీద ఒకదాని వెనకాల ఒకటి ఈగట్టునుంచి ఆ గట్టువరకూ తేలమంది. మొసళ్ళు రాజుగారి ఆజ్ఞప్రకారం అలాగే చేశాయి. వెంటనే నీటిమీద ఈగట్టు మొదలు ఆ గట్టు వరకూ ఒక మొసళ్ళవంతెన ఏర్పడింది

లేడిపిల్ల ఒక మొసలివీపుమీంచి మరొక మొసలిమీదికి “ఒకటి, రెండు, మూడు, నాలుగు, అయిదు” అని లెక్కపెడుతూ చివరికి అవతలి గట్టుచేరి మరివెనక్కి చూడకుండా తుఱ్ఱుమని పరుగెత్తిపోయింది.

మొసలిరాజుఅది అలాపరుగెత్తిపోతోంటే వెఱ్ఱిమొహంవేసిచూసింది.

చూశారా బాలలూ లేడిపిల్ల ఎంత తెలివిగా అపాయంలో ఉపాయం ఉపయోగించి ప్రాణాలు రక్షించుకుందో! ★

హిమాలయాల్లో మంచుమనిషి

ఈమధ్య హిమాలయ పర్వత ప్రాంతాల నుండి ఒక విచిత్రవార్త వచ్చింది. ఎరిక్ షిప్‌టన్ అనే ఇంగ్లండు దేశస్థుడు కొంతమందిని వెంటపెట్టుకుని హిమాలయ పర్వతాలలో సంచారానికి బయలుదేరాడు 29 వేల అడుగుల ఎత్తుగల ఎవరెస్టు శిఖరాన్ని కాలి నడకన ఎక్కాలని ఆయన అభిలాష ఎక్కేముందు ఆనుపానులు చూసుకుని పోవాలని ఆయన ఉద్దేశించాడు ఆప్రాంతాలు బాగా తెలిసిన ఒక కొండజాతివానిని వెంటబెట్టుకున్నాడు అంతటా దట్టమైన మంచు పేరుకుని వుంది అలా తిరుగుతుండగా సుమారు 19 వేల అడుగుల ఎత్తుగల ఒకచోట మంచుమీద గమ్మత్తయిన అడుగు జాడలు కనిపించాయి

వాటిని చూడగానే షిప్‌టన్ పక్కనున్న కొండజాతివాడు “ఆ అడుగులు మంచుమనిషి” వని చెప్పాడు కాలి ముద్ర చాలా పెద్దదిగా వుంది వెడల్పాటి మూడు వేళ్లు, ఒక పెద్ద బొటనవేలు కనిపిస్తున్నాయి కొండజాతివాడు తాను రెండేళ్ళ కిందట ఇంకా కొంతమందితో “త్యాంగ్‌బోచి” అనే చోట తిరుగుతుండగా “మంచు మనిషిని’ కళ్లారాచూశానని కూడా చెప్పాడు “మంచుమనిషి” 25 గజాల దూరాన నుంచుని వున్నాడట సగం మనిషఆకారం, సగం మృగాకారమట 5½ అడుగుల ఎత్తున్నాడట రాగిరంగుగల వెంట్రుకలు, ముఖంమీద మాత్రం బొచ్చు లేదట.

టిబెట్, నేపాల్, సిక్కిం ప్రాంతాల జనులు ఈ మంచు మనిషినిగురించి రక రకాల కథలు చెప్పుకుంటారు ఈ వింత మృగం అతి భయంకరంగా, పైశాచికంగా వుంటుందట మాంసాహారి యట పెద్దవైతే యాక్ మృగాలను, చిన్నవైతే మనుషులనూ భోజనం చేస్తాయట మంచు మనిషిని చూసిన మనిషి నిలుచున్నపాటునే గుభీమని గుండె పగిలి చచ్చిపోతాడని కూడా ఒక నమ్మకం ప్రచారంలో వుంది

ఇవన్నీ కట్టుకథలే కావచ్చును. కాని ఇంగ్లండు దేశస్థుడైన ఎరిక్ షిప్‌టన్ ఏదో ఒక అసాధారణ జంతువుయొక్క అడుగు జాడలను చూసినమాట మాత్రం నిజం. ఆ జాడలను ఆయన ఫొటోలు కూడా తీశాడు తీసి తనతో లండన్ పట్టుకుపోయి ప్రసిద్ధులైన జంతుశాస్త్రజ్ఞులకు పరీక్షించవలసిందని ఇచ్చాడు వాళ్లు పరిశోధించి తేల్చింది ఏమిటయ్యా అంటే “ఈ అడుగులు ఒక రకమైన కొండముచ్చువి ఆ కొండముచ్చు గనక రెండు కాళ్ళమీద నుంచుంటే కొండజాతివాడు చూశానన్న ‘మంచు మనిషి’ లాగానే వుంటుంది అయితే ఏ కోతికీ లేనంత పెద్దఅడుగు ముద్ర లెలా పడ్డాయీ అంటే, పెద్దరకం కోతులు నడిచేటప్పుడు ముందు రెండు కాళ్ళు ఎక్కడ ఆనించి వేస్తాయో అక్కడే వెనక రెండు కాళ్ళను కూడా వేస్తాయి అందుచేత ఆ ముద్రలు మరింత పెద్ద వౌతాయి.”

ఇదిల్లా వుండగా కొన్నేళ్ళ కిందట కెప్టెన్ డి ఆవర్‌గ్ని అనే ఆయన టిబెట్‌లో తన అనుభవాలనుగురించి ఒక పుస్తకం రాస్తూ “మంచు మనిషి” అనబడేది మృగం కాదనీ, మనలాంటి మనిషేననీ రాశాడు ఒకప్పుడు ఈజాతి మనుషులు మిగతావాళ్ళతో కలిసి మెలిసే వుండేవారట తరవాత మిగతా జాతులవారు ఈజాతివారిని తరిమివేయగా, వాళ్లు హిమాలయ పర్వతాల్లో ఎక్కడో ఎవరికీ తెలియని లోయలో నివాసం ఏర్పరచుకున్నారట. కాలక్రమాన విపరీతమైన చలివల్లనైతేనేమి' తినే తిండి వల్లనైతే నేమి వాళ్ళ ఆకారం కూడా మామూలు మనుషుల ఆకారంకంటె భిన్నమైపోయింది. లావు, ఎత్తు, బలం, అన్నీ పెరిగాయి. వళ్ళంతా బొచ్చుపెరిగింది. ఈవిధంగా తాము మామూలు మానవులకంటె భిన్నంగా వుండటం చూసి ఈ జాతివాళ్లు తమ లోయను దాటి రాకుండా అక్కడే పాతుకుపోయారు ఈజాతి వాళ్ళను అనేకమందిని తాను కలుసుకున్నాననీ, వాళ్లు “ఏ-హో-రీ” జాతి వాళ్ళనీ, క్రమంగా వారిసంఖ్య తగ్గిపోతోందని ‘డి ఆవర్‌గ్ని’ తన పుస్తకంలో రాశాడు

కనుక ఈ వింత “మంచుమనిషి” మృగమైనదీ, మనిషైనదీ ఇంతవరకూ ఖచ్చితంగా తేలలేదనే చెప్పాలి బ్రిటిష్ శాస్త్రజ్ఞులు కూడా ఇంకా ఈ విషయమై పరిశోధనలు చేస్తూనేవున్నారు ★

కాంచనద్వీపం

(29-వ పేజీ తరువాయి)

దారుగారు, కెప్టెన్ స్మాలెట్ కూడా అలా చేసేవారు కాదు నేనుకూడా అంతే సిల్వర్ నా వాగ్దానం నమ్మి ఇక్కడ వదిలిపెట్టాడు ఇప్పుడు నేను నమ్మక ద్రోహం చెయ్యలేను వాళ్లు నన్ను అంతగా హింస పెట్టేటట్లయితే హిస్పానియోలా ఎక్కడున్నదో చెబుతానేమో అంతకంటే మరొక్క మాటకూడా చెప్పను"

"హిస్పానియోలా ఎక్కడుంది,?" అని డాక్టరు గారు చకితులై అడిగారు

"ఉత్తర సింధుశాఖలో వుంది నేనే దాన్ని దెయ్యాలదీవిదగ్గర రేవునుండి తప్పించి, కాపలా కళాసీను చంపి సింధుశాఖలో చేర్చాను అక్కడది సురక్షితంగా ఉంది" అంటూ నేను చేసిన సాహస కృత్యాలన్నీ క్లుప్తంగా వర్ణించాను

"ఇందులో ఏదో విచిత్రమైన భగవత్సంకల్పం ఉన్నట్లు తోస్తోంది ప్రయాణం మొదలైన దగ్గర్నుంచి అడుగడుగునా నీ వల్లనే మేము రక్షింపబడుతున్నాము కుట్రను నువ్వే కనిపెట్టావు; బెన్‌గన్‌ని నువ్వే కనుక్కున్నావు, బెన్‌గన్ గనక నీకు అరోజున కనిపించివుండకపోతే మన మిన్ని వేలమైళ్లు రావటం వృథాప్రయాస అయ్యేది అన్నట్టు సిల్వర్! సిల్వర్! అని డాక్టరుగారు సిల్వర్‌ను పిలిచారు.

సిల్వర్ మాదగ్గిరికి వచ్చాడు

"సిల్వర్! నువ్వు ఆ పటం పుచ్చుకుని వెర్రివాడిలాగ పాతరకోసం వెదకబోకు అనవసరంగా కష్టపడతావని చెబుతున్నా," అన్నారు డాక్టరుగారు

"కాదండి సార్. పాతరకోసం వెదక్కుండా కూర్చుంటే నాకూ, జిమ్ హాకిన్స్‌కూ కూడా అపాయం. డబ్బుకోసం ప్రయత్నిస్తున్నట్టు కనీసం నటించనైనా నటించాలి"

"వెదికితే వెదుకుగాని గులకరాళ్లు కనిపిస్తే తెల్లబోకు," అన్నారు డాక్టరుగారు

"సార్ మీరు చెప్పేది నాకేమీ బోధపడటం లేదండి. మీరు మట్టికోట ఎందుకు వదిలిపెట్టారో, పటం ఎందుకిచ్చేశారో, నాకు తెలియదు మీరేదో రహస్యం దాస్తున్నారు ఏమిటది?"

"ఇంతకంటే ఎక్కువ చెప్పటానికి వీల్లేదు సిల్వర్ అది నారహస్యంకాదు మా అందరిదీని అందుచేత నీకు తరవాత తరవాతగాని చెప్పటానికి వీల్లేదు. కాని ఒకటిమాత్రం నిశ్చయంగా చెప్పగలను నువ్వు, జిమ్ హాకిన్స్‌ని రక్షించి మా పక్షాన కలుస్తే నీకు ఇంగ్లండులో ఉరిశిక్ష వగైరాలేమీ లేకుండా చేస్తాను"

సిల్వర్ మొహం చేటంతయింది "సార్ మీరు చెప్పింది బావుంది నాకు నచ్చింది మీరు చెప్పినట్లు చేస్తాను"

"అచ్ఛా! గుడ్‌బై ఇక పోతాను. జిమ్, జాగ్రత్తగా వుండు," అంటూ డాక్టరుగారు చకచక నడిచి కనుమరుగైపోయారు

(ఇంకా వుంది)

దంపతులు

(19-వ పేజీ తరువాయి)

ఆయన ఆనందరావుతో "నేను వెళ్ళి వస్తాను" అన్నాడు

"ఇప్పుడేమంత అవసరం? వెళ్దురుగాని లెండి" అన్నాడు ఆనందరావు

"ఎందుకులే నాయనా వెళ్తాను అక్కడ ఆ శూన్యమైన యిల్లు నాకోసం కాచుకొని వుంటుంది ఆడబిడ్డలను కనడమే పాపం వాళ్ళకు సుఖం కల్గనీక పోవడం అంతకంటే పాపం కాదా, నువ్వు చిలకాగోరింకల్లా వుంటారని, మిమ్మల్ని చూసి మురిసిపోదామనే ఉద్రేకంతో నిన్ను యిల్లరికం తెచ్చుకొన్నాను గాని నీ స్వాతంత్ర్యాన్ని అరికట్టేందుకు కాదు కాని నువ్వు నామీద కినిసి ని అపోహల్ని కల్పించుకుని అక్కణ్నుంచి వచ్చేశావు నువ్వు మమ్మల్ని వదిలిపెట్టినా మేము నిన్ను వదిలిపెట్టలేం కారద ఈ విధంగా ఇక్కడికి వచ్చేస్తుందని నాకు తెలుసు కన్నబిడ్డ హృదయం గుర్తించలేనంత మూర్ఖుణ్ణిగాను ఆమె బయలుదేరడం చూచాను కానీ వారించలేకపోయాను ఆమె ఒంటరిగా రావడం క్షేమం కాదు అందుకనే ఆమెకు తెలియకుండా వారితోడుగా వెనువెంటనే వచ్చాను మీరిద్దరూ రైలుస్టేషనులో కలుసుకోడం చూచాను అక్కడినుంచే నేను తిరిగి వెళ్ళిపోయి వుండవలసింది కాని ఇంత ముసలివాణ్ణైనా కాటికి కాళ్లు జాపుకొన్న వాణ్ని యింత అభిమానముంటే నీ కెంత వుంటుంది అనే వుద్రేకంతో అహంభావాన్ని చంపుకొని నీ యింటికి వచ్చాను"

ఈ మాటలని ప్రసాదరావు వీధి మెట్లు దిగి తిరిగి చూడకుండా వెళ్ళిపోయాడు వీధిమలుపు తిరిగేవరకు దంపతు లిద్దరూ ప్రసాదరావును ఆర్ద్రనయనాలతో చూస్తూ నిలచిపోయారు. ★

కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో

(7-వ పేజీ తరువాయి)

రవ నేదీ! సరిగ్గా తన తండ్రికి గడువిచ్చిన దా రోజునే తన తండ్రిని రక్షించినది సరిగ్గా ? క్కడ మాసానికి

88

పారిస్ నగరానికి దూరంలో ఉన్న ఒక కారాగారంలో దౌర్జన్యపరులైన ఖైదీలకోసం ఒకతట్టు గదులు ప్రత్యేకించబడినాయి. ఆ గదుల్నీ, వానిమధ్య ఉండే ఆవరణనీ కలిపి పులిబోను అని పిలుస్తారు. చుట్టూ ఎత్తైన ప్రాకారం ఉంది. తెల్లవారినది మొదలు రాత్రిపడేవరకూ ఖైదీలు ఈ ఆవరణలో విచ్చలవిడిగా తిరుగుతారు. కొందరు గుమిగూడి లోకాభిరామాయణం సాగిస్తారు. కొందరు తగవులాడుతారు. కొందరు ఒంటరిగా నిలబడి గోడలవంక చూస్తూ కాలం గడుపుతారు. కొందరి దృష్టి నిత్యం ద్వారంపైనే ఉంటుంది. వారిలో ఒక యువకుడు తక్కిన వారితో నిమిత్తం లేనట్లు, నగరంలో తిరుగుతున్న ఉన్నత వంశీకుని మాదిరిగా, జేబుల్లో చేతు లుంచుకుని అటూ ఇటూ పచారు చేస్తూ ఉంటాడు. మాటిమాటికీ జేబురుమాలు తీసి ముఖం తుడుచుకుంటూ, జేబులోనుంచి అద్దం దువ్వెన తీసి దువ్వుకుంటూ ఉంటాడు. అతన్ని రాకుమారుడని పేరుపెట్టి తోటిఖైదీలందరూ ఉడికించడం అలవాటు.

"రాకుమారుడు అలంకరించుకుంటున్నాడోయ్!"

"నిజానికి పాపం అందమైనవాడే. పారిస్‌లో తిరిగే ఆ యువకు లందరూ ఇతనిముందు తీసికట్టు."

"జైలర్లు చింపించెయ్యకపోతే, అతని దుస్తులు కొత్తవిలా కనపడతాయి కాదూ? చాలా ఖరీదైనవి కూడా."

"పెద్ద వంశానికి చెందినవాడే అనుకుంటాను. అందుకే ఇతన్ని చూస్తే జైలర్లకీ పోలీసులకీ కూడా అసూయ."

"అసలతని నడకలో ఎంత ఠీవి, మాటలో ఎంత మర్యాద ఉన్నాయో చూడు." రాకుమారుడు దర్జాగా నడిచివెళ్లి ఇనపఊచల గేటువద్ద నిలబడ్డాడు. జైలర్ని చిటికవేసి పిలిచాడు. "ఇరవై ఫ్రాంకులు అప్పివ్వవోయి. తరవాత నే తీర్చివేస్తాను" అన్నాడు. "నీకు తెలియదూ? నా బంధువుల్లో లక్షాధికారులున్నారు." జైలర్ వింతగా అతన్ని చూసి భుజా లెగరవేశాడు.

రాకుమారుడికి కోపం వచ్చింది. "ఇదిగో! నా మాట వినకపోతే ఏమౌతుందో తెలుసా? నీ ఉద్యోగం ఊడిపోతుంది." జైలర్ పకపక నవ్వాడు. "నాకు మంచి కోటొకటి కావాలి. నన్నాయన చూడ్డానికి వస్తే ఈ దుస్తులతో ఆయన దగ్గర కెలా వెళ్లడం? నువ్వే ఆలోచించు" అన్నాడు రాకుమారుడు.

"అవును పాపం! అతను చెప్పింది నిజం" అన్నాడొక ఖైదీ.

"నిజమైతే నువ్వివ్వకూడదూ?" అన్నాడు జైలర్.

"నాకు వీళ్లతో వ్యవహారమేమిటి? వీళ్లు ముష్టివాళ్లు, దొంగలూ" అన్నాడు రాకుమారుడు. "విన్నారా?" అన్నాడు జైలర్. "మీకు బాగా బుద్ధిచెప్పాడు."

ఖైదీలకి కోపం వచ్చింది. ముఖముఖాలు చూసుకున్నారు. "అయ్యగారికి పూజచెయ్యాలి" అన్నాడొకడు. అందరూ కలిసి మీదికి రాబోయారు. రాకుమారుడు నిర్భయంగా తల ఎగరవేసి నిలబడ్డాడు. కన్నుమీటి, నాలిక వెలితిప్పి చూశాడు. ఇది ఇతనికి కాడరూస్ నేర్పాడు. పరస్పర సహాయంతోనూ, నగరంలో ఉన్న మిత్రుల సహాయంతోనూ తప్పించుకోడానికి కుట్రపన్నేవారి కిది గుర్తు. ఇది చూసి ఖైదీలు తగ్గాయించారు. ఇంతలో "బెనెడెట్టో" అనే పిలుపు వినవచ్చింది. జైలర్ అతన్ని పిలిచాడు. "నీకోసం ఎవరో వచ్చారు పదు" అన్నాడు.

"అదుగో చూశారా! నావంటి లక్షాధికారిని ఎలా మన్నించాలో ఇప్పుడైనా తెలుసుకోండి. నన్ను దర్శించడాని కెవరో వచ్చారు" అన్నాడు రాకుమారుడు. "నాకు తెలుసు. నన్ను ఎవరో పైనుండి కాపాడుతున్నారని నాకు తెలుసు. ఏవో కొద్ది రోజులా సంరక్షకుడున్ను మరిచిపోయాడు కాబోలు, నే నిక్కడికి రావలసివచ్చింది. లేకపోతే..."

"చాల్లే ఇంక నడు" అన్నాడు జైలర్.

"వస్తాను. కాని నా పేరు బెనెడెట్టో కాదు. ఆంద్రీ."

ద్వారం తెరిచి బెనెడెట్టోని ఇద్దరు పోలీసులు నడిపించుకు వెళ్లారు. వరండాలో బర్టుక్సియో నిలబడిఉన్నాడు. అతన్ని చూసి బెనెడెట్టో గతుక్కుమన్నాడు. "నన్ను గుర్తుపట్టలేదా నాయనా?" అన్నాడు బర్టుక్సియో. "ఇశ్! బిగ్గరగా మాట్లాడకు."

"ఏం? నాతో రహస్యంగా మాట్లాడాలా?" అన్నాడు బర్టుక్సియో. జైలర్ చేతిలో ఒక బంగారునాణెం పడింది. జైలర్ వెడముఖమై నిలబడ్డాడు.

"నే నిక్కడున్నానని నీ కెలా తెలిసింది?" అన్నాడు బెనెడెట్టో.

"నిన్ను పారిస్‌లోనే గుర్తుపట్టాను."

"ఓ! నా తండ్రిగారి యింటిలోనా?"

"నీ తండ్రి ఎవరు? నేను నీ తండ్రిని కానా?"

"ఎవరు? నువ్వా? నువ్వు నా పెంపుడు తండ్రివి. నా అసలు తండ్రి కోటీశ్వరుడు."

"ఛీ నోర్ముయ్!"

"అదేమిటి? అయితే నా తండ్రెవరు?"

"అది చెప్పడానికే వచ్చాను."

"ఎవరు? చెప్పు. వెంటనే చెప్పు."

"ఇప్పుడు కాదు. రేపు చెప్తాను. అన్ని విషయాలూ చెప్తాను."

"సరే రేపే చెప్పండి. మీదగ్గిర చిల్లరేదైనా ఉంటే ఇచ్చివెళ్లండి." "తప్పకుండా." బెనెడెట్టో మళ్లీ తన ఆవరణలోకి వెళ్లిపోయాడు.

నికషం

(20 వ పేజీ తరువాయి)

సూర: పెళ్ళయి మూడేళ్లు కావటంలా?

ఈ మూడేళ్ళనంచీ ఉద్యోగంకోసం ప్రయత్నం చేస్తుండటమూ అది పోస్తున్నట్లుగా వుండటమూ అయిపోయాయి.

సీతా: ఆ, ఇవాళ రేపు ఉద్యోగం కోరటమ్మరి ఉద్యోగం, ఆతలమానవ వాడికి ఉద్యోగమిచ్చేదెవరే యీ భూప్రపంచంలో వాడికి పాటిక రూపాయల పని దొరికితే ఈ నెప్పు కడపాయిచ్చుకుంటాను చూసుకో మరి తడాఖా

సూర: మరి ఆ సంగతి తెలిసుండీ కూడా ఎందుకు అమ్మాయి నిచ్చారూ? కట్నాల బాధ తప్పిందిగదా అని మీ కోస్తె మొక్కు మీరు తీర్చుకున్నారుగానీ అవతల కలకాలం దాని బతుకు బండలయిపోతుందని మీరనుకోలేదు

సీతా: ఇందరనీ కొక్కు దానికే కూతురయినట్లూ నాకు కానట్లూ నువ్వు మాట్లాట్టం చూస్తే నాకు ఆశ్చర్యం వేస్తున్నది కావాలని నేను చేశానంటావా ఈ ఘోరమంతా?

సూర: మరి అఖర్లేదని చేశారా? పెళ్ళయి పెదమనిషయిన కూతురు ఇంటబడి అల్లా అఘోరిస్తుంటే గోళ్లు గిల్లుకొంటూ కూచునే మొగవార్ని మిమ్మల్నా కళ్లనే చూస్తున్నాను

చిట్టి: నాన్నా నాన్నా అక్కయ్య మరే గదిలోనే పరుపుమీద ముసుగు పెట్టుకొని ఏడుస్తున్నదే

సూర: ఏడుపు తల్లీ ఏడుపు తోడి వాళ్ళంతా వచ్చగా కాపరాలు చేసుకొంటూంటే నా గతి ఇల్లా అయిందే భగవంతుడా అని నువ్వేడువు, కన్నకడుపు రాత ఇట్లా బ్రదలయిందేమి భగవంతుడా అని నేనేడుస్తుంటాను

సీతా: మీ ఇద్దరి ఏడుపులూ సరలేక నేనేడుస్తాను సరిపోతుంది

చిట్టి: ఎందుకక్కయ్యా ఏడుస్తున్నావని అడిగితే విదిలి చికొట్టింది నాన్నా నేను ఊరుకోమన్నా వూరుకోకుండా వెక్కి వెక్కి ఏడుస్తున్నదే

సూర: ఇక ఏకటే వూరుకోవటం ఆ వల్లకాట్లోకి పోయినప్పుడు ఏమండీ ఇంతేనా? దానికేమన్నా తిరుగుడు ఆలోచిస్తానంటారా?

సీతాపతి: ఓ దివ్యంగా ఆలోచిస్తా. ఏ తిరగుడును గురించి ఆలోచించమంటావు? నువ్వేది చెబితే దాన్ని గురించి నా తెలివితేటలన్నీ వినియోగించి ఆలోచిస్తాను ఏం చెయ్యమంటావో చెప్పు?

సూర: మీరు ఇదా మరీ వెటకారం. నేను చెప్పినట్లు చెయ్యటమేమిటి? ఇదివరకు చేసినవన్నీ నేను చెబితేనే చేశారా?

సీతా: చెప్పకపోతే నేను స్వతంత్రించి చేసినపని ఒక్కటి చూపించు చూస్తాం. నువ్వు భ్రమపడుతున్నావు, ఇందిర బతుకు యిత అధ్వాన్నం కావటమల్లా కేవలం నా లోపమేనని ఇందులో నేను చేసిన పొరబాటేమిటో చెప్తే దిద్దుకొంటాను

సూర: అటువంటి ప్రాప్తి కిచ్చి

సీతా: ఇచ్చి చెయ్యటం తప్పంటావు నేనిచ్చానా? కానీ నేను చేసుకోమన్నానా అన్నానా? నువ్వూ నీ కూతురూ చూసుకొన్నారు మాట్లాడుకొన్నారు

మీ యిద్దరి దగ్గరా మాట తీసుకొన్న తరవాతనే నేను తాంబూలాలు పుచ్చుకొన్నాను ఇందులో నా తప్పేమిటి? నేను కావాలని నీకూ, నీ కూతురుకూ చేసిన అఘాయిత్య మేమిటి?

సూర ఈ వరస మరీ బాగుంది అంటే చూస్తే బుల్లిమల్లయ్య, అంది రాకపోతే పోదీ మల్లయ్యట నాలుగ్గోడల మధ్యా మురిగి చచ్చే ఆడకుంకలు నరే నన్నారుట, అందుకని పీకెలా యిచ్చి చేశారుట మీరు చెప్పింది వినటమేనా, లేకపోతే ఆ యబ్బాయిని గురించి మేము యితరత్రా ఏమన్నా విన్నామంటారా! మొగవాళ్ళయి వుండి గూడా నలుగుర్నీ లాలూచీగా అడగొద్దుటండీ?

సీతా ఎందు కడగలా? అడిగాను ఆ నలుగురూ ఆ పిల్లవాడు గుణవంతుడే నన్నారు జాబాయివేషాలు లేవన్నారు ఏ అయ్యదగ్గరైనా రెక్కలుముక్కొని పావలా డబ్బులు తేగల సమర్థుడే నన్నారు

సూరమ్మ: మరి ఇదేమిటి?

సీతా అదే నేనూ అడుగుతున్నాను వాళ్లు చెప్పినమాటలే నీతో అన్నాను ఇందులో ఈనాటికీ ఒకటీ అబద్ధంగాదు ఆ యబ్బాయి గుణవంతుడు కనుకనే మాటికి మాడిచస్తూ, తయిగా పెళ్లాన్నిగూడా చంపించమని యాగీపెట్టటమో, లేకపోతే తనే ఇక్కడ పైకాయించి మన ప్రాణాల్ని తోడెయ్యడమో చెయ్యలేదు

సూర: ఇక యిది యీసుకొని మురవాలి కిందే మన బతుక్కి ఈడొచ్చినపిల్ల యింటబడి

సీతా ఇందిర సమర్తాడిందనీ, అది మనింట్లోనే వుందనీ నువ్వు మాటిమాటికీ నాకు జ్ఞాపకం చెయ్యక్కరలేదు

సూర: ఇక దానిగతి అంతేనంటారా?

చిట్టి నాన్నా అక్కయ్య అగ్గిపెట్టె ఇప్పించమంటున్నది దీపం వెలిగించాలంట

సీతా: ఇట్లా ఇట్లారా ఇదిగో చిట్టీ కాసిని మంచినీళ్లు తెచ్చిపెట్టమ్మా

చిట్టి: కరణంగారి బావియ్యా మనింట్లో బావియ్యా?

సీతా: కరణంగారి బావియ్యే చూడూ నాకు వొళ్ళు తేట కనిపిస్తున్నదే

సూర ఆ యబ్బాయిని తెచ్చి ఇక్కడే వుంచేసుకొంటే ఏదో మనతోపాటే కలో గంజో తాగి

సీతా వాడా? నాయింట్లో వుండటమా? ఉండటంమాట దేముడెరుగు వాళ్ళింట్లో కాలుపెడితే, చెప్పు తీసుకొని తంతాను వాడి ముఖంచూస్తే నే పంచమహా పాతకాలు చుట్టుకొంటాయి ఆ ప్రయత్నాలన్నీ విరమించుకో అదే

చిట్టి ఇదిగో నాన్నా మంచినీళ్లు

సీతా: ఏదీ ఇదిగో గ్లాసు తీసుకెళ్ళు చిట్టీ

సూర ఎక్కడికే అట్లా పరుగెత్తుతున్నావ్? ఒసేవ్ చిట్టాం! చీకట్లో ఏం ఆటలో దీని తలకాయాటలు!

సీతా ఇదివరకే వాడి తిండిక్రింద పోలెడు ఖర్చుపెట్టాం రెండు పూటలా కాఫీలు, ఫలహారాలు, సిగరెట్లు; ఆయన గాక పైగా మెడకొక డోలు, స్నేహితుడు ఇంకా ఆ వెధవకు తిండిపెట్టి నా డబ్బుకు విలువలేకుండా చేసుకోలేను

సూర అదేం తాగటమోనమ్మా! ఊరికే కుడితి తాగినట్లు కాఫీ తెగతాగేవాడు

సీతా అది వాడి తప్పు గాదు ఇచ్చే వాళ్ళుంటే నేనూ రోజుకు పాతికసార్లు తాగుతాను సరేలే ఏమిటంటే నా మనసులో అమ్మాయికి ఇంకో పెళ్లి చేదామని వుంది

సూర రామా! బతికివుండంగానే.

సీతా తప్పులేదు ఇప్పుడు మొగుడు చచ్చిన తరువాత చాలామంది మళ్లీ పెళ్లిళ్లు చేసుకొంటున్నారు ప్రతికుండి వీడు వుద్ధరించి చస్తున్న దేమిటి గనక?

సూర నలుగురూ నవ్వరుటండీ? అదీ గాక చేసుకొనేవాడు దొరకొద్దూ

సీతా మహా చక్కగా దొరుకుతాడు అమ్మాయినిగూడా అడిగిచూడు అది సరే నంటే

చిట్టి: నాన్నోవ్! నాన్నోవ్!! మరే, మనింటిముందే, గుర్రబ్బండి ఆగింది నాన్నా

సీతా గుర్రబ్బండీ! మనింటిముందు ఆగట మేమిటి?

సూర మా అక్కయ్య వొచ్చిందేమో లెండి

సీతా ఇదేమిటే? ఈ బుట్ట లేమిటే?? ఈ పరుపుచుట్ట ఎక్కడిదీ???

సూర చిట్టే! లోపలికెళ్లి లాంతరు పట్టుకురా అమ్మా!! తొరగా పో

సీతా ఆ అరటిగెల, ఈ మూట ఇదేదో గుడ్డలమూటల్లే వున్నది

సూర: ఏయ్ బండిమనిషీ! ఆ పూలబుట్ట ఇటు పెట్టు ఇటుఇటు

చిట్టి: ఇదిగో నాన్నా దీపం అహో నాకు అరటికాయలోయ్ నాకు అరటికాయలోయ్ బలే బలే మల్లెపూలు దవనం

సీతా: మనిషి కనుపించడేం ఇదిగో అన్నయ్యా వొదినేదీ

సూర అక్కయ్యా! అక్కయ్యా!! .

చిట్టి కాయలో అమ్మ అరటికాయలోయ్ కానీ? పది అరటికాయలు. నాన్నా నీకు అరటికాయలు కావాలా?

రాం. అలా చూస్తావేమి అక్కయ్యా నేను రాంమూర్తిని గాదూ? అబ్బే ఆ చీరలమూట ఈ గడపలమీద పెట్టు . జాగర్తోయ్, నాయనా వందపాతిక తిన్న సిల్కుచీర అది, నాటురకం కాదు

చిట్టి మామా మామా వచ్చిరు – మామను పట్టుకు తన్నేరు, మామగారి ముక్కు – జాణం మల్లె నిక్కు

రాం: పిట్టలాంటి చిట్టీ—చిట్టిని పట్టుకుంటే ఏం చిట్టీ బావున్నావా? ఓరోరే, ఇదేమిటమ్మా, జుట్టంతా రేగిపోయింది అరే ఇదేమిటేవ్. మెడకు గంధం గూడా పూసుకొన్నావే

చిట్టి మామా నాకు కానియ్యవ్

రాం ఒకేయ్ అబ్బీ, ఇదిగో పదిరూపాయల నోటు చిల్లరలేదూ? పొద్దుణ్ణించి వాడిగ తోల్లేదుట్రా, ఇదిగో బాబా, ఈ నోటుమార్చి వాడిదగ్గర్నుంచి చిల్లర తీసుకో అబ్బ పూరుకో చిట్టీ అట్లా చొక్కాపట్టుకు వేళ్లాడవద్దు అట్లాయితే నీకు డముకులబండి యివ్వను

సూర ఎక్కణ్ణుంచి నాయనా! ఇంటి దగ్గర అంతా కులాసాగా వున్నారా?

రాం తెలీదక్కయ్యా! నేను బెజవాడనుండి సరాసరి వొస్తున్నా రేపు ఎటుగూడీ ఆదివారమాయె అఫీసుకు సెలవు అందుకని చూసిపోదామని వొచ్చాను

సీతా ఏమిటీ! పద్నాలుగణాలా! రోడ్డుదగ్గర్నుంచి వూళ్లోకి పద్నాలుగణాలటోయ్? ఎప్పుడన్నా బండితోలిన ముఖమేనా నీది? అవునోయ్ పక్షీ! చీకటి కాబట్టి అర్ధరూపాయి లేకపోతే పావలే ఒప్పుకొన్నాడా? కుర్రవాడు తెలియక వొప్పుకుంటే

రాం ఇచ్చేసెయ్ బావా మూడు పద్నాలు

గత్తాలు పోతే పోయినై పధ్నాలుగణాలన్నా మాశేకానీ ఏం పోస్తున్నాయి బావా ఈ రోజుల్లో ?

సూర • ఒసేవ్ చిట్టీ. అదేమిటే మనిషి కాళ్ళుకట్టా చుట్టేసుకుంటావ్ ? లోపలికెళ్లి చెంబుతో నీళ్లు.. మరే నువ్వెందుకింటావ్ ? అమ్మాయ్ ఇందిరా. ఇందూ అబ్బాయొచ్చాడు అబ్బాయే ! తొరగా కాసిని నీళ్లు తీసుకురా..

సీతా అది నీళ్లు తెస్తుంది గానీ నువ్వు కూచోమని కొత్త మంచమన్నా వాల్చవేం ?

రాం నాకు మంచం వాల్చటమేమిటి బావా ? కొత్తవాణ్ణా ఏమన్నానా ?

సూర ఇవిగో నాయనా నీళ్లు

సీతా కడుక్కొని ఈపై వుత్తరీయం కొట్టి తుడుచుకో...

చిట్టి బావా! ఇందాక నేనూ వాళ్ళ సీతాం నేనూ చెమ్మచెక్కలాడాం బావా ఆడే మరే నాతో ఆడలేక కళ్లుతిరిగి కింద పడింది బావా...

సీతా ఒసేయ్ కొత్త కాఫీ పెట్టరాదూ...మరీ పడబడి పోద్దా ఉన్నట్లుంది ఈ బుట్టలు సర్ది పక్కగా—

రాం : సర్దుదువుగానివుండు అక్కయ్యా . ఇదుగో — ఈ చీర చూడు. నూటపాతిక అయింది నీలంరంగులో వున్నదిగానీ, ఇంగుకు బాగుండదని ఈ కాఫీకలర్‌లో తీసుకొన్నాను. దీనిమీద ఈ ఆరుద్ర ఎరుపు బ్లౌజు

సీతా ఈ వుత్తరీయాలు పంచలేమిటి?

రాం . ఆఁ, కోటాలో చవగ్గావొస్తే నీకు వుంటైగదా అనుకొన్నాను, బావా . అబ్బే పదిమూరలున్నాయి. నీకు ఖచ్చితంగా సరిపోతయ్...

చిట్టి • ఆహాయ్ ఆహాయ్ నాకు పూలగౌనే నాకు పూలగౌనే...

రాం • నాకు చిన్నముద్దు పెడితే ఈ బూస్నలిస్తాను ఏది చిన్నముద్దు. "ప్చ" యబ్బే వుప్పగా వుందే, ముద్దు.

సూర : ఎందుకు నాయనా బోలెడు డబ్బు ఈ పాడుకాయల ఎదాన పోశావు ? పుణ్యమా పురుషార్థమా ?

సీతా • అయ్యో నాముఖం మండిపోనూ ఇంకా నిలబడే వున్నావేం మూర్తీ కూర్చో- ముందు కూర్చో ఆఁహాఁఁహాఁ ముందు నువ్వు కూర్చో ఆ పండ్లు ఇలా ఇవ్వు ఆ కాయలు. ఇది చేబ్రోలు పుగాకా? అబ్బ చేబ్రోలు పుగాకు కాల్చి ఎంతకాలమయిందీ ?

సూర • ఉండు నాయనా ముందు కొత్త కాఫీ పెట్టిపోస్తాను. ఇవన్నీ తరువాత సర్దుకోవచ్చు

సీతా : ఒసేయ్ అమ్మి వొద్దులే, నేనే తేస్తానుండు. పట్టలో చుట్టకపోతే పాగాకు ఎండిపోతుంది.

రాం. చిట్టీ నీకు మంచి తాయం పెడతా. ఈ సంగతి చెప్పు. మీ ఇందు అక్కయ్యేదీ. .

చిట్టి మరే మా అక్కయ్య ఇం టో వు న్న.. దీ

రాం • రమ్మను ఈ చీర తీసుకెళ్ళమని చెప్పు. ఇదెక్కడికే ? బజారుకు పోతున్నావా? అక్కయ్యను పిలవమంటే ఇదేమిటి? ఒంటరిగా విడిచిపెట్టి తలోకదారినా వెళ్లారేం?. ఇదుగో ఎవరక్కడ? పలకరేం? ఎవరూ, ఈ చీకట్లో నుంచున్నదీ, "ఇందూ !"... నువ్వేనా ఎంతకాలానికి నిన్ను కలుసుకొన్నాను ఇందూ ఇక ఫరవాలేదు వందరూపాయలు జీతమిస్తున్నారు ఇద్దరం సుఖంగా ఏదీ, అమ్మ దొంగా ఎంత గడుసుదానివే . ★

ఒకనాటి నేస్తం

(10-వ పేజీ తరువాయి)

"అదొకటేనా ? ఇక్కడెవరన్నా వచ్చి దిగి అన్నాలువండుకుంటుంటారు వాళ్లకి అవీ యివీ చేసిపెడతాను వాళ్ళు ఓముద్ద పడేస్తారు . ఎవరికేనా మూటలు మోస్తాను వాళ్లు ఓ కానీనో, పరకో యిస్తారు మరీ కాకపోతే ఎవరో నిద్రపోయేవాళ్ళని చూస్తాను ఒకటో రెండో దొరుకుతాయి..."

"దొంగతనమే !"

"కాక మరేమిటి ?"

"పోలీసులు పట్టుకోరూ ?"

నవ్వాడు "ఏడ్చారు వాళ్ళకిమాత్రం తెలియదూ ఏ దొంగతనమూ చెయ్యక పోతే—ముష్టి అడుక్కునేవాళ్లు పోలీసులకెట్లా మామూళ్లిస్తారనీ—?"

" . . . . ."

"అసలు పోలీసువాళ్లు మనుష్లి దొంగతనం చేస్తేనే పట్టుకుంటారనుకున్నావా ? యిక్కడేది పోయినా మమ్మల్నందర్నీ పట్టుకుని చావ చితగ్గొడ్తారు దొంగతనం చేసినా, చెయ్యకపోయినా తన్నులు తప్పవాయె. దొంగతనం చెయ్యకుండా కగ్గుమాచ్చుకోడమే తప్ప లాభం యేముంది ? తినే దెబ్బలు తింటూ—"

"చాలా అన్యాయం"

"ఈ రాజ్యంలో యింతే. చేసుకునే వాడికి పని దొరకదూ "

"ఏం ?"

"ఏం ? యేమిటి ? యిక్కడ నేను మూటలు మోస్తాను కాని నాలాంటివాళ్ళు కావలసినంతమంది వున్నారు యిక మాకందరికీ రోజంతకూ తలకో రెండు మూటలు దొరకుతాయేమో! అంటే ఓ అణా గిడుతుందన్నమాట "

" "

"అందుకనే నేను రంగూన్ పోతాను. అక్కడ పని జేసుకుని బ్రతకొచ్చుట మన దేశంవాళ్ళకి తప్పకుండా పని దొరకొచ్చుట అక్కడికే పోతాను "

"మళ్ళీ రావూ ?"

"ఎందుకు రామూ ? మనకి అసలు స్వరాజ్యం వస్తాదట అది వచ్చాక వస్తాను. అప్పుడు యిక్కడే హాయిగా వుండొచ్చు "

"అదే మంచిపని "

"నిజంగా . వొట్టేసుకుని చెబుతున్నాను నిన్న మధ్యాన్నంనించీ కొళ్లాయి నీళ్ళు యిందాకటి ఐస్‌ఫ్రూట్‌లూ దప్ప ఏమీ దొరకనే లేదు "

నాకు జాలివేసింది "జంతికలు కొందామా ?" అన్నాను అనడమే ఆలస్యం . మూడు అణాల కానీ ముక్తసరిగా తినేశాడు. కాకికప్పుతో కొళాయి నీళ్లు పట్టించి నిలబడ్డాడు.

"రంగూన్ నిజంగానే వెళ్తావా ?"

"ఎప్పుడోనా ? యిప్పుడే మీతో పాటే మీరెక్కే బండీలోనే విశాఖపట్నం వెళ్తాను అక్కడినించి ఓడెక్కి రంగూన్ పోతాను "

అని ధీమాగా నిలబడాడు. నాకూ సర్దాగానే వుంది.

"మళ్లీ మా స్వరాజ్యం వచ్చాక వస్తాను. యిక్కడే కనబడ్తాను కాకపోతే మీవూరొస్తాను "

మాతోపాటే బండి ఎక్కాడు. మేం మధ్యలో దిగిపోయాం అతను తిన్నగా వెళ్లిపోయాడు ఖచ్చితంగా రంగూన్ వెళ్తాడు కాదనడానికి వీల్లేదు అంత పట్టుదల గల మనిషి

ఇది పదేళ్ళక్రితం సంగతి మీలో కొందరైనా రంగూన్ వెళ్ళేవాళ్లుంటారు. అతను మీ కక్కడ కనపడితే—యీమాట కాస్త అతని చెవినివెయ్యండి. మీకు పుణ్యముంటుంది. ★

వాహినివారి
"మల్లీశ్వరి"
[తెలుగు జానపద చిత్రం]

రచన: దేవులపల్లి కృష్ణశాస్త్రి
ఫొటోగ్రఫీ పర్యవేక్షణం: ఆది ఇరానీ
ఛాయాచిత్రగ్రహణం: కొండారెడ్డి
శబ్దగ్రహణం: కృష్ణయ్యరు
కళ: శేఖర్
నృత్యం: పసుమర్తి కృష్ణమూర్తి
సంగీతం: ఎస్. రాజేశ్వరరావు, అద్దేపల్లి రామారావు
స్టూడియో: వాహిని
నిర్మాణం, డైరెక్షన్: బి. యన్. రెడ్డి.
నటులు: భానుమతి, ఎన్. టి. రామారావు, శ్రీవత్స, కుమారి, టి. జి. కమలాదేవి, ఋష్యేంద్రమణి, వెంకుమాంబ, శంకర, కమలాబాయి, మల్లిక, దొరస్వామి, న్యాయపతి రాఘవరావు వగైరా.

డిసెంబరు 20 తేదీన ఆంధ్రదేశమంతటా విడుదల అవుతున్న వాహినీ చిత్రం "మల్లీశ్వరి" 18 తేదీన ప్రివ్యూ ఇవ్వబడింది. "స్వర్గసీమ" తరువాత చాలా సంవత్సరాలకు ఆంధ్ర ప్రజకు బి. యన్. రెడ్డిగారి చిత్రం చూసే అవకాశం మళ్లీ ఇప్పుడు లభిస్తున్నది. ఇది బి. యన్. రెడ్డిగారి తొలి జానపద చిత్రం కూడానూ.

"మల్లీశ్వరి" ఇతివృత్తం ఒక దివ్య కావ్యంలాంటిది. చిన్నతనంనుంచీ పరస్పరం ప్రేమించుకున్న మల్లీ నాగరాజులు ఒక గాలివానలో చిక్కుకున్న ఫలితంగా ఒండొరులకు ఎడమై విషమపరీక్షకు గురి చేయబడి తిరిగి ప్రమాదకర పరిస్థితులలో ఒకరినొకరు కలుసుకుంటారు.

మల్లీశ్వరి నాగరాజూ సంతకు వెళ్లి తిరిగి వస్తూ, వానరాగా ఒక సత్రంలో తలదాచుకుంటారు. అక్కడికే అదే సమయంలో, ప్రచ్ఛన్న వేషంలో నున్న శ్రీ కృష్ణదేవ రాయలుకూడా తన ఆస్థానకవితో వస్తాడు. తన ప్రియుడి కొరకు మల్లి చేస్తున్న నృత్యం చూసి ఆనందిస్తాడు. తన మెడలోని హారం ఆమెకు బహూకరిస్తాడు. నాగరాజు వేళాకోళానికి అపరిచితులతో, మల్లి రాణివాసంలో ఉండదగినదనీ, ఆమెకోసం రాజుగారు పల్లకి పంపేలాగు చెయ్యాలనీ అంటాడు.

శ్రీకృష్ణదేవరాయలు నిజంగా మల్లికోసం పల్లకిపంపే సమయానికి నాగరాజు ధనార్జనకుగాను గ్రామాంతరాలు వెళ్లిఉంటాడు. కాని తన కుమార్తెకోసం పల్లకి రావటంతో మల్లి తల్లి కన్నకలలు పదింతలుగా నిజమయాయి. తన భర్త మేనల్లుడైన నాగరాజుకు కుమార్తె నివ్వటం ఆమె కెంతమాత్రం ఇష్టంలేదు. ఆమె తనను చిన్నచూపు చూసిందనే నాగరాజు ధనార్జనకు బయలుదేరటమూ జరిగింది.

ఏ మల్లిని పెళ్లాడే అర్హత సంపాదించడానికి తాను ధనార్జనచేసి వచ్చాడో ఆమె ఈసారి తనకు అందకుండా రాయలవారి పట్టపురాణికి పరిచారికగా వెళ్ళిపోయిందని తెలిసి నాగరాజు వెర్రివాడై తిరుగుతూ తన శిల్పసామర్థ్యాన్ని నిర్జన ప్రదేశాలలో రాళ్ళపై ప్రదర్శిస్తూ, తన ఆనందం కొరకు మాత్రమే ప్రతి రాతిలోనూ మల్లి భంగిమలను మలుస్తూ ఉంటాడు.

కాని ఈ సమయంలో రాయలవారికి చిత్రశాల నిర్మించ నియోగితుడైన శిల్పాచార్యుడు, నివురుగప్పిన నిప్పులాగా అజ్ఞాతంగా, తన శిల్పాన్ని అడవిగాచిన వెన్నెల చేస్తున్న నాగరాజును చూసి, అతనికి తన హితబోధచేసి తనవెంట విజయనగరుకు కొనిపోతాడు. శిల్పాచార్యుడు నిర్మించే భవనాన్ని చూడవచ్చిన సందర్భంలో మల్లీశ్వరి తన ప్రియుణ్ణి సందర్శిస్తుంది. ఆమె దుస్థితిని గమనించి ఆమె చెలికత్తె జలజ ఆమెనూ ప్రియుణ్ణీ కలవడానికి సాయపడుతుంది. ఒకరాత్రి వారిద్దరూ కలుసుకున్న తరువాత మరునాటి రాత్రి వారి పునస్సమాగమం సాధ్యంకాకుండా అంతఃపురంలో ఉషాపరిణయ నాటక ప్రదర్శనం రాజదంపతుల సన్నిధిని ఏర్పాటవుతుంది. తనను కలుసుకునేటందుకు తన ప్రియురాలు రానందుకు కారణం తెలియక నాగరాజు సాహసించి కోటగోడ దూకి అంతఃపుర ప్రాంగణం ప్రవేశించి రాజభటులకు పట్టుబడతాడు. అతని నేరాన్ని మల్లికూడా పంచుకుంటుంది. ఇద్దరూ ఖైదుచేయబడతారు. ఇద్దరికీ మరణ దండన విధించబడుతుంది. వారి పూర్వకథ ఎరిగిఉన్న రాయలవారు ఇద్దరిపై కరుణిస్తారు. వారి ప్రణయం సుఖాంతమవుతుంది.

ఇది కావటానికి జానపదగాథ అయినా నాలుగు శతాబ్దాలనాటి వాతావరణంలో జరిగిన సాంఘిక గాథలాగా కనుపిస్తుంది. అమానుషశక్తులూ, మాంత్రికులూ, ఊహాతీతమైన కథాపరిణామమూ లేనికారణంచేత దీనిని జానపదచిత్రమనటం కూడా అన్యాయమే నేమో.



నవయుగవారి "జ్యోతి"లో వాసుకూ తన మేనగోడలు జ్యోతికి రంకు కట్టటానికి ప్రయత్నిస్తున్న గరటయ్య—రామచంద్ర కాశ్యప్, ప్రభాకర్, [illegible].



వాహినివారి "మల్లీశ్వరి" నాయికా నాయకులు — రామారావు, భానుమతి



సర్వోదయవారి "మానవతి" లో రేలంగి హాస్యానికి కమలాబాయి చలించటం లేదు.

చిత్రనిర్మాత ఈ కథను ఎన్నుకున్నది కేవలం ఆనాటి రాజరికాన్ని ఆకాశాని కెత్తటానికని కూడా చెప్పలేం. మల్లి తల్లికి నాయికానాయకుల ప్రణయంపట్ల సానుభూతి లేకపోయినా మొదటి భాగంలో ఆ ప్రణయం చక్కగానే సాగుతుంది. నాగరాజు దారిద్ర్యం ఒక ప్రతిబంధకమే ననుకున్నా అతను తన విద్యను ఆధారం చేసుకుని ఆ సమస్యను సులభంగానే పరిష్కరించుకుంటాడు. కాని మల్లి రాజాంతఃపురం ప్రవేశించాకనే వారి నిజమైన కష్టాలు ప్రారంభమయేది. మల్లి మల్లీశ్వరి మహోదా పొంది పంజరంలో పక్షిగా అయిపోతుంది. నాగరాజు ఉన్మత్తుడై తిరుగుతాడు. చివరకు ఇద్దరూ ఒకరి నొకరు చూసుకోవటానికి ప్రాణాలు పణం పెట్టవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఈ చిత్రంలో రాయలవారు ఉదారుడుగా ప్రదర్శించబడినప్పటికీ అంతఃపుర జీవితం అతిహేయమైన నిర్బంధాలతో కూడుకున్నదిగా ప్రదర్శించబడింది. మల్లీ నాగరాజు క్షమించబడవచ్చు గాక, మరొక జంట ఇదే నేరానికి మరణశిక్ష పొందినట్టు చిత్రంలో చూపబడింది. తమ ప్రణయానికి జరిగిన పరీక్షలో నెగ్గిన నాయికానాయకులు తిరిగి స్వగ్రామానికి వచ్చి అక్కడి స్వేచ్ఛావాయువులు పీలుస్తూ తమ ముగ్ధప్రణయంలో మునిగిపోవటం చిత్రంకొసన మనం చూస్తాం.

ఏ ఉద్దేశంతో ప్రవేశపెట్టినప్పటికీ రాజాంతఃపుర వాతావరణం చిత్రంలో అత్యద్భుతంగా చిత్రించబడింది. మొట్టమొదటిసారి కథ రాజసౌధంలో ప్రవేశించేటప్పుడు గబగబా కళ్ళముందు నడిచే రాజసౌధదృశ్యాలు కథయొక్క "మూడ్"లో కలిగే మార్పును చాలా చక్కగా వ్యక్తంచేస్తాయి. అది మొదలుకొని కథ రాజభవనవాతావరణంలో నడిచినంతసేపూ అక్కడి వ్యక్తులకు పరస్పరం గల తేడాలు అతి చాకచక్యంతో ప్రదర్శించబడ్డాయి. రాజాంతఃపురంలో మల్లి తల్లికీ, మేనమామకూ గల స్థానమూ, మల్లీశ్వరికీ జలజకూ గల వ్యత్యాసమూ, మల్లితరగతి స్త్రీకీ పట్టపురాణికీ గల వ్యత్యాసమూ ఎంతో నైపుణ్యంతో ప్రదర్శించబడ్డాయి. ఇది మన తెలుగుచిత్రాలలో చాలా అపూర్వమైన సంగతి. మన జానపదచిత్రాలలో రాజులను చూస్తే, వారికీ వారి పరిచారకులకూ ఉండే వ్యత్యాసం కూడా మనకు సరిగా తెలియరాదు. ఈ చిత్రంలో రెండేముక్కలు మాట్లాడే రాయలపట్టపురాణి కూడా తన

అత్యున్నతమైన హోదాను క్షణంపాటు కూడా కోల్పోగు ఇంతంటి పాత్ర పోషణ సాధించినందుకు చిత్రనిర్మాతనూ రచయితనూ, నటులను అభినందించాలి

ఈ చిత్రంలో అపూర్వ సృష్టి అనిపించుకోదగిన సన్నివేశాలు కొన్ని ఉన్నాయి అవి సమగ్రమైన ఆనందాన్ని ఇస్తాయి వాటిని మరెవరూ అంతకన్న బాగా చిత్రించలేరన్న భావం ప్రేక్షకుడికి కలుగుతుంది నాటకోత్సవంలో మల్లి నృత్యం చేసేది ఒకటి బయట కురిసే వానా ఏకాంతంలో మల్లి తన ప్రియుడి కోసం ఉత్సాహంగా నృత్యం చెయ్యటమూ ఏకాంతానికి భంగం కలిగి పరాయి వాళ్ళ సన్నిధిలో ప్రేమికులు ఆత్మసంరక్షణ చేసుకోవలసిరావటమూ చాలా సహజంగానూ పాత్రోచితంగానూ సరి అయిన వాతావరణంతోనూ చిత్రించబడింది కథకు ఇది చాలా అవసరమైన సన్నివేశం కూడానూ

రెండవ టదే మరొక దృశ్యం అతడి తో జరిగే ఉపాపరియ నాటక ప్రదర్శనం ఇది వీధినాటకంపద్ధతిలో ఉన్నది కాని చాలా ఉదాత్తంగానూ వీధినాటకాలపట్ల ఎంతో అనురాగంతో చిత్రించినదిగానూ రాణివాసపు హోదాకు అనుగుణంగానూ ఉన్నది ఇటీవల తెలుగు జానపదచిత్రాల్లో వీధినాటకాలు హాస్యంకోరకు ప్రవేశపెట్టబడుతున్నాయి వాటిని చూసి ప్రజలు నవ్వుతున్నారు కూడానూ ఈ ఆచారం చూసి బాధపడుతూ సినిమాలద్వారా మన ప్రాచీన నాట్యకళకు అవమానం జరుగుతున్నదని భావించినవారు 'మల్లీశ్వరి'లోని వీధి నాటకం చూసి చాలా సంతృప్తిపడతారు ఈ సన్నివేశం జయప్రదంగా చేసినందుకు నిర్మాతనూ రచయితనూ, నాట్యదర్శకుణ్ణీ అభినందించాలి

ఈ చిత్రంలో మరొక మరవరాని సన్నివేశం ఖైదులో మల్లీ నాగరాజులు మరణదండన కెదురుచూసే దృశ్యం ఈ దృశ్యం ఎంతో చిన్నదైకూడా మన సత్య నిరూపణకు మచ్చుతునకగానూ, కరుణరసానికి సాటిలేని ఉదాహరణగానూ ఉన్నది ఈ దృశ్యం సినిమాప్రేక్షకుల హృదయాలను జర్రున ఊపు సాపగలదు మరొక చిత్ర నిర్మాత అయితే దీన్ని దీర్ఘంగా పొడిచ్చి ఉంచును లేదా ఇంకా చాలా దీర్ఘంగా సాగదీసిఉంచును తెలుగు తెరమీద చిత్రించిన గొప్ప సన్నివేశాలలో ఈ దృశ్యానికి చాలా మంచిస్థానం ఉంటుంది ఈ దృశ్యం ఇంత బాగా తయారుచేసినందుకు నిర్మాతనూ రచయితనూ నటులనూ అభినందించాలి

ఈ చిత్రానికి శేఖర్ కళాదర్శకత్వమూ ఇరానీ ఫోటోగ్రఫీదర్శకత్వమూ కృష్ణశాస్త్రి పాటలూ రాజేశ్వరరావు సంగీతమూ కృష్ణమూర్తి నృత్యదర్శకత్వమూ చాలా అందాలు సమకూర్చాయి వీరందరి ప్రభావమూ చిత్రంలో బలంగా కనబడుతుంది వీటన్నిటికన్నా బి యన్ రెడ్డి కళాప్రియత్వం ఉన్నది

అయితే ఇది నిర్దుష్టమైన చిత్రం కాదు ఇందులోనూ లోపాలున్నాయి అందులో చాలాభాగం సులభంగా దిద్దుకోదగిన లోపాలు కూడాను ఉదాహరణకు



భరణీవారి "ప్రేమ"లో నాగేశ్వరరావు భానుమతి ప్రేమసంభాషణ చేస్తున్నాడు

కొన్నిచోట్ల కంటిన్యుయిటీ సరిగా లేదు. చిన్నపిల్లగా మల్లి ఉయ్యాల ఊగే దృశ్యంలో షాట్స్ దానికొకటి సరిగా అతకటం లేదు. తర్వాత, నాగరాజూ బండి మీద తిరిగి వచ్చేటప్పుడు వాన ముంచుకు వచ్చే దృశ్యంలో లైటింగ్ కంటిన్యుయిటీ లేదు. ఒకవంక వాన ముంచుకువస్తున్నప్పుడు కూడా బండిలో వారిమీద ఫెళ్లున ఎండ కాయటం కనిపిస్తుంది.

చిత్రంలో అనేక పాత్రలు సమగ్రంగా వినియోగించబడలేదు. మల్లి తండ్రి పాత్ర బలమైనపాత్ర కాగలదైనా ఆ పాత్రకు ఏమీ ప్రభావం లేదు. మల్లి తల్లి పాత్ర కూడా చాలా విచిత్రమైన పాత్రే. ఆమె మల్లికి సరిగా విరుద్ధం. ఆమెలో ధనగర్వం అపరిమితం. ఆమెను రాజాంతఃపురంలో పెడితే తన స్వాతంత్ర్యం పోయినట్లు ఆమె కూరేళ్లలో కూడా తెలుసుకోలేదు. అయితే ఈ పాత్రకు లేనిపోని వాచాదోష్యం అంటగట్టబడింది. ఈమె భర్తనూ, వదినెగారినీ అనేమాటలు అనవసర క్రౌర్యంతో కూడుకొని ఉన్నాయి. మల్లి రాజాంతఃపురం ప్రవేశించటానికి ఈమె చేసిన సాయం కథలో ఏమీ లేదు గనక ఈ పాత్ర యొక్క దౌష్ట్యాన్ని ఇంతదూరం తీసుకు రానవసరం లేదు. ఆమె అన్న పాత్రకూడా సరిగా వినియోగపడలేదు.

పాత్రల అభినయంలో కూడా కొన్నిచోట్ల అసహజత్వం కనిపిస్తుంది. మల్లి రాజాంతఃపురానికి వెళ్లిపోయిందని నాగరాజుతో చెప్పే సందర్భంలో అతని తల్లి శోకాలు పెట్టనవసరం లేదు. ఆమె దుఃఖాన్ని ఈ ఘట్టంలో ఎట్లాగూ సమరించటానికి వీలులేదు. కాకపోతే నాగరాజు నిశ్చలంగా ఉండి అతని హృదయంలో కలిగే బాధను ప్రేక్షకులకు చూపించటానికిగాను దర్శకుడు అతని తల్లిచేత నటింపచేసి ఉండాలి. ఇంతకన్న నాగరాజు బాధను ప్రేక్షకుల ఊహకు వదిలితే బాగుండేది.

అట్లాగే జలజ మల్లీశ్వరితో, అంతఃపురంలో ప్రవేశించే మగవారికి మరణ దండన జరుగుతుందని చెప్పేటప్పుడు అవస



అంజలి పిక్చర్స్ వారి 'పరదేశి'లో" అంజలీదేవికి నాగేశ్వరరావు "ప్రేమ" అన్న పుస్తకం సమర్పిస్తున్నట్లున్నది

కానికి మించి ఆవేదన ప్రకటిస్తుంది అంత ఆవేదన ఆ తరుణంలో మల్లీశ్వరి ప్రదర్శించినా తప్పే ఎందుకంటే తనను చూడటానికి నాగరాజు ఆవిధంగా అంతఃపురం ప్రవేశిస్తాడన్న ఆశ ఆమె కప్పటికి కలలో కూడా లేదు మరణదండన విధించిన ఈ రెండో జంటను చూసింది రాబోయే ఘట్టానికి పునాదిగా మాత్రమే జలజ ప్రదర్శించిన ఉద్రేకంతో ఈ సంఘటనకు ఆ క్షణంలో అవసరం లేని ప్రాముఖ్యం వచ్చింది

చిత్రంలో ఒకటి రెండుచోట్ల కప్పదాట్లున్నట్టు ప్రేక్షకుడికి తోస్తుంది వానలో సత్రం ప్రవేశించిన అనంతరం మల్లి అకస్మాత్తుగా నాగరాజు ముందు పాడుతూ నాట్యం ప్రారంభిస్తుంది ఆమె నాట్యం చేస్తానన్నదో, అతను చెయ్యమన్నాడో, నెమలి లాగా మబ్బులను చూడగానే ఆడాలన్న ఉద్రేకం ఆమెకే కలిగిందో మనకు తెలియదు

అదేవిధంగా ఖైదులో మరణదండనకు ఎదురుచూస్తున్న నాయికా నాయకులు అకస్మాత్తుగా రాజదంపతుల ఎదుట ఉంటారు అది ఎట్లా జరిగిందో, ఎందుకు జరిగిందో మనకు తెలియదు

ఏ లోపాలున్నప్పటికీ "మల్లీశ్వరి" ఉదాత్తమైన చిత్రం ఆహ్లాదకరమైన చిత్రం కూడాను కేవలం డబ్బుకోసం తీసినట్టు స్పష్టంగా చాటుకునే చిత్రాలు వెలువడే ఈ కాలంలో స్రష్టయొక్క భావాలకు ఆకారం ఇవ్వటానికీ, ప్రజల కళాభిరుచిని పైకి తీసుకురావటానికీ తయారుచేసిన ఈ చిత్రం ప్రజలకు కొత్త రకం ఆనందాన్ని ఇస్తుందనటానికి ఎటువంటి సందేహమూ లేదు జానపద చిత్రాలలో మనం సామాన్యంగా చూసే ప్రత్యేక పాత్రలను సృష్టించటానికీ పోషించటానికీ కూడా ఇతర తెలుగు డైరెక్టర్ల కన్న బి. యన్. రెడ్డికి ఎక్కువ అధికారం ఉన్నదని "మల్లీశ్వరి" చాలా చక్కగా రుజువు చేస్తోంది ఈ యేడు వెలువడిన ఉత్తమ తెలుగుచిత్రాల జాబితాలో "మల్లీశ్వరి"కి చాలా మంచిస్థానం ఉంటుంది ఇది సినిమాకళాభిలాషు లందరూ తప్పక చూడవలసిన చిత్రం

ఇందులో నటించినవారందరూ తమ పాత్రలను చాలా బాగా నిర్వహించారు ముఖ్యంగా ప్రధానపాత్రలు నిర్వహించిన భానుమతి, ఎన్. టి. రామారావులు తమ పాత్రలను తమ ఉత్తమనటనా సామర్థ్యానికి చక్కని నిదర్శనాలుగా చేసుకున్నారు ఇటీవల భానుమతి నటించిన ఏ పాత్ర కూడా మల్లీశ్వరిపాత్రకు దరిదాపులలోకి రాలేదు ఆమె ఆ పాత్రకు స్వయంగా చాలా ప్రాణంపోసిందని చెప్పవచ్చు "రొమాంటిక్ హీరో"గా తెలుగునటులలో తనకు సాటి యెవరూ లేరని ఎన్. టి. రామారావు మరొకసారి రుజువుచేశాడు

★

★ సినిమావార్తలు ★

వినోదావారి 'శాంతి'

వినోదావారు "ఎక్స్" అన్న పేరుతో ఒక చిత్రం తయారుచేస్తున్నారన్న వార్త అదివరకు చూచాయగా వెలువడింది కాని ఈచిత్రం అతి చురుకుగా, నిశ్శబ్దంగా షూటింగు సాగి జనవరిలోనే విడుదల కావటానికి సన్నాహాలు జరుగుతున్నాయన్న విషయం సినిమా ప్రపంచంలోనే చాలామందికి ఆశ్చర్యం కలిగించక మానదు

ఈ చిత్రంలో ధనికుల మదాంధతా, పేదల నిస్సహాయస్థితీ చిత్రించబడుతోం



విజయావారి "పెళ్లిచేసిచూడు"లో

రాజా తనకున్నదల్లా బావ అయిన రమణకు అర్పించి తన చెల్లెలు అమ్మణ్ణి ఏలుకోమని బతిమాలుతున్నాడు.



వినోదావారి "శాంతి" చిత్రంలో నాయికపాత్రధరిస్తున్న చంద్రకుమారి

దట ధనికవాదాన్ని నేరుగా ఖండించే చిత్రాలు ఇప్పుడిప్పుడే వెలువడుతున్నాయి "శాంతి" ఈ తరగతికి చెందిన చిత్రమవుతుంది

ఇందులో "చంద్రకుమారి" అన్న కొత్త తార ప్రధానపాత్ర నిర్వహిస్తోంది (ఈమె ఫోటో ఈ సంచికలోనే చూడండి) సి హేమలతా, సావిత్రీ, రామచంద్ర కాశ్యపా, డాక్టరు గోవిందరాజుల సుబ్బారావూ, పేకేటి శివరాం ప్రభృతులు ఇందులో పాల్గొంటున్నారు దీనికి దర్శకుడు వేదాంతం రాఘవయ్య సుబ్బరామన్ సంగీత దర్శకుడు "దున్నేవాడిదే భూమి" అన్నది ఈచిత్రం తాలూకు ఇతివృత్తం

వచ్చేనెల బొంబాయిలో ప్రారంభం కానున్న ప్రపంచసినిమా మహోత్సవాలలో జెమినీవారి తమిళ "సంసారం," ఏ వి యం వారి తెలుగు "జీవితం" ప్రదర్శించ బడడంలేదు

*   *   *   *

సర్వోదయా వారికీ, "మానవతి" డైరెక్టరు వై వి రావు గారికీ వ్యవహారాలు ముదరకుండానే రాజీ కుదిరింది

*   *   *   *

మహబూబ్ తయారుచేస్తున్న వర్ణచిత్రం "ఆన్" ఎడిటింగు లండనులో జరుగుతుంది ఈ సందర్భంలో మహబూబ్, కౌమరామాన్ ఫర్దూన్ ఇరానీ ఈనెల లండను వెళుతున్నారు వీరు ఎడిట్ చేసిన కాపీని బొంబాయిక తెచ్చి సెన్సార్ చేయిస్తారు

★

గ్రంథస్వీకారం

ఒకరోజు :—నాటిక, రచన. కె ఎల్ నరసింహారావు, పాటలు సి నారాయణరెడ్డి, వెల 1-0-0, ప్రతులకు : సంగీతసమితి, రెడ్డి హాస్టల్, హైదరాబాద్

దుమారం :— ఏడు విషాదాంత కథల సంపుటి, రచన: కొమాండూరి; వెల 0-10-0, ప్రతులకు : కె అనంతాచార్య, లక్ష్మీటాకీస్ వద్ద, రేపల్లె

పరనమందిరాలు :—పాతూరి నాగభూషణం, వెల : 1-0-0, ప్రతులకు : ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘము, పటమట లంక (బయా) విజయవాడ.

మద్రాసు పౌర గ్రంథాలయముల చట్టము :—రచన పాతూరి నాగభూషణం, వెల 0-12-0, ప్రతులకు: ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘము, పటమట లంక

గాథాసప్తశతిసారము :—హాలుని ప్రాకృతగాథలకు ఆంధ్రపద్యానువాదము, కర్తలు కూచిభొట్ల ప్రభాకర శాస్త్రి, కూచిభొట్ల వీరరాఘవస్వామి, వెల 1-8-0, ప్రతులకు నోరి నరసింహశాస్త్రి, సాహితీ సమితి, రేపల్లె (గుంటూరుజిల్లా)


గైడ్ టు కమింగ్ ఎలెక్షన్ :—ఇంగ్లీషు పుస్తకము, పార్లమెంటు, రాష్ట్ర శాసనసభల అభ్యర్థులకు, ప్రజాసేవకులకు పనికివచ్చు గ్రంథము, వెల 1-0-0, ప్రతులకు హిమాలయ పబ్లిషింగ్ కో, 264, లింగిచెట్టివీధి, మద్రాసు—1

జంబూద్వీపము —కర్త: కోట వెంకటాచలం, వెల 0-6-0, ప్రతులకు : గ్రంథకర్త, గాంధినగరం, విజయవాడ—2

రుద్రమదేవి :—నవల; రచయిత నోరి నరసింహశాస్త్రి, వెల 4-0-0, ప్రతులకు : గ్రంథకర్త, సాహితీ సమితి, రేపల్లె, గుంటూరుజిల్లా

★




త్వరలో వచ్చుచున్నది!
R. పద్మనాభన్ వారి
రాజేశ్వరి
(తెలుగు)
డిస్ట్రిబ్యూటర్లు:-
ఆంధ్ర, సీడెడ్, జిల్లాలకు: నవయుగ ఫిలిమ్స్ విజయవాడ.
నైజాం నేటు: ప్రీమియర్ పిక్చర్స్ సికిందరాబాద్.

కల్పిక:

బాధ్యత

"రావు"

జోగులుకు తలుచుకున్న కొద్దీ దుఃఖం పొర్లివచ్చింది నాగులు తనకు నెలకోనూరు రూపాయ లెందు కివ్వ గూడదూ? నాగులు చెల్లెల్ని తను చేసు కోలా? నాగులు నెల నెలా మూడువందలు సంపాదిస్తా డే? వా డెక్కువేం? తను నాగులుకన్న ఎందులో తీసిపోయినాడని తన జీతం నూరు రూపాయలే కావాలీ? నాగులు తనలాగా "ఎంత ఘాటు ప్రేమరో" పాడగలడా?

తను నూరు రూపాయలతో సిగిరెట్లు కూడా కొనా ఇబ్బంది పడుతూంటే నాగులు హాయిగా, రాజాలాగా, నెలకు మూడేసివందలు ఖర్చు చేస్తూ కులుకుతాడా? సిగిరెట్లుకూడా కాల్చలేని దద్దమ్మ తన చెల్లెలి మొగుడికి తనకన్న బాగా జరిగేట్లు చూసే బాధ్యత తనపై ఉన్నదన్న జ్ఞానం కూడా ఆ నాగులుకు లేదేం?

కాకపోయినా తనకన్న ఎక్కువ జీతం గలవాడి చెల్లెల్ని చేసుకోవటం తనదే తప్పు. ఏం గౌరవం ఉంటుంది? నాగులు నంగనాచి పైకి "బావా, బావా" అంటూ ఎంతో గౌరవం ఉన్నట్టు మాట్లాడతాడు గాని లోపల అహం ఉండదనా? ఎందు కుండదూ? తన కన్న మూడు రెట్లు సంపాదిస్తూంటేనూ? ఉద్యోగం లేని వెధవనుగా చూసి వాడి చెల్లెల్ని చేసుకొంటే తనక్కి బాధే లేకపోను! అన్నట్టు ఈ నాగులు తన పెళ్ళినాటికి ఉద్యోగం లేనివెధవే! అదృష్టం కలిసొచ్చి ఉద్యోగం దొరికింది

ఇది చాలా అన్యాయం-తనపెళ్ళి తనకు కలిసి రాకుండా నాగులుకు కలిసిరావటం! వెధవ దేవుడికి బుద్ధిలేదు, ముందుగా చెల్లెళ్ళ భర్తలకి ఉద్యోగాలు ఇప్పించి, అనంతరం పెళ్ళాల అన్నలకి చిన్న ఉద్యోగాలిప్పించాలన్న జ్ఞానం వాడి కుండాలి! అంతా కమ్యూనిజం మాట్లాడేవాళ్ళే గాని ఒక్కరూ ఆచరించరు

"నెలకో వందరూపాయలు నువు నాకెందు కివ్వవు? నా సమస్య నువు చూస్తావని కాకపోతే నీ చెల్లెల్ని ఎందుకు చేసుకున్నా ననుకున్నావు? నేను జీతం చాలక అవస్తపడుతుంటే హాయిగా జీవించటానికి నీకు మనసెట్లా ఒప్పుతున్నది?" అని అడిగేశాడు జోగులు నాగుల్ని

జోగులు మాట్లాడటం చాతకానివాడని గాని, అందరితోనూ ఇట్లాగే అమర్యాదగా మాట్లాడతాడనిగాని అనుకోరాదు నాగులు తన బావమరిది గనకనూ, బావమరిదిదగ్గిర నోరు పారేసుకునే హక్కు దేవుడందరికీ ఇచ్చాడు గనకనూ జోగులు అట్లా మాట్లాడాడు

"నేనేం సుఖపడుతున్నాను, బావా? గంపెడు సంసారం జీతంలో అయినదంతు అద్దెకే అయిపోతోంది అప్పటికీ నువ్వడిగినప్పుడల్లా పాతికా పరకా ఇస్తూనేఉంటిని మా ఆవిడ కొక చీరె కొని ఎన్నాళ్ళయిందో! దానికి పిల్లలకూ బట్టలు కొందామని ఉంచినడబ్బు మొన్న నీకిచ్చేశాను వాళ్లు చింకిగుడ్డలు కట్టుకు తిరుగుతున్నారు," అన్నాడు నాగులు

"మూడ వందల రూపాయలు తెచ్చే వాడివి నీకే అట్లా ఉంటే వందరూపాయల వాణ్ణి నాకెట్లా ఉండాలి?"

"నిజమే నీకున్న తెలివితేటలకి ఇంకా మంచి ఉద్యోగం దొరకాలిసిందే"

"ఈ కష్ట ప్రియాలు నాకు పనికిరావు నీకీ ఉద్యోగం దొరికినప్పుడు దాన్ని నా కిప్పించలేకపోయావా? నాకు మంచి ఉద్యోగం ఇప్పించే భారం నీదే! నాకీ దరిద్రపు ఉద్యోగం అవమానంగా ఉంది నెలాఖరునంచి మానేస్తున్నాను"

"అదేంపని? నేను నీకు ఉద్యోగాలిప్పించేపాటివాణ్ణా?"

"నువు తెచ్చుకోగలవేం?"

ఇది తీరే సమస్యకాదు నాగులు తీర్చే సమస్య అంతకన్నా కాదు జోగులు చేస్తూ చేస్తూ ఉన్న ఉద్యోగంకాస్తా మానేసి నాగులింట భార్యతో సహా మకాం పెట్టాడు

నెల తిరిగేసరికి నాగులు ప్రాణం ఉగ్గుగుడుచుకున్నది జోగులు రాజోపచారాలన్నీ అడిగి, దబాయించి చేయించుకుంటున్నాడు రోజూ రెండుసార్లు సుష్టుగా భోజనం, రెండుసార్లు టిఫినూ, రోజు విడిచి రోజు సినిమాలూనూ!

ఒకనాటి సాయంకాలం దీపాలుపెట్టి జోగులు ఇంటికి వచ్చేసరికి నాగులూ, భార్యా, పిల్లలూ ప్రయాణ సన్నాహంలో ఉన్నారు

"ఎక్కడికి?" అన్నాడు జోగులు

"నాకు ఒక భాగపురది ఉన్నాడు వాడింటిమీద పడటానికి," అన్నాడు నాగులు

"నేనూ వస్తా"

"రైలుచార్జీకి డబ్బుందా?"

"నీ దగ్గిర లేదూ?"

"నాదగ్గిర సరిగా మూడు పావలాలున్నది టిక్కెట్లు ముందే కొనేశాను"

నాగులుకుటుంబం బండిలో ఎక్కికూచుంది

"ఇంత నీచుడివని నేను కలలోకూడా అనుకోలేదు అనుకునుంటే నీచెల్లెల్ని చేసుకుని ఉండను ఇప్పటన్నా మించిపోలేదు, దాన్ని వొదిలేస్తాను," అన్నాడు జోగులు.

"వొదిలెయ్యి నీకు పాతికా పరకా ఇవ్వవలసిన అవసరం నాకు తప్పుతుంది," అన్నాడు నాగులు

బండి కదలింది జోగులు పట్టలేక నడి వీధి లో నిలబడి బొరువుమని ఏడిచాడు

Edited, Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St, Mdaras



డిస్ట్రిబ్యూటర్సు ఆంధ్ర సీడెడ్ జిల్లాలకు నవయుగ ఫిలిమ్సు విజయవాడ
నైజాం స్టేటుకు ప్రీమియర్ పిక్చర్సు సికింద్రాబాదు



డిస్ట్రిబ్యూటరు

(తమిళం - 'శ్యామల')

ఆంధ్ర సీడెడ్ & నైజాంలకు - పూర్ణా పిక్చర్సు లిమిటెడ్, విజయవాడ